# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 4 నవంబర్ 2025 | సంపుటి: 22 | సంచిక: 43 | వెల: రూ.7 | పేజీలు: 12+24

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## బాపట్ల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం సత్యవతిపేటలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదివారం అర్ధరాత్రి దాటాక ఒంటిగంట సమయంలో కారు, లారీ ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు మృతిచెందారు.

- బాపట్ల, నవంబర్3 (నినాదం)



2

## ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో

# పెట్టుబడుల వెల్లువ

### పెట్టుబడులు తేవడం..ఉపాధి కల్పించడమే ప్రధాన లక్ష్యం

పెట్టుబడులు తేవడం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే తమ ముందున్న లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. విశాఖలో ఈ నెల సిఐఐ సదస్సు నిర్వహణ ముఖ్య ఉద్దేశ్యం కూడా ఏపికి పెట్టుబడులేనని అన్నారు. యువతకు ఉపాధి కల్పించడ మే తమ ప్రభుత్వ లక్ష్యమని నారా లోకేశ్ పునరుద్ఘాటించారు.

- అమరావతి, నవంబరు 3 (నినాదం)




ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పెట్టుబడుల వెల్లువ


ఏపీని ఉమ్మడిగా అభివృద్ధి చేసుకునే పరిస్థితి రావాలి

ఎన్నికలప్పడే రాజకీయాలు మాట్లాడుకోవాలి

విశాఖ సీఐఐ సదస్సుపై నారా లోకేశ్ వివరణ

స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. ఈ 16 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. సోమవారం ఉండవల్లిలో మంత్రి నారా లోకేశ్ విలేకర్లతో మాట్లాడుతూ.. ఆర్సెల్లార్ మిట్టల్ రూ. 1.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతుందని వివరించారు. అన్ని రంగాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దూసుకుపోతుందని స్పష్టం చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణే తమ ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో విజన్ ఉన్న నాయకత్వం ఉందని చెప్పారు. విలేకర్ల సమావేశంలో మంత్రులు కొల్లు రవీంద్ర,

..మిగతా 2లో



## చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### ఆర్టీసీ బస్సును ఢీకొన్న కంకర టిప్పర్

### ప్రమాదంలో 19 మంది మృతి

పులువురికి తీవ్ర గాయాలు.. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు

మృతుల సంఖ్య పెరిగే అవకాశం

రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తాండూరు డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టింది. చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 19 మంది మృతి చెందగా.. 20 మంది తీవ్రంగా గాయడ్డారు

- రంగారెడ్డి, నవంబర్ 3 (నినాదం)

2

### చంద్రబాబు, లోకేశ్ తీవ్ర సంతాపం




## విచారణకు హాజరైన యాంకర్ శ్యామల

కర్నూలు డీఎస్పీ కార్యాలయంలో రెండు గంటల పాటు విచారణ

శ్యామలతో పాటు మొత్తం 27 మందిపై కేసు నమోదు

2

## 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి ఏపీ లక్ష్యం

### లండన్‌లో 'ఆక్టోపస్ ఎనర్జీ' ప్రతినిధులతో సీఎం చంద్రబాబు కీలక సమావేశం

పునరుత్పాదక ఇంధన రంగంలో పెట్టుబడులకు ఆహ్వానం

అమరావతి, విశాఖలో స్మార్ట్ గ్రిడ్ అవకాశాలపై చర్చ

రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్టాలని కోరిన సీఎం



**అమరావతి, నవంబర్ 3 (నినాదం):** ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు లండన్ పర్యటనలో పారిశ్రామికవేత్తలతో సమావేశమవుతున్నారు. ఈ పర్యటనలో భాగంగా, ఆయన లండన్‌లోని అతిపెద్ద విద్యుత్ సరఫరా సంస్థ అయిన ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ ప్రతినిధులతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన రంగంలో పెట్టుబడులు పెట్టాలని వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జ్‌గెర్ల్డ్ తో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పునరుత్పాదక విద్యుత్ రంగంలో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని ఈ సంస్థను సీఎం ఆహ్వానించారు. ముఖ్యంగా అమరావతి, విశాఖపట్నం

..మిగతా 2లో



## వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగం

ఇష్టానుసారంగా అరెస్టులతో బెదిరింపులు

ఆరగ్నైజింగ్ క్రైమ్‌కు పాల్పడుతున్న పెద్దలు

పాలన పక్కన పెట్టిన చంద్రబాబు

జోగి రమేశ్ అరెస్ట్‌తో పరాకాష్టకు చేరింది

మండిపడ్డ వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి

**అమరావతి,నవంబర్3 (నినాదం):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వానికి అర్థమే మారి పోయిందని వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు.. రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని, కక్షసాధింపు ధోరణిలో ప్రభుత్వం నడుస్తోందని మండిపడ్డారు. ప్రజల ఆకాంక్షల మేరకు ఏ ప్రభుత్వాలు అయినా పనిచేస్తాయి.. మానిఫెస్టోలు అమలు చేయటంతో పాటు వ్యవస్థలకు అనుగుణంగా పనిచేయాలి.. కానీ, కూటమి ప్రభుత్వం మాత్రం వ్యవస్థలను గాలికి వదిలేసింది.. ప్రభుత్వమే నేరస్వభావం కలిగి ప్రత్యర్థి పార్టీల నేతలను టార్గెట్ చేస్తుందని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఇలాంటి

..మిగతా 2లో



## కార్తీక మాసంలో ఆలయాలకు భక్తుల రద్దీ

### కార్తీక పౌర్ణమితో పెరగనున్న భక్తుల తాకిడి

తగు జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం సూచన

కాకినాడ జిల్లా పరిధిలో ఆలయాలపై సూచనలు

**అమరావతి,నవంబరు 3 (నినాదం):** పవిత్రమైన కార్తిక మాసం సందర్భంగా ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ పెరిగిన నేపథ్యంలో కాకినాడ జిల్లా పరిధిలోని ప్రముఖ క్షేత్రాల్లో భక్తుల భద్రత, సౌకర్యాల కల్పనపై యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. ఇటీవలి శ్రీకాఉళం ఘటన నేపథ్యంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయా ఆలయాల్లో రద్దీకి అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. క్యూ లైన్ల నిర్వహణ, పారిశుద్ధ్య నిర్వహణ, భద్రతాపరమైన అంశాలపై అధికారులు సమన్వయంతో తగిన చర్యలు చేపట్టాలన్నారు. భక్తులకు ఎక్కడా అసౌకర్యం తలెత్తకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీతోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులకు పుణ్య క్షేత్రాలు, దేవాలయాల్లో ఏర్పాట్లపై పవన్ దిశానిర్దేశం చేశారు. కాశీబుగ్గలో తొక్కిసలాట ఘటన నేపథ్యంలో దేవాదాయ

..మిగతా 2లో

## రాజస్థాన్‌లో మరో ఘోర రోడ్డు ప్రమాదం

### తాగి ట్రక్ నడిపిన డ్రైవర్.. ప్రమాదంలో 10మంది దుర్మరణం

**జయపుర,నవంబర్ 3 (నినాదం):** వరుస రోడ్డు ప్రమాదాలతో దేశం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. రెండు రోజుల వ్యవధిలో దేశ వ్యాప్తంగా మూడు ఘోర రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఆదివారం రాజస్థాన్‌లోని ఫలోడి జిల్లాలో ఓ టెంపో కారు రోడ్డు పక్కన ఆగి ఉన్న వాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో 18 మంది చనిపోయారు. సోమవారం తెలంగాణ రంగారెడ్డి జిల్లాలో బస్సు ప్రమాదానికి గురైంది. దీంతో 20మంది మృతిచెందగా.. పదుల సంఖ్యలో తీవ్రంగా గాయపడ్డారు. ఈ రెండు సంఘటనల నుంచి తేరుకోక ముందే మరో ప్రమాదం

..మిగతా 2లో



## జోగి రమేశను కస్టడీకి ఇవ్వండి

### ఎక్సైజ్‌శాఖ పిటిషన్ దాఖలు

**అమరావతి,నవంబరు3 (నినాదం):** నకిలీ మద్యం కేసులో అరెస్టయిన మాజీ మంత్రి, వైకాపా నేత జోగి రమేశ్‌ను తమ కస్టడీకి ఇవ్వాలని కోరుతూ ఏపీ ఎక్సైజ్‌శాఖ పిటిషన్ దాఖలు చేసింది. జోగి రమేశ్‌తోపాటు ఆయన సోదరుడు రామును 10 రోజుల కస్టడీకి ఇవ్వాలని కోరింది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఇదే కేసులో అద్దేపల్లి సోదరులను ఎక్సైజ్ శాఖ రెండోసారి కస్టడీకి కోరింది. ఈ పిటిషన్‌పై



విచారణ ఈ నెల 6కి వాయిదా పడింది. నకిలీ మద్యం కేసులో అరెస్టయిన మాజీ మంత్రి, వైకాపా నేత జోగి రమేశ్, ఆయన సోదరుడు రాముకు న్యాయస్థానం ఈ నెల 13 వరకు రిమాండ్

..మిగతా 2లో

### తప్పుడు స్టేట్‌మెంట్లు తీసుకుని జోగి అరెస్ట్

ప్రభుత్వం తీరుపై మండిపడ్డ అంబటి రాంబాబు

2

## రాజకీయ దురుద్దేశంతోనే ఎస్ఎల్‌బీసీ పడావు

పదేళ్లలో పనులు చేయలేకపోయిన కేసీఆర్

కమీషన్లు రావనే ప్రాజెక్టుపై అశ్రద్ధ

ఇప్పుడేమో హరీష్ రావు అవాకులు చవాకులు

ఎట్టి పరిస్థితుల్లోనూ టన్నెల్ పనులు పూర్తి చేస్తాం

టన్నెల్ నిర్మాణపనులపై సీఎం రేవంత్ పరిశీలన



రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్ హయాంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు ను పక్కకు పెట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తప్పులు చేసి.. అప్పులు చేసి దోపిడీ చేశారనే కారణంతోనే ప్రజలు బీఆర్ఎస్‌ని పక్కన బెట్టారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయకపోతే తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ నేతలని క్షమించరని హెచ్చరించారు.

- నాగర్‌కర్నూల్,నవంబర్3 (నినాదం)

2

## బాపట్ల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి...

మృతులను కర్లపాలెంకు చెందిన బేతాళం బలరామరాజు (65), బేతాళం లక్ష్మి (60), గాదిరాజు పుష్పవతి (60), ముదుచారి శ్రీనివాస రాజు (54)గా గుర్తించారు. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న 13, 11 ఏళ్ల వయసున్న ఇద్దరు బాలురు గాయపడ్డారు. ప్రస్తుతం వాళ్లకు ప్రాణాపాయం తప్పినట్లు డాక్టర్లు చెప్పారు. బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మ కుమారుడి సంగీత్‌కు వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## రాజస్థాన్‌లో మరో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి...

సంచలనం సృష్టిస్తోంది. రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఓ ట్రక్ డ్రైవర్ తాగిన మత్తులో బీభత్సం సృష్టించాడు. ట్రక్కుతో ఆగి ఉన్న వాహనాలను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో 10 మంది వరకూ ప్రాణాలు కోల్పోగా.. మరో 50 మంది తీవ్రంగా గాయపడ్డారు. సోమవారం మధ్యాహ్నం ఈ సంఘటన చోటుచేసుకుంది. ఇక, ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ప్రమాదం జరిగిన లోహమండి రోడ్‌లోని ఓ షాపులో రికార్డు అయ్యాయి. ఆ సీసీటీవీ ఫుటేజీ వీడియోలో భీకర దృశ్యాలు ఉన్నాయి. ఆ ట్రక్ అడ్డం వచ్చిన వాహనాన్ని వాయు వేగంతో ఢీకొట్టుకుంటూ వెళ్లి పలువురి ప్రాణాలు తీసింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో ఓ దారుణమైన విషయం బయటపడింది. ట్రక్ అదుపు తప్పిన తర్వాత ఆ డ్రైవర్ అర కిలోమీటర్ వరకు బ్రేకులు వెయ్యలేదు. అడ్డం వచ్చిన వాహనాలను ఢీకొట్టుకుంటూనే వెళ్లిపోయాడు. పోలీసులు డ్రైవర్‌ను అరెస్ట్ చేశారు. అతడ్ని విచారిస్తున్నారు.

## 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి ఏపీ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

వంటి నగరాల్లో నూతన టెక్నాలజీ ద్వారా విద్యుత్ సరఫరా, నియంత్రణ రంగంలో కలిసి పనిచేసేందుకు అపార అవకాశాలు ఉన్నాయని చంద్రబాబు వివరించారు. క్లీన్ ఎనర్జీ, స్మార్ట్ గ్రిడ్, డేటా అనలిటిక్స్ వంటి ఆధునిక రంగాల్లో ఏపీలో పెట్టుబడులకు అనువైన వాతావరణం ఉందని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పునరుత్పాదక ఇంధనానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్రంలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి వారికి తెలిపారు. విద్యుత్ రంగంలో ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలు, లక్ష్యాలను ఆయన వారికి వివరించారు. రాష్ట్రానికి వచ్చి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి, పెట్టుబడులు పెట్టాలని చంద్రబాబు ఆక్టోపస్ ఎనర్జీ ప్రతినిధులను కోరారు.

## ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో

# పెట్టుబడుల వెల్లువ

మొదటి పేజీ తరువాయి...

గొట్టిపాటి రవికుమార్ కూడా పాల్గొన్నారు. విశాఖపట్నం వేదికగా నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు 300 మంది పారిశ్రామికవేత్తలు తరలి రానున్నారన్నారు. ఈ సదస్సులో 410 ఒప్పందాలపై సంతకాలు చేయబోతున్నట్లు మంత్రి నారా లోకేశ్ వివరించారు. ఈ భాగస్వామ్య సదస్సుకు కేవలం కంపెనీలను ఆహ్వానించడమే కాదని.. అక్కడ ఎకో సిస్టం క్రియేట్ చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. ఏపీకి నవంబర్ మాసంలో పలు ప్రాజెక్టులు రాబోతున్నా యని చెప్పారు. ప్రోత్సాహకాల అంశంలో ఏపీతో పొరుగు రాష్ట్రాలు పోటీ పడవచ్చునని పేర్కొన్నారు. దేశ ఎఫ్‌డీఐ చరిత్రలో అతిపెద్ద పెట్టుబడి గూగుల్ పెట్టబోతుందని ఆయన వివరించారు. స్వదేశీ పెట్టుబడుల సాధనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని గుర్తు చేశారు. నెల్లూరులో బీపీసీఎల్ సంస్థ రూ. లక్ష కోట్ల పెట్టుబడి పెడుతుందన్నారు. యువతకు ఉపాధి కల్పిస్తే అన్ని సమస్యలూ పరిష్కారమవుతాయని లోకేశ్ అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చామని, అందుకోసం పోటీపడి పని చేస్తున్నామని చెప్పారు. గత 16 నెలల్లో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకొచ్చాయన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వల్ల ఏపీకి పెట్టుబడుల వెల్లువ సాధ్యమవుతోందని చెప్పారు. అనకాపల్లిలో అర్సెల్లార్ మిత్తల్ రూ.1.5 లక్షల కోట్లు, విశాఖలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టబోతున్నట్లు చెప్పారు. దేశ ఎఫ్‌డీఐ చరిత్రలో అతిపెద్ద పెట్టుబడి గూగుల్




పెట్టబోతోంది. నెల్లూరులో బీపీసీఎల్ రూ.లక్ష కోట్ల పెట్టుబడులు పెడుతోంది. ఎన్టీపీసీ రూ.1.60 లక్షల కోట్లు పెట్టుబడులు పెడుతోంది. స్వదేశీ పెట్టుబడుల సాధనలో ఏపీ ప్రథమ స్థానంలో ఉంది. పెట్టుబడుల ఆకర్షణకు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తీసుకొచ్చాం. పోటీపడి పెట్టుబడులు సాధిస్తున్నాం. అనుభవం, సమర్థ నాయకత్వం ఉన్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. అర్సెల్లార్ మిత్తల్ పెట్టుబడుల కోసం ప్రధాని మోదీని చంద్రబాబు 2 సార్లు కలిశారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో నిర్వహించబోయే సీఐఐ సమ్మిట్‌కు పలువురు కేంద్ర మంత్రులు, పారిశ్రామిక వేత్తలు వస్తున్నారు. 45 దేశాల నుంచి 300 మంది పారిశ్రామిక వేత్తలు వస్తున్నారు. 410కి పైగా ఒప్పందాలు జరగనున్నాయి. ఇన్వెస్టర్లు, ప్రభుత్వం, ప్రజలు కలిస్తేనే.. ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టగలం. 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో ఆగిపోవట్లేదు.. ఇంకా సాధించాలని నారా లోకేశ్ అన్నారు. కులం, మతం పేరిట వైకాపా విద్వేషాలు రెచ్చగొడుతోంది. గూగుల్ పెట్టుబడులపై వైకాపా నేతలు దుష్ప్రచారం చేశారు. విశాఖలో చెట్లు పెరగవని అక్కడి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. పెట్టుబడులకు వైకాపా నేతలు సిఫార్సు చేసినా అంగీకరిస్తాం. రాష్ట్రాభివృద్ధి కోసం ముందుకొస్తే.. కలిసికట్టుగా ముందుకెళ్దాం. ఎన్నికలొచ్చినప్పుడే రాజకీయాలు.. ఆ తర్వాత రాష్ట్రాభివృద్ధే మన ధ్యేయం కావాల లోకేశ్ అన్నారు. ఈనెల 14, 15 తేదీల్లో విశాఖపట్నం వేదికగా సీఐఐ భాగస్వామ్య సదస్సును చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ సదస్సుకు వివిధ దేశాల నుంచి పలు కంపెనీ ప్రతినిధులు, వివిధ సంస్థల సీఈవోలతోపాటు ఉన్నతాధికారుల బృందాలు భారీగా తరలిరానున్నాయి. అందుకు తగిన ఏర్పాట్లను ఇప్పటికే ప్రభుత్వం చేపట్టింది. ఈ భాగస్వామ్య సదస్సు విజయవంతం చేసేందుకు ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయంతో ముందుకు వెళ్తుంది. రోవైపు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేశ్, పి. నారాయణ వేర్వేరుగా వివిధ దేశాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా దేశాల ఉన్నతాధికారులు, వివిధ సంస్థల సీఈవోలతో వరుసగా సమావేశాలు నిర్వహించారు. ఆ క్రమంలో ఏపీ రాజధాని అమరావతితోపాటు రాష్ట్రాభివృద్ధి కోసం తమ ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వారికి సోదాహరణగా వివరించారు. అలాగే నవంబర్‌లో నిర్వహించే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని వారిని కోరారు. ఈ నేపథ్యంలో ఈ సదస్సుకు భారీగా పలు దేశాల ప్రతినిధులు తరలి రానున్నారు.


## విచారణకు హాజరైన యాంకర్ శ్యామల

**కర్నూలు నవంబర్ 3 (నినాదం):** కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద జరిగిన ట్రావెల్స్ బస్సు ప్రమాదంపై సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలకు సంబంధించి వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల సోమవారం పోలీసుల విచారణకు హాజరయ్యారు. కర్నూలు డీఎస్పీ కార్యాలయంలో ఆమెను సుమారు రెండు గంటల పాటు విచారించారు. ఈ కేసులో శ్యామలతో పాటు మరో 26 మందిపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే... ఇటీవల జరిగిన బస్సు ప్రమాదానికి బెల్టు షాపుల్లో విక్రయిస్తున్న నకిలీ మద్యమే కారణమంటూ యాంకర్ శ్యామల సోషల్ మీడియాలో ఆరోపణలు చేశారు. దీనిపై కర్నూలుకు చెందిన ఓ వ్యక్తి ఫిర్యాదు చేయడంతో, పోలీసులు ఆమెతో సహా మొత్తం 27 మందిపై కేసు నమోదు చేసి విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం వైసీపీ నేతలు, కార్యకర్తలతో కలిసి శ్యామల డీఎస్పీ కార్యాలయానికి చేరుకున్నారు. డీఎస్పీ బాబు ప్రసాద్.. శ్యామలను సుమారు రెండు గంటల పాటు విచారించి, దాదాపు 65 ప్రశ్నలు సంధించినట్లు సమాచారం. ప్రమాదానికి మద్యం కారణమని చెప్పడానికి మీ దగ్గర ఉన్న ఆధారాలు ఏమిటని పోలీసులు ప్రశ్నించినట్లు తెలుస్తోంది. విచారణ అనంతరం మీడియాతో మాట్లాడిన శ్యామల, పోలీసులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానం ఇచ్చానని తెలిపారు. అయితే, ఇదే సమయంలో ఆమె తన ఆరోపణలను మరోసారి పునరుద్ఘాటించారు. "బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపలేదా? బైకర్లు బెల్టు షాపులో మద్యం తాగలేదా?" అంటూ మీడియా ముందు మళ్లీ అవే ప్రశ్నలను లేవనెత్తడం గమనార్హం.

# చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**రంగారెడ్డి, నవంబర్ 3 (నినాదం):** రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తాండూరు డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టింది. చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 19 మంది మృతి చెందగా.. 20 మంది తీవ్రంగా గాయడ్డారు. బస్సుపై కంకర లోడు పడిపోవడంతో పలువురు ప్రయాణికులు దానికింద కూరుకుపోయారు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. ప్రమాద సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. కంకరలో కూరుకుపోయిన వారిని బయటకు తీసారు. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. 14 మృతదేహాలకు చేవెళ్ల ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం పూర్తయినట్లు మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. క్షతగాత్రుల్లో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు. టీఎస్ 34 టీఏ 6354 నంబరు గల ఆర్టీసీ బస్సు తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తాండూరులో ఉదయం 4.40 గంటలకు బస్సు బయల్దేరింది. అక్కడ 30 మందికి పైగా ఉద్యోగులు, కళాశాలలకు వెళ్లే ఉద్యోగులు ఎక్కారు. మొత్తంపై బస్సులో సుమారు 72 మంది ప్రయాణికులు ఉన్నారు. విద్యార్థులు హైదరాబాద్‌లోని పలు కళాశాలల్లో చదువుతున్నట్లు సమాచారం.





ఆదివారం సెలవు కావడంతో ఇళ్లకు వెళ్లి.. తిరిగి నగరానికి వస్తుండగా ఈ ఘటన జరిగింది. రోడ్డు ప్రమాదంతో హైదరాబాద్-బీజాపూర్ హైవేపై భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. ఈ ఘటనతో చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు 15 మంది ప్రయాణికులతో పాటు బస్సు కండక్టర్ రాధను పోలీసులు రక్షించారు. కండక్టర్‌కు గాయాలు కావడంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. సహాయక చర్యలు జరుగుతున్న సమయంలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్‌పైకి జేసీబీ ఎక్కడంతో ఆయన ఎడమ కాలికి గాయమైంది. సీఐను చేవెళ్ల ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీ కొనడంతో బస్సులోకి టిప్పర్ దూసుకెళ్లింది. ఈ ప్రమాదంజరిగినప్పుడు బస్సులో 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగటంతో సీట్లలోనే వీరు ఇరుక్కుపోయారు. టిప్పర్ లోని కంకర బస్సులో పడడంతో ముందు వరుసలో ఉన్న 5 సీట్లు డ్యామేజ్ అయ్యాయి. అయితే ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా ఇప్పటికే ఈ ప్రమాదంలో బస్సులో ఇరుక్కుపోయి.. గాయపడిన 15 మందిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదానికి గురైన బస్సు తాండూరు నుండి హైదరాబాద్ వెళ్తుండగా చేవెళ్ల మండలం మీర్జాగూడ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. దీంతో చేవెళ్ల-వికారాబాద్ మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇటీవల జరిగిన కర్నూల్ బస్సు ప్రమాదంలో 19 మంది సజీవ దహనం అయిన ఘటన మరువకముందే.. ఈ ఘటన జరగడం రాష్ట్రంలో విషాదాన్ని నింపింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద దృశ్యాలు పలు హృదయాలను కలిచివేస్తున్నాయి. వాహనాలు వేగంగా ఒకదానికొకటి ఢీ కొనడంతో మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 20 మంది మృతి చెందారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో బస్సు, లారీ డ్రైవర్లు సహా 10 మంది పురుషులు, 9 మంది మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. ఘటన సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలు చేయడం గుండెను పిండేసేవిగా ఉన్నాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు.

## చంద్రబాబు, లోకేశ్ తీవ్ర సంతాపం

అమరావతి,నవంబర్ 3 (నినాదం): రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తమను కలచివేసిందన్నారు. ప్రమాదంపై స్పందిస్తూ... మృతులకు సంతాపం ప్రకటించారు. ఈ ప్రమాదం తీవ్రంగా కలిచివేసిందని.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం, మంత్రి తెలిపారు. 'తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పలువురు ప్రయాణికుల మృతి తీవ్రంగా కలచివేసింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చేరిన ప్రయాణికులు త్వరగా కోలుకోవాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్ చేశారు.


## జోగి రమేశ్‌ను కస్టడీకి ఇవ్వండి

మొదటి పేజీ తరువాయి...

విధించిన నేపథ్యంలో వారిద్దర్నీ విజయవాడ జైలు నుంచి నెల్లూరు జైలుకు తరలించిన సంగతి తెలిసిందే. ఆదివారం ఉదయం ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో జోగి రమేశ్‌ను అరెస్టు చేసిన సిట్ అధికారులు.. తూర్పు ఎక్సైజ్‌శాఖ కార్యాలయంలో సుమారు 12 గంటలపాటు విచారించారు. ఆయనతో పాటు ఆయన సోదరుడు రాముని వేర్వేరుగా, కలిపి ప్రశ్నించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు జనార్దనరావుతో సంబంధాలపై ఆరా తీశారు. వైద్య పరీక్షల అనంతరం ఎక్సైజ్‌శాఖ అధికారులు, పోలీసులు ఆయన్ను న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టారు. అర్ధరాత్రి దాటిన తర్వాత వాదనలు ప్రారంభమయ్యాయి. న్యాయమూర్తి తెల్లవారుజామున 5 గంటలకు రిమాండ్ విధిస్తూ తీర్పు వెలువరించారు.

## తప్పుడు స్టేట్‌మెంట్లు తీసుకుని జోగి అరెస్ట్

**అమరావతి,నవంబర్3 (నినాదం):** వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ ప్రతాపరెడ్డిని సెప్టెంబరు 24వ తేదీన పోలీసులు అరెస్టు చేశారని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ జైలులోనే ఉన్నారు.. చంద్రబాబుపై ఇన్ స్టాలో పొలిటికల్ కామెంట్ పెట్టిన వ్యక్తికి ప్రతాపరెడ్డికి సంబంధం ఉందని అరెస్టు చేశారు.. చంద్రబాబు రైతులను బెదిరిస్తున్నారని ఇన్ స్టాలో ఎవరో పెట్టారు.. 41 రోజులుగా జైలులో ఉంచారు.. సోషల్ మీడియాలో రాజకీయ విమర్శలు చేస్తే అరెస్టు చేస్తారా అని ప్రశ్నించారు. ఇప్పటికి రెండు సార్లు పోలీసులు ప్రతాపరెడ్డిని కస్టడీలోకి తీసుకుని విచారించారు.. అమ్మాయిల నగ్న వీడియోలతో డబ్బులు సంపాదిస్తున్నట్లు, వైసీపీ నుంచి డబ్బులు వస్తున్నాయని ఒప్పుకోవాలని



పోలీసులు ఒత్తిడి చేశారని అంబటి రాంబాబు పేర్కొన్నారు. ఇక, అడ్వకేట్ ఉండడం వల్ల అది సాధ్యపడలేదని మాజీ మంత్రి అంబటి తెలిపారు. జోగి రమేష్‌ను కూడా ఇలాగే తప్పుడు స్టేట్మెంట్లు తీసుకుని అరెస్టు చేశారు.. చిన్న చిన్న కేసులు పెట్టి వేధిస్తున్నారు.. తుఫాన్ వల్ల పంట దెబ్బతిందని చెబితే నష్టపరిహారం ఇవ్వమని బెదిరిస్తున్నారు.. మా వద్ద ఆధారాలు ఉన్నాయి.. తప్పుడు విచారణలను పోలీసులు మానుకోవాలి.. జోగి రమేష్ పై చంద్రబాబు, లోకేష్ కు కక్ష ఉంది.. ఎదో ఒక కేసు పెట్టి అరెస్టు చేయించాలని ప్రయత్నించారు.. దోషులు కానీ వారిని దోషులుగా చిత్రీకరించేందుకు తప్పుడు స్టేట్మెంట్లు తీసుకునే ప్రయత్నం దుర్మార్గం.. పోలీసులే దౌర్జన్యం చేసి తప్పుడు స్టేట్మెంట్లపై సంతకాలు తీసుకోవాలని చూస్తున్నారని అంబటి రాంబాబు ఆరోపించారు.

## వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్న

# రెడ్ బుక్ రాజ్యాంగం

మొదటి పేజీ తరువాయి...

పరిస్థితులు లేవు.. ప్రభుత్వం లోని పెద్దలే ఆర్గనైజ్డ్ క్రైమ్‌కు పాల్పడుతున్నారు.. శాంతిభద్రతల పరిరక్షణ విషయం డొల్లగా మారిపోయింది.. చంద్రబాబు పొలిటికల్ గవర్నెన్స్ వికృత రూపంలోకి వెళ్ళిపోయింది.. మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్‌తో వీరి వికృత చేష్టలు పీక్ స్టేజ్ కు వెళ్లాయి.. అసలు ఈ ప్రభుత్వంలో ఏం జరుగుతుందని చూపించిన వ్యక్తిపై కేసులు పెట్టారు అంటూ మండిపడ్డారు.. నకిలీ మద్యం తయారు చేసి అమ్మే బ్యాచ్ ని పట్టుకున్నారు.. ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర తర్వాత కూడా మా నేతలపై నెపాన్ని వేయటం శోచనీయం అన్నారు సజ్జల.. టీడీపీ నేత జయచంద్రారెడ్డి ప్రత్యక్ష ప్రమేయంపై సాక్ష్యాధారాలు ఉన్నాయి.. టీడీపీ వాళ్ల పాత్ర క్లియర్ గా కనిపిస్తున్నా తిరిగి వైసీపీ నేతలపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మాపై అనేక ఆధార రహిత ఆరోపణలు చేశారు.. సోషల్ మీడియా యాక్టివిస్టులపై కేసులు పెట్టారు.. లడ్డూ కల్తీ అంటూ దాన్ని వివాదం చేశారు.. టీడీపీ గ్రూపుల్లో గొడవలతో జంట హత్యలు జరిగినా మా పార్టీ నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులపై కేసులు పెట్టారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.. సోషల్ మీడియా కేసులో గంజాయి పెట్టి అక్రమ అరెస్టులు చేయటంతో హైకోర్టు కూడా మొట్టికాయలు వేసిందన్నారు సజ్జల.. తుని మైనర్ బాలికపై టీడీపీ నేత అత్యాచారానికి పాల్పడ్డ ఘటనలో నిందితుడు ఆత్మహత్యకు పాల్పడ్డారు అన్నారు.. ఆ కేసుతో సంబంధం లేకపోయినా వైసీపీ కార్యకర్తలను స్టేషన్ కి పిలిచి ఇబ్బందులు పెడుతున్నారు.. తప్పు జరిగిన చోట యాక్షన్ తీసుకోకుండా సంబంధం లేని చోట మా పార్టీ నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారు.. నకిలీ మద్యం తయారు చేసింది టీడీపీ నేతలు అని అన్నీ ఆధారాలు ఉన్నాయి.. అయినా అసంబద్ధంగా జోగి రమేష్‌ను అరెస్ట్ చేశారు.. కేసు కోర్టుల్లో నిలిచినా.. లేకపోయినా కొన్నాళ్లు వైసీపీ వాళ్లను జైళ్లలో పెట్టొచ్చని ఆరాట పడుతున్నారు. జయచంద్రారెడ్డి గత ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేశారని అందరికీ తెలుసు.. ఆయన మనుషులే నకిలీ మద్యం ఫ్యాక్టరీలు నడిపి వాళ్ల షాపుల్లోనే అమ్మకాలు జరిగాయని ఆధారాలు ఉన్నాయి.. జయచంద్రారెడ్డి, జనార్ధన్ ఇద్దరికీ ఆఫ్రికాలో వ్యాపారాలు ఉన్నాయి.. ఎలక్షన్ అఫిడవిట్ లో కూడా జయచంద్రారెడ్డి తనకు ఆఫ్రికాలో వ్యాపారాలు ఉన్నాయని స్పష్టంగా ఇచ్చారని తెలిపారు.. రాష్ట్రంలో మద్యం విచ్చలవిడిగా ఉందని చంద్రబాబు ఒప్పుకున్నారు.. కట్టుదిట్టం చేస్తామని చెప్పారే కానీ పట్టించుకోలేదన్నారు సజ్జల రామకృష్ణారెడ్డి.. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం మద్యం షాపులు పొందిన టీడీపీ వ్యక్తుల చేతుల్లోకి వెళ్తుంది.. జోగి రమేష్ అరెస్ట్ వ్యవహారం అసలు నియంతల పాలనలో కూడా ఉండదు అన్నారు. రాష్ట్రంలో లోకేష్ రెడ్ బుక్ పాలనలో వ్యవస్థలు నీరుగారిపోతున్నాయి.. తమ స్వప్రయోజనాల కోసం ప్రత్యర్థుల గొంతుక వినిపించకూడదు అని ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కక్ష్య సాధింపు నారా వారి కొత్త చట్టంలా మారింది.. జోగి రమేష్ ఇంట్లో పెన్ డ్రైవ్ లు, హార్డ్ డిస్క్ లు దొరికాయని చెప్తున్నారు.. చట్టాన్ని పూర్తిగా మిస్ యూజ్ చేస్తున్నారు.. నేరం చేయకున్నా శిక్షకు గురవుతున్నారు.. ఇంత జరుగుతున్నా రాష్ట్రంలో నకిలీ మద్యం నడుస్తూనే ఉందని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.

## కార్తీకమాసంలో ఆలయాలకు భక్తుల రద్దీ

మొదటి పేజీ తరువాయి...

శాఖ ఆలయాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రసిద్ధ క్షేత్రాలతోపాటు ప్రైవేట్ వ్యక్తులు, సంస్థల నిర్వహణలో ఎన్ని ఆలయాలు ఉన్నాయో దేవాదాయ శాఖ అధికారులు నివేదిక సిద్ధం చేసి జిల్లా కలెక్టర్, ఎస్పీలకు తక్షణమే అందజేయాలని అన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ ప్రాంగణంలో క్యూలైన్ల నిర్వహణ ఉండాలి. క్యూ లైన్లపైనా, ఆలయ పరిసరాల్లో సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల రద్దీకి తగిన విధంగా తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం, చెత్త పేరుకుపోకుండా పారిశుద్ధ్య నిర్వహణను స్థానిక సంస్థల యంత్రాంగం చేపట్టాలన్నారు. భక్తుల రద్దీని బట్టి ఏపీఎస్ ఆర్టీసీ సంస్థ బస్సులు నడపాలి. రద్దీ సమయాల్లో ఆయా క్షేత్రాల మీదుగా వెళ్లే జాతీయ రహదారులపై వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరిస్తూ ప్రమాదాలకు తావులేకుండా తగిన చర్యలు తీసుకోవాలి. రద్దీ ఎక్కువగా ఉండే రోజుల్లో ఆలయాల వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. కాకినాడ జిల్లా పరిధిలో ప్రముఖ క్షేత్రాలైన సామర్లకోట కుమార భీమేశ్వరస్వామి ఆలయం, పిఠాపురం శ్రీ పాద గయ, అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి ఆలయాలతోపాటు పలు ప్రధాన ఆలయాల్లో కార్తీక మాసంలో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

## రాజకీయ దురుద్దేశంతోనే ఎస్‌ఎల్‌బీసీ పడావు

**నాగర్‌కర్నూల్,నవంబర్3 (నినాదం):** రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్ హయాంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు ను పక్కకు పెట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తప్పులు చేసి.. అప్పులు చేసి దోపిడీ చేశారనే కారణంతోనే ప్రజలు బీఆర్ఎస్‌ని పక్కన బెట్టారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయకపోతే తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ నేతలని క్షమించరని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ని తమ ప్రభుత్వంలో పూర్తి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎస్ఎల్‌బీసీ విషయంలో తమ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చిల్లర మాటలు మానుకోవాలని హితవు పలికారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాంతంపై సీఎం రేవంత్‌రెడ్డి జియో ఫిజికల్ సర్వే నిర్వహించారు.ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్టు 1983లో మంజూరైందని, ఇప్పటికీ పూర్తికాకపోవడం బాధాకరమని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా మన్నేవారిపల్లెలో పర్యటించిన సీఎం.. హెలీ మాగ్నటిక్ సర్వేకు సిద్ధంగా ఉన్న సర్వే హెలికాప్టర్, అధునాతన పరికరాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు చేయడం కష్టంగా మారిందని, పనులపై భారత రాష్ట్ర సమితి నాయకులు రాజకీయం చేయడం తగదని అన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. టన్నెల్ పనులు పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. ప్రాజెక్టు మంజూరు చేసినప్పుడు టన్నెల్ పనుల అంచనా విలువ రూ.1,968 కోట్లు. రెండు దశాబ్దాలుగా సాగుతున్న టన్నెల్ పనుల్లో ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడేనాటికి 30 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం పూర్తయింది. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో మిగతా 10కి.మీ టన్నెల్ పూర్తి చేయలేదు. పెద్దగా కమిషన్లు రావని ఈ ప్రాజెక్టును పక్కకు పెట్టారు. ఏపీలో జగన్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడును విస్తరిస్తుంటే కేసీఆర్ చూస్తూ ఊరుకున్నారు. రూ.2 వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే ఉమ్మడి నల్గొండ జిల్లాలకు నీరు అందేది. ఈ ప్రాజెక్టు పూర్తయితే.. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందనే దురుద్దేశంతో పట్టించుకోలేదు. కృష్ణా నది మీద చేపట్టిన అన్ని ప్రాజెక్టులను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. గత పదేళ్లలో సాగునీటి ప్రాజెక్టు కాంట్రాక్టర్లకు కేసీఆర్ ప్రభుత్వం రూ.1.86 లక్షల కోట్లు చెల్లించింది. ఆ మొత్తంలో కాళేశ్వరం కాంట్రాక్టర్లకే రూ.1.06 లక్షల కోట్లు చెల్లించారు. గత పదేళ్లలో ఏపీ ప్రభుత్వం కృష్ణా నదిపై ఎన్నో ప్రాజెక్టులు చేపట్టి పూర్తి చేసింది. తెలంగాణలో మాత్రం కేసీఆర్ ప్రభుత్వం కృష్ణానదిపై ప్రాజెక్టులు పూర్తి చేయలేదని రేవంత్‌రెడ్డి అన్నారు.గత పదేళ్లలో ఏ ప్రాజెక్టునూ కేసీఆర్ పూర్తి చేయలేదని మండిపడ్డారు.

IN THE COURT OF HON'BLE ADDL. DISTRICT JUDGE, R.R.DISTRICT, AT: CHEVELLA.
OS.NO. 764 OF 2025

Between:
Smt. Bakka Vasantamma and others.
...Plaintiffs
U.Shamaiah and others.
AND
... Defendants

To:
Sri Uppalagalla Yellaiah (D-16)
S/o late Laxmaiah,
R/o Chilkoor village,
Moinabad Mandal, R.R.District.

Please take notice that the Plaintiffs Smt. Bakka Vasantamma and others have filed the suit for declaration, partition and injunction against You.

Therefore, You are hereby directed to appear in person or through Counsel on 20-11-2025 at 10:30 a.m. before the above Hon'ble Court, failing which the Hon'ble Court will be settled the matter as per law.

//BY ORDER OF COURT//
M.A.QUADEER
ADVOCATE.
Office at: H.No. 16-7-142, Azampura clock tower, Chaderghat, Malakpet, Hyderabad - 500 024.
Cell: 9701537450,
Email: globallawco6@gmail.com

## తమ పరిస్థితి దయనీయంగా మారింది

**జీహెచ్ఎంసీ స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలి**

**సికింద్రాబాద్ బిల్డర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై**

**జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్‌కు వినతిపత్రం అందజేత**



**హైదరాబాద్, నవంబర్ 03 (నినాదం):** సికింద్రాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డిని, టీటీయస్ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డిని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ "సికింద్రాబాద్ నియోజకవర్గంలోని మేము బిల్డర్లు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాము. వివిధ అధికార శాఖల నుండి నిరంతర వేధింపులు, ఒత్తిడులు ఎదురవడం వల్ల మా వృత్తిని గౌరవంగా కొనసాగించడం కష్టతరమైంది. ప్రస్తుత వ్యాపారం కన్నా మనుగడ కోసం పోరాడుతున్న పరిస్థితి ఏర్పడింది" అని పేర్కొన్నారు. సికింద్రాబాద్‌లో దాదాపు 90 శాతం బిల్డర్లు ఇక్కడే పుట్టి పెరిగిన వారేనని, ఈ ప్రాంత అభివృద్ధికి తమ జీవితాలను అంకితం చేశామని వారు తెలిపారు. మార్కెట్ పరిస్థితులు ప్రతికూలంగా ఉండటంతో పాటు, బ్లాక్‌మెయిలర్లు, GHMC, రిజిస్ట్రేషన్ విభాగం, విద్యుత్ శాఖల నుండి వచ్చే ఒత్తిడి వల్ల తమ పరిస్థితి దయనీయంగా మారిందని వివరించారు. సికింద్రాబాద్‌లో భూముల ఎక్కువ భాగం రైల్వే ఉద్యోగుల స్వంతమైనవిగా, బహుళ యజమానుల మధ్య పంచబడిన చిన్న ప్లాట్లుగా ఉన్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో G+5 భవనాల నిర్మాణం తప్ప వేరే ప్రత్యామ్నాయం లేకపోవడంతో, అటువంటి నిర్మాణాలకు GHMC స్పష్టమైన, ఆచరణాత్మక విధానాన్ని రూపొందించాలని వారు డిమాండ్ చేశారు. GHMC అవసరమైతే అదనపు రుసుములు విధించవచ్చని, లేదా నిర్దిష్ట నిర్మాణ మార్గ దర్శకాలు జారీ చేయవచ్చని కానీ, అనవసర వేధింపులకు ముగింపు పలికి, స్పష్టమైన పరిష్కారాలు ఇవ్వాలని వారు అభ్యర్థించారు. ఇక ఈ సమస్యలను సమగ్రంగా పరిష్కరించడానికి సీఎం దృష్టికి తీసుకెళ్లాలని అలాగే GHMC, విద్యుత్ శాఖ, HMDA, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులతో కూడిన సంయుక్త సమావేశాన్ని మీ నాయకత్వంలో నిర్వహించాలని డిప్యూటీ మేయర్‌ను కోరారు.

**Format C-1**
(for candidate to publish in Newspapers, TV)
Declaration about criminal cases

(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : JANAPALA DURGA PRASAD
S/o Janapala Raju (Late)
Siddiq Nagar, Gachibowli Serilingampally,
R.R. District Telangana 500032
Name of Political party : REVOLUTIONARY COMMUNIST PARTY OF INDIA
Name of Election : MLA BYE-ELECTIONS
Name of Constituency : JUBILEE HILLS

I, Janapala Durga Prasad a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| Sl. No. | Pending criminal cases | | | Detailes about cases of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of Court | Case No. and status of case | Section(s) of Acts concerned and brief description of offence(s) | Name of Court & date(s) of order(s) | Description offence(s) punishment imposed |
| 1. | Prl.Jr. Civil Courts Kukatpally | CC/2099/2025 | 308 (3), 351 (2) Some Unkown person have given complaint against me | Nill | Nill |

*In the case of election to Council of State or election to Legislative Council by MLAS, mention the election concerned in place of name of constituency.

Sd/-
Janapala Durga Prasad
Revolutionary Communist Party of India
MLA Candidate
Jubilee Hills – Bye-elections

# ప్రతి దశలోనూ మధుమేహ జాగ్రత్తే రక్షణ

**ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అవగాహన**

**డయాబెటిస్ ఉన్నవారిలో 19-34 మంది జీవితంలో ఏదో దశలో పాదపుండ్లను ఎదుర్కొంటారు**

**ముందస్తు స్క్రీనింగ్, సరైన సంరక్షణతో నివారించవచ్చు**



**హైదరాబాద్, నవంబర్ 03(నినాదం):** ప్రపంచ మధుమేహ దినోత్సవం (నవంబర్ 14)కు ముందు కేర్ హాస్పిటల్స్ హైదరాబాద్ వ్యాప్తంగా నెలరోజులపాటు డయాబెటిస్ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించింది. మధుమేహాన్ని ముందుగానే గుర్తించడం, నివారించడం, తగిన సంరక్షణ తీసుకోవడం, అలాగే మధుమేహం వల్ల కలిగే సమస్యలు ం ముఖ్యంగా డయాబెటిక్ పాదం వంటి తీవ్రమైన పరిణామాలపై ప్రజల్లో అవగాహన పెంచడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. డయాబెటిస్ కేవలం శరీరాన్నే కాదు, మనసును కూడా ప్రభావితం చేస్తుంది. ఇది ఒక శారీరక వ్యాధి మాత్రమే కాదు, భావోద్వేగంగా మరియు మానసికంగా కూడా పెద్ద ఒత్తిడిని కలిగిస్తుంది. డయాబెటిస్‌తో జీవిస్తున్న ప్రతి పది మందిలో ఏడుగురు ఉద్యోగ వయసులో ఉన్నవారే. అంటే, ఈ వ్యాధి పనితీరు, ఉత్పాదకత, మొత్తం ఆరోగ్యం మీద కూడా ప్రభావం చూపుతోంది. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రకటించిన 2025 ప్రపంచ మధుమేహ దినోత్సవ థీమ్ "జీవిత దశలలో మధుమేహం". ఈ థీమ్ ప్రతి దశలోనూ సమగ్ర సంరక్షణ మరియు జీవితాంతం మద్దతు అవసరాన్ని గుర్తు చేస్తుంది. కేర్ హాస్పిటల్స్ ఈ దార్శనికతను అనుసరిస్తూ కమ్యూనిటీ ఆధారిత అవగాహన, నివారణ మరియు సకాలంలో జోక్యంపై దృష్టి సారిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా నివాస ప్రాంతాలు, ఐటీ పార్కులు, మాల్స్‌లలో ఉచిత డయాబెటిస్ స్క్రీనింగ్ శిబిరాలు, ఉద్యోగుల కోసం "మీ చక్కెరను తెలుసుకోండి" కార్యాలయ అవగాహన కార్యక్రమాలు, అలాగే పిల్లల్లో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు "ఆరోగ్యకరమైన టిఫిన్" పాఠశాల సెషన్‌లు నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమాలు మధుమేహంపై ప్రజల్లో సమగ్ర అవగాహనను పెంపొందించి, ఆరోగ్యవంతమైన భవిష్యత్తు వైపు దారితీస్తాయి. ఇంటర్నేషనల్ డయాబెటిస్ ఫెడరేషన్ విడుదల చేసిన డయాబెటిస్ అట్లాస్ 2025 నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా సుమారు 589 మిలియన్ల మంది పెద్దలు (20–79 ఏళ్లు) మధుమేహంతో బాధపడుతున్నారు. అంటే, ప్రతి తొమ్మిది మందిలో ఒకరికి మధుమేహం ఉంది. ప్రపంచంలో ఎక్కడో ఒకచోట ప్రతి 30 సెకన్లకోసారి ఒకరు మధుమేహం కారణంగా కాలు కోల్పోతున్నారు. దిగువ అవయవాల విచ్ఛేదనల్లో గణనీయమైన వాటా డయాబెటిక్ సమస్యల వల్లనే జరుగుతోంది. మధుమేహం ఉన్నవారిలో 19 నుంచి 34 శాతం మంది తమ జీవితంలో ఏదో దశలో పాదాల పుండుతో బాధపడతారని అధ్యయనాలు చెబుతున్నాయి. సకాలంలో సరైన సంరక్షణ తీసుకోకపోతే, ఈ పుండ్లు ఇన్ఫెక్షన్‌కి దారితీసి విచ్ఛేదన వరకు చేరే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పెరుగుతున్న ఆందోళనపై దృష్టి సారిస్తూ, కేర్ హాస్పిటల్స్ వాస్కులర్ మరియు ఎండోవాస్కులర్ సర్జరీ & వాస్కులర్ ఐఆర్ విభాగం క్లినికల్ డైరెక్టర్ మరియు విభాగాధిపతి డాక్టర్ పి. సి. గుప్తా మాట్లాడుతూ, డయాబెటిక్ పాదం అనేది డయాబెటిస్ వల్ల వచ్చే అత్యంత నిర్లక్ష్యం చేయబడిన కానీ అత్యంత ప్రమాదకరమైన సమస్యల్లో ఒకటి. ఇది మొదట తిమ్మిరి, చిన్న గాయాలు లేదా రక్తప్రసరణ తగ్గడం వంటి లక్షణాలతో నిశ్శబ్దంగా ప్రారంభమవుతుంది. కానీ దీన్ని నిర్లక్ష్యం చేస్తే, ఇది త్వరగా ఇన్ఫెక్షన్, గ్యాంగ్రీన్ మరియు అవయవ నష్టం వరకు దారితీస్తుంది. అయితే, రోగులను ముందుగానే పరీక్షించి సరైన చికిత్స అందిస్తే, ఈ సమస్యలలో చాలా వరకు పూర్తిగా నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. డయాబెటిస్ ఉన్న రోగులలో కూడా పాదాల సమస్యలపై అవగాహన తగినంతగా లేదని డాక్టర్ గుప్తా అన్నారు. చాలామంది జలదరింపు, తిమ్మిరి లేదా పాదాల్లో చిన్న గాయాలు వచ్చినా వాటిని లెక్కచేయరని ఆయన చెప్పారు. ఇందుకోసం బహుళ విభాగాల పాద సంరక్షణ క్లినిక్‌లు ఏర్పాటు చేయడం, ప్రజలకు రోజూ పాదాలు తనిఖీ చేసే అలవాటు కల్పించడం అవసరమన్నారు. అలాగే ప్రమాదంలో ఉన్న పాదాలను ముందుగానే గుర్తించి చికిత్స చేయడం కోసం ప్రాథమిక ఆరోగ్య సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. ఇటీవలి పరిశోధనలు చెబుతున్నాయి – డయాబెటిస్‌తో బాధపడుతున్న నలుగురిలో ముగ్గురు, తమ అనారోగ్యం వల్ల ఆందోళన, నిరాశ లేదా ఇతర మానసిక సమస్యలను ఎదుర్కొంటున్నారని. అలాగే, ఐదుగురిలో నలుగురు 'డయాబెటిస్ బర్నౌట్' అనుభవిస్తున్నారని తెలిపారు – అంటే, ఆహారం, మందులు, జీవనశైలిని ఎప్పటికప్పుడు జాగ్రత్తగా నియంత్రించాల్సిన పరిస్థితి వల్ల కలిగే మానసిక అలసట. ఈ వివరాలు చెబుతున్నాయి – డయాబెటిస్ కేవలం శారీరక వ్యాధి కాదు, ఇది కుటుంబాలు, ఉద్యోగ స్థలాలు, సమాజాన్ని సైతం ప్రభావితం చేసే మానసిక–సామాజిక సవాలుగా మారింది. ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్ మాట్లాడుతూ, "డయాబెటిస్ అనేది కేవలం ఒక వైద్య సమస్య కాదు, జీవితాంతం అవగాహనతో, జీవనశైలిలో మార్పులతో ఎదుర్కోవాల్సిన సవాలు. విద్య, ముందస్తు స్క్రీనింగ్‌లు, డయాబెటిక్ ఫుట్ వంటి సమస్యలను నివారించడం ద్వారా ప్రజలను మరింత జాగ్రత్తగా, శక్తివంతంగా మార్చడమే మా లక్ష్యం" అని చెప్పారు. ఈ ప్రచారం వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రపంచ మధుమేహ దినోత్సవం 2025 థీమ్ "జీవిత దశలలో మధుమేహం"కు అనుగుణంగా ఉంటుంది. ఇది అన్ని వయసుల వారికి మధుమేహంపై అవగాహన, నివారణ, అలాగే సమగ్ర మధుమేహ సంరక్షణ అందించడంలో కేర్ హాస్పిటల్స్ కట్టుబాటును మరోసారి తెలియజేస్తుంది.

# మత్స్య కార్మిక కుటుంబాల అభ్యున్నతే లక్ష్యం

**జిల్లాలో 1 కోటి 48 లక్షల పిల్లలు విడుదల చేస్తాం**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**మల్కపేట రిజర్వాయర్‌లో ఉచిత చేప పిల్లల విడుదల**

**హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**






**వేములవాడ, నవంబర్ 03(నినాదం) :** మత్స్య కార్మిక కుటుంబాల ఆర్థిక అభ్యున్నతే లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో మల్కపేట రిజర్వాయర్ లో ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మత్స్యకారులకు వంద శాతం సబ్సిడీతో ఉచిత చేప బిల్లులను పంపిణీ చేసే కార్యక్రమాన్ని యజ్ఞంలా నిర్వహిస్తున్నారని తెలిపారు. చేపలను తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. మత్స్యకారులు అన్ని అవకాశాలను అందిపుచ్చుకోనికి ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని 456 చెరువుల్లో రూ. కోటి 78 లక్షల విలువైన 1కోటి 48 లక్షల చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువుల్లో నిర్వహించనున్నామని తెలిపారు. మల్కపేట రిజర్వాయర్లో మొత్తం 7 లక్షల 50 వేల చేపపిల్లలు పోసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని వెల్లడించారు. 80 నుంచి 100 ఎం ఎం సైజ్ ఉన్న 1,74, 674 చేప పిల్లలు పోశారు. మత్స్య కారులకు ఉపాధి కల్పించేందుకు కేజ్ కల్చర్, ఇతర విధానాలు అమలు చేస్తామని వివరించారు. ఈ ప్రాంత అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తామని వెల్లడించారు. మల్కపేట రిజర్వాయర్ పనులను పూర్తి చేసి ఎల్లారెడ్డిపేట, కోనరావుపేట మండలంలోని గ్రామాల పొలాలకు సాగు నీరు విడుదల చేశామని గుర్తు చేశారు. మల్కపేట రిజర్వాయర్ పైకి వెళ్లే సీసీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మల్కపేట జలాశయంలో 7 లక్షల 50 వేలకు పైగా చేప పిల్లలను విడుదల చేయడానికి సన్నాహాలు చేయడం జరిగిందని తెలిపారు. 100 శాతం సబ్సిడీతో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువుల్లో వచ్చే 10 రోజుల్లోగా చేప పిల్లలను విడుదల చేస్తామని అన్నారు.
దీనికోసం ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మత్స్య కార్మికులు ఆర్థిక అభ్యున్నతి సాధించడం కోసం ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్, డీఏఓ అఫ్జల్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ వైద్యం.. ప్రాణానికి ప్రమాదం..!

**ఆరోగ్య సమస్యలపై ఇంటర్ నెట్‌లో బాధితుల పరిశోధన**

**వైద్యులు వద్దకు వెళ్లకముందే రోగులపై సొంతంగా నిర్ధారణ**

**ఫలితంగా కొత్త సమస్యలు తెచ్చుకుంటున్న రోగులు**



**కోదాడ(నినాదం):** ఏదైనా ఆరోగ్య సమస్య తలెత్తుందంటే చాలు ఆలస్యం లేకుండా దానిని గూగుల్లో శోధిస్తున్న విద్యావంతులు ఎక్కువయ్యారు. వైద్యుడి వెళ్లకముందే గూగుల్లో పరిశీలించి తమకు పలానా వ్యాధి సోకిందని సొంతంగా నిర్ధారణకు వస్తున్నారు. డాక్టర్ వద్దకు వెళ్లాక తమకు ఏ వ్యాధి వచ్చిందో.. చెప్పే వారి సంఖ్య ఇటీవల కాలంలో పెరిగారని వైద్యులు పేర్కొంటున్నారు. అంతే కాదు డాక్టర్ మందులు రాసిన తర్వాత ఆ మందులు గురించి గూగుల్ లో చూసి ఏమైనా దుష్ఫలితాలు వస్తాయని తెలిస్తే చాలు వాటిని పక్కన పడేస్తున్నారు. ఫలితంగా వారికి వచ్చిన జబ్బు ముదిరి పోతుందని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇడియట్ (ఇంటర్నెట్ డేరివ్ డి ఇన్ఫర్మేషన్అబ్స్ట్రక్షన్ (ట్రీట్మెంట్) సింద్రోమ్ తో బాధపడుతున్న వారు రోజు రోజుకు పెరుగుతున్నారని.. కోవిడ్ సమయములో గూగుల్ లో పరిశోధనఎక్కువగా జరిగిందని వైద్యులు పేర్కొంటున్నారు.

**కొని తెచ్చుకుంటున్న సమస్యలు..**

ప్రతి విషయాన్ని గూగుల్‌లో సెర్చ్ చేయడం ద్వారా కొత్త సమస్యలు కొని తెచ్చుకుంటున్నారని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. మందులు జబ్బు విషయంలో ఏమైనా సందేహం ఉంటే వైద్యుని అడిగి నివృత్తి చేసుకోవాలే కానీ.. గూగుల్ ను ఆశ్రయించడం సరికాదని సూచిస్తున్నారు. ఒక మందు వాడినా.. లక్ష మందిలో ఒకరు దుష్ఫలితాలు వచ్చిన.. గూగుల్లో పెడుతుంటారని.. దానిని చూసి మందు వాడుకుంటే జబ్బు ముదిరి ప్రాణాల మీదకు వస్తుందని హెచ్చరిస్తున్నారు. కామన్ మందు క్రోసిన్ కు దుష్ఫలితాలు ఉన్నట్లు గూగుల్ లో ఉంటుందని పేర్కొంటున్నారు. అది మంచి పద్ధతి కాదని మానసిక వైద్యులు సూచిస్తున్నారు.

**డాక్టర్‌గా మారిన గూగుల్..**

కొంత మంది చదువుకున్న వారు ఏదైనా జబ్బున బారిన పడితే వెంటనే గూగుల్‌లో సెర్చ్ చేసి మందులు వాడేస్తున్నారు. ఆ మందులను కూడా ఆన్లైన్లోనే తీసుకుంటున్నారు. ఇది సరైన విధానం కాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఆ జబ్బుకు చికిత్స సరిగా జరగకపోతే ప్రాణాల మీదకు వస్తుందంటున్నారు. గూగుల్ డాక్టర్‌గా మారిన వారు ఇడియట్ అనే సింద్రోమ్తో బాధపడుతున్నట్లు గుర్తించాల్సి ఉందన్నారు. జబ్బు చేసిన వ్యక్తి వ్యవహార శైలి.. మానసిక పరిస్థితిని కుటుంబ సభ్యులు అంచనా వేయాల్సి ఉందని సూచిస్తున్నారు. గూగుల్ లో అంత ఖచ్చితమైన సమాచారం ఉంటుందని చెప్పలేము. ఎవరి అనుభవాలనైన దానిలో షేర్ చేసుకోవచ్చు. పారాసెటుల్ మందుకు కూడా గూగుల్లో సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నట్లు చూపుతుంది, వైద్యులు పారాసెట్మల్స్ కామన్ మందుగా సిఫార్సు చేస్తారు. చాలా మంది గూగుల్ లో కొత్త సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు.



## బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

BAJAJ FINSERV

రిజిస్టర్డ్ కార్యాలయం : బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఆఫీస్. పూణె- అహ్మెద్‌నగర్ రోడ్, విమాన్ నగర్, పూణె -411014
బ్రాంచ్ ఆఫీస్ : బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.3/6/23/2, 1వ అంతస్తు, ఎడిఆర్ సెంటర్, రోడ్ నెం.2, వివేకానంద నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500072

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి)**

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(1)తో చదువబడు విధంగా అనుబంధం-4 ప్రకారం)

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, **బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ (బిఎఫ్‌ఎల్)** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సందలి రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల లోపుగా సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద నోటీసులో తెలియజేయబడిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీతలను కోరుతూ **రిజిస్టర్డ్ పోస్ట్ ("నోటీస్")** ద్వారా డిమాండ్ నోటీస్ జారీ చేయడమైనది.
సదరు రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/ తనఖాదారు(లు) రుణబకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్-8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని క్రింద తెలిపిన ఆస్తిని దిగువ సంతకందారు **లాంఛన ప్రాయంగా స్వాధీనము** చేసుకున్నారని రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినచో దిగువ తెలిపిన మొత్తం మరియు దానిపై ఒప్పంద రేటు వంతున వడ్డీ **బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్** ఛార్జీకి లోబడి ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13(8) సబ్ సెక్షన్ లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణ ఖాతా నెంబర్/ రుణగ్రహీత(ల)/ తనఖాదారు(ల)/ హామీదారు(ల)ల పేరు | సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ | సెక్షన్ 13(2) క్రింద నోటీసు తేదీ మరియు సెక్షన్ 13(2) క్రింద నోటీసు మొత్తం మరియు స్వాధీనతా తేదీ |
|---|---|---|
| **LAN : 400SHL00507216** **దేవేందర్ చింతల్ (రుణగ్రహీత)** ఫ్లాట్ నెం.3, న్యూ బోయిన్‌పల్లి చిన్న తొకట్ట ప్రక్కన శివ మార్బుల్స్ మరియు రియల్, హైదరాబాద్, తెలంగాణ- 500011 & **చింతల్ స్వప్న జ్యోతి (సహ-రుణగ్రహీత)**, ఫ్లాట్ నెం.3, చిన్న తొకట్ట, న్యూ బోయిన్‌పల్లి హైదరాబాద్, తెలంగాణ- 500011 | రంగారెడ్డి జిల్లా, మల్కాజిగిరి మండలం, అల్వాల్ సర్కిల్, (గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ పరిధిలో అల్వాల్ గ్రామం, ఓల్డ్ అల్వాల్, సాయిగార్డెన్ ఫంక్షన్ హాల్ ప్రక్కన లోయల కాలేజ్, గ్రీన్ హౌండ్ కంట్రీ హౌజ్ వెల్ఫేర్ సొసైటీ వద్ద బ్లాక్ నెం.4, వార్డు నెం.1 క్రింద కవర్ చేయబడి సర్వే నెం.533, 534, 538, 539, 540 మరియు 541లలో బ్లాక్ నెం.బిలో నెం.లు : బి10/3, బి10/4, బి10/5, బి10/6 గల ప్లాట్ పై వెన్నెల అపార్ట్‌మెంట్స్ అను పేరు గల భవనములో 41.00 చ.గ.లు లేదా లేదా 34.27 చ.మీ.ల విస్తీర్ణం గల భూమి అవిభాజ్యవాటాతో పాటు (888.88 చ.గ.లలో) 1198 చ.అ.ల బిల్టప్ ఏరియాతో (కమాన్ ఏరియాలు మరియు ఒక కారు పార్కింగ్ స్థలంతో పాటు) 8 చ.అ.ల బిల్టప్ ఏరియాతోపి 2వ అంతస్తులో ఫ్లాట్ నెం.203 యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : ఖాళీ ప్రదేశం, దక్షిణం : ఫ్లాట్ నెం.204, తూర్పు : ఖాళీ ప్రదేశం & రోడ్ (క్రింద), పడమర : కారిడార్. | **26/07/2025** 26.07.2025 నాటికి రూ. 25,61,923/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల అరవై ఒక్క వేల తొమ్మిది వందల ఇరవై మూడు మాత్రమే) స్వాధీనతా తేది : **30/10/2025** |

ప్రదేశము : హైదరాబాద్
తేది : 31.10.2025
సం/- అధీకృత అధికారి,
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE
కార్పొరేట్ కార్యాలయం 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై- 600015, CIN U65922TN2015PLC10093,
www.hindujahousingfinanace.com

**డిమాండ్ నోటీసు**

క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తిని HHFL నుండి తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణం (లు) పొందారు. మీరు తిరిగి చెల్లించడంలో విఫలమైనారు, కావున మీ రుణం/లు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. బకాయిల రికవరీ కోసం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద చివరిగా తెలిసిన చిరునామాలకు డిమాండ్ నోటీసు పంపడమైనది. కానీ అవి అందజేయబడకుండా తిరిగి వచ్చాయి. అందువల్ల దీనిలోని విషయాన్ని సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదవబడిన చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా ప్రచురించబడుతున్నాయి.
రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, హామీదారు, సెక్యూరిటీలు, బకాయిలు, సెక్షన్ 13(2) కింద పంపిన డిమాండ్ నోటీసు మరియు దాని కింద క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/ ఎల్ఏఎన్/రుణ మొత్తం | ఎన్‌పిఏ తేది | డిమాండ్ నోటీస్ తేదీ & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ సైదులు కందుల, ..రుణగ్రహీత 2. శ్రీమతి వినిత కందుల, భర్త సైదులు, ...సహరుణగ్రహీత 3. శ్రీమతి కందుల యాదమ్మ ...సహరుణగ్రహీత నివాసం: ఇం.నెం. 9-బి/901, ఆర్‌కె నగర్, బండ్లగూడ, హైదరాబాద్, తెలంగాణ, భారతదేశం- 500068. రుణ మొత్తం: రూ.800000/- మరియు రుణ దరఖాస్తు నెం. **AP/HDB/BVGR/A000000090** ద్వారా రూ.6,56,000/- మొత్తం పంపిణీ చేయబడినవి. | 03-06-2025 | డిమాండ్ నోటీసు తేదీ **29/10/2025** బకాయి మొత్తం **12-06-2025** నాటికి రూ.**6,82,711/-** |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ- భారతదేశం – **508285**, తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండలం, రెడ్ల రేపాక గ్రామంలో ఉన్న **225** చదరపు గజాల విస్తీర్ణంలో నం.**5-27** గల నిర్మించబడిన నివాస గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సిసి రోడ్, దక్షిణం: కందుల బిక్షపతి ఇల్లు, తూర్పు: సిసి రోడ్, పశ్చిమం: కందుల యాదయ్య ఇల్లు | | |
| 2 | 1. శ్రీ సంతోష్ కుమార్ గుండ ..రుణగ్రహీత 2. శ్రీమతి రామకృష్ణ గుండ ...సహ-రుణగ్రహీత నివాసం: ఇంటి నెం.11-10-153, ఫ్లాట్ నెం.197, ఎస్‌బిఐ కాలనీ, రోడ్ నెం.05, కల్కి నగర్, కొత్తపేట్, సరూర్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ, భారతదేశం- 500035. రుణ మొత్తం: రూ. 47,05,000/- రుణ దరఖాస్తు నెం. **AP/HDB/ECIL/A000000142.** | 05-09-2024 | డిమాండ్ నోటీసు తేదీ **27/10/2025** బకాయి మొత్తం **09-09-2025** నాటికి రూ.**48,25,612/-** |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ- భారతదేశం- **500035**, తెలంగాణ, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సరూర్‌నగర్ మరియు పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ క్రింద రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం క్రింద పూర్వం హయత్‌నగర్ రెవెన్యూ మండలం క్రింద తట్టిఅన్నారం గ్రామ శివారు మత్తుగూడ వద్ద ఉన్న సర్వే నెం. **126**లోని **4476** చ.గ.లలో **2000** చ.గ.లు లేదా **1672.2** చ.మీ.ల విస్తీర్ణము గల భూమి యొక్క ఉత్తర భాగములోని **46.01** చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు ఒక కార్ పార్కింగ్ మరియు **1070** చ.అ.ల ప్లింత్ ఏరియాతో "స్వస్తిక్ హైట్స్"లోని **3**వ అంతస్తులో సగం పూర్తి అయిన ఫ్లాట్ నెం.**305** యావదాస్తి. సరిహద్దులు: మొత్తం భూమికి సరిహద్దులు, ఉత్తరం: విజయ మహేన్ రెడ్డి యొక్క సర్వే నెం.**125**లోని ఫ్యాక్టరీ, దక్షిణం: సర్వే నెం.**126**లోని మిగిలిన భూమి, తూర్పు: **40'0** అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: సర్వే నెం.లు **123, 124 & 126** లోని భూమి. ఫ్లాట్ కొరకు సరిహద్దులు: ఉత్తరం: కారిడార్ దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: లిఫ్ట్ & ఖాళీ ప్రదేశం, పశ్చిమం: ఖాళీ ప్రదేశం. | | |

పైన పేర్కొన్న రుణగ్రహీతలు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడుతున్నారు. విఫలమైనచో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధనల ప్రకారం సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ గల నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.
తేదీ: 04.11.2025, ప్రదేశం: తెలంగాణ
సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.,

## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

**అనుబంధము-IV** **స్వాధీనత ప్రకటన** **(స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు (లు)ల పేరు | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | **1. శ్రీ కృష్ణ చారి మొరోజు (రుణగ్రహీత), 2. శ్రీ నర్సింహాచారి మొరోజు (సహ-రుణగ్రహీత), 3. కుమారి రమాదేవి పోలోజు (సహ-రుణగ్రహీత).** అందరి నివాసం: ఇంటి నెం. 1-1ఎస్1-729, సర్వైల్, నారాయణపురం నారాయణపూర్, తెలంగాణ, ఇండియా - 508253. **రుణ ఖాతా నెంలు. AP/HDB/DMGD/A000000058.** | **20/06/2025** రూ. **5,44,194/-** | 30-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆస్తి యొక్క షెడ్యూల్:** ఇండియా -508253, తెలంగాణ, నల్గొండ, నారాయణ్‌పూర్ మం॥, సర్వైల్ గ్రా॥ వద్ద 102.5 చ॥గ॥ల విస్తీర్ణముతో ఇంటి నెం. 1-1-ఎస్1-729 ఉత్తర భాగము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 12 అడుగుల రోడ్డు, దక్షిణం: ఇంటి నెం. 1-1-ఎస్1-729 దక్షిణ భాగము, తూర్పు: సర్వైల్ నుండి దేవిరెడ్డి బండ్ల గ్రామము రోడ్డు, పడమర: కూరపాటి లక్ష్మి నర్సమ్మ ఇల్లు. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |
| 2 | **1. శ్రీ కందగట్ల కృష్ణ తండ్రి నర్సింహ (రుణగ్రహీత), 2. శ్రీమతి కందగట్ల గీత భర్త కృష్ణ (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: ఇంటి నెం. 3/10/12/1, శ్రీకృష్ణనగర్, నల్గొండ, దేవరకొండ, తెలంగాణ, ఇండియా - 508001. **రుణ ఖాతా నెంలు. AP/HDB/NLGD/A000000048.** | **17/06/2025** రూ. **9,92,138/-** | 30-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆస్తి యొక్క షెడ్యూల్:** నల్గొండ రిజిస్ట్రేషన్ జిల్లా పరిధి, తెలంగాణ, నల్గొండ టౌన్, శ్రీ రాంనగర్ కాలనీ, బ్లాక్ నెం. 9, వార్డు నెం. 7 వద్ద సర్వే నెం. 1273లో ప్లాన్ ప్రకారం మొత్తం ఏరియా 112.74 చ॥గ॥లు = 94.27 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన నివాస జోన్‌లోపల ఖాళీ ఇంటి ప్లాట్ నెం. 14తో గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 18 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ఎం. అండమ్మ ప్లాటు, తూర్పు: సిహెచ్. మల్లయ్య ప్లాటు, పడమర: 18 అడుగుల రోడ్డు. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |
| 3 | **1. శ్రీ మునుగోటి రాములు (రుణగ్రహీత), 2. శ్రీమతి లలిత మునుగోటి (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: ప్లాట్ నెం: 100, ఎన్ జె ఆర్ నగర్, జెఆర్ నగర్ కాలనీ, కర్మన్‌ఘాట్, ఎల్‌బి నగర్, తెలంగాణ- 500068. **రుణ ఖాతా నెంలు. AP/HDB/SCDB/A000000162.** | **20/06/2025** రూ. **11,98,136/-** | 30-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆస్తి యొక్క షెడ్యూల్:** నల్గొండ జిల్లా, మునుగోడ్ మం॥, మునుగోడ్ గ్రా॥ వద్ద బ్లాక్ నెం. 2, 110 చ॥గ॥లు దానికి సమానమైన 91.97 చ॥మీ॥ల విస్తీర్ణముతో ఇంటి నెం. 2-197తో గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 15 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: రేవలి అంజయ్య ఇల్లు, తూర్పు: దొమ్మాటి రాములు ఇల్లు, పడమర: మునుగోటి స్వామి ఇల్లు. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |
| 4 | **1. శ్రీ అంజమ్మ కెంచ భర్త మల్లేష్, (రుణగ్రహీత), 2. శ్రీ మల్లయ్య కెంచ తండ్రి మల్లయ్య, (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: పాత ఇంటి నెం. 4-19, కొత్త నెం. 6-85, వెంకటరెడ్డిపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ, కంసనపల్లి, ఫరూఖ్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హనుమంతు ఆలయం దగ్గర, హైదరాబాద్- 509202. **రుణ ఖాతా నెంలు. AP/HDB/HYDB/A000000692.** | **20/06/2025** రూ. **6,63,262/-** | 31-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆస్తి యొక్క షెడ్యూల్:** ఇండియా - 509202, తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, ఫరూఖ్‌నగర్ మం॥, కేసనపల్లి,వెంకటరెడ్డిపల్లి గ్రా॥ మరియు గ్రామ పంచాయతీ వద్ద 100.72 చ॥గ॥ల విస్తీర్ణముతో పాత ఇంటి నెం. 4-19, కొత్త ఇంటి నెం. 6-85తో గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సిసి రోడ్డు, దక్షిణం: ఖాళీ భూమి, తూర్పు: వడ్డే లక్ష్మయ్య ఇల్లు, పడమర: కెంచ యాదయ్య ఇల్లు. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |
| 5 | **1. శ్రీ శ్రీను విస్లావత్ (రుణగ్రహీత), 2. శ్రీమతి లలిత విస్లావత్ భర్త కిషన్ (సహ-రుణగ్రహీత), 3. శ్రీ కిషన్ విస్లావత్ తండ్రి తార్య (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: ఇంటి నెం: 3-54, మదనపల్లి పాత తాండ, శంషాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, ఇండియా - 509325. **రుణ ఖాతా నెంలు. AP/HDB/HYDB/A000000732.** | **23/07/2025** రూ. **9,58,834/-** | 31-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆస్తి యొక్క షెడ్యూల్:** ఇండియా - 509325, తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మం॥, మదన్‌పల్లి పాత తాండ గ్రా॥ వద్ద 118 చ॥గ॥ల విస్తీర్ణములో 900 చ॥అ॥ల ఆర్‌సిసితో కవర్‌చేయబడిన 900 చ॥అ॥ల బిల్టప్ ఏరియాతో ఇంటి నెం. 3-54, అసెస్‌మెంట్ నెం. 89తో గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఎన్. బాబు ఇల్లు, దక్షిణం: వి. కిషన్ ఇల్లు, తూర్పు: జిపి రోడ్డు మరియు ఎన్. రాములు ఇల్లు, పడమర: వి. కిషన్ ఇల్లు. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |
| 6 | **1. శ్రీ గొల్లెన శ్రీనివాస్ (రుణగ్రహీత), 2. శ్రీమతి గంధం అనిత భర్త శ్రీనివాస్ (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: ఇంటి నెం. 10-345/1, ఫ్లాట్ నెం. 75, రోడ్ నెం. 02, సత్యనారాయణ కాలనీ, నాగారం, కీసర మండలం, హైదరాబాద్, తెలంగాణ, ఇండి - 500083. **రుణ ఖాతా నెంలు. AP/HDB/HYDB/A000000775.** | **23/07/2025** రూ. **14,56,217/-** | 01-11-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆస్తి యొక్క షెడ్యూల్:** హైదరాబాద్-500083, మల్కాజ్‌గిరి జిల్లా, కీసరమం॥, నాగారం మున్సిపాలిటీ, గ్రా॥ & గ్రామపంచాయతీ వద్ద సర్వే నెంలు. 89, 90, 99 మరియు 113 లలో 66.66 చ॥గ॥లు, 55.72 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 28 భాగముతో గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 25 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 17, తూర్పు: ప్లాట్ నెం. 28 భాగము, పడమర: ప్లాట్ నెం. 27. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |
| 7 | **1. శ్రీ కమతం శ్రీనివాసులు తండ్రి వెంకటయ్య (రుణగ్రహీత), 2. శ్రీమతి కె. నాగరాణి భర్త శ్రీనివాసులు (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: ఇంటి నెం. 3-98, కొత్తూర్ గ్రామం, కందుకూర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, ఇండియా - 501359. **రుణ ఖాతా నెంలు. AP/HDB/HYDB/A000001000.** | **23/07/2025** రూ. **10,30,617/-** | 31-10-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆస్తి యొక్క షెడ్యూల్:** ఇండియా - 501359, తెలంగాణ, మహేశ్వరం వద్ద ఎస్‌ఆర్‌ఓ రంగారెడ్డి జిల్లా, కందుకూర్ మం॥, కొత్తూర్ గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద 180 చ॥గ॥ల విస్తీర్ణములో 900 చ॥అ॥ల ఆర్‌సిసి రూఫ్‌తో ఇంటి నెం. 3-98, అసెస్‌మెంట్ నెం. 3210119002988తో గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఇంటర్నల్ రోడ్డు, దక్షిణం: సిహెచ్. సత్తి బాబు ఇల్లు, తూర్పు: ఇంటర్నల్ రోడ్డు, పడమర: పొరుగువారి భూమి. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |
| 8 | **1. శ్రీ నర్సింహ జోగు తండ్రి వెంకటయ్య (రుణగ్రహీత), 2. శ్రీమతి స్వప్న జోగు భర్త నర్సింహ (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: ఇంటి నెం. 4-33/బి, మొండిగౌరెల్లి గ్రామం, యాచారం మండలం, రంగారెడ్డి, తెలంగాణ, ఇండియా - 501509. **రుణ ఖాతా నెంలు. AP/HDB/LBNG/A000000546.** | **23/07/2025** రూ. **9,93,866/-** | 01-11-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆస్తి యొక్క షెడ్యూల్:** ఇండియా - 501509, తెలంగాణ, ఎస్‌ఆర్‌ఓ ఇబ్రహీంపట్నం పరిధి క్రింద, రంగారెడ్డి జిల్లా, యాచారంమం॥, మొండి గౌరెల్లి గ్రా॥ వద్ద 166 చ॥గ॥ల విస్తీర్ణములో 990 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన ఇంటినెం. 4-33/బితో గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఇతరుల భూమి, దక్షిణం: బి. రమేష్ ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: ఎన్. భారతమ్మ ఇల్లు. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |
| 9 | **1. శ్రీ కృష్ణ లంబాడి తండ్రి యాదగిరి (రుణగ్రహీత), 2. శ్రీమతి బంగారమ్మ వర్గంటి (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: ఇంటి నెం. 4-94, కొత్తూర్, మెదక్, తెలంగాణ, ఇండియా - 502336. **రుణ ఖాతా నెంలు. AP/HDB/SCDB/A000000209.** | **23/07/2025** రూ. **11,18,680/-** | 01-11-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆస్తి యొక్క షెడ్యూల్:** ఇండియా - 502336, సిద్దిపేట జిల్లా, ములుగు మం॥, కొత్తూర్ గ్రా॥ వద్ద 135.52 చ॥గ॥ల విస్తీర్ణము, 508.68 చ॥అ॥లు మరియు ఖాళీ భూమి 79 చ॥గ॥లతో ఆర్‌సిసి ఇంటి నెం. 4-94/1, అసెస్‌మెంట్ నెం. 320656700876తో గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: లంబాడి రమేష్ ఇల్లు, తూర్పు: సిసి రోడ్డు, పడమర: లంబాడి నర్సయ్య ఇల్లు. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |
| 10 | **1. శ్రీ సుధాకర్ శివగరం @ సుధాకర్ శివరాల (రుణగ్రహీత), 2. శ్రీమతి సుకన్య శివరాల భర్త అశోక్ (సహ-రుణగ్రహీత), 3. శ్రీ అశోక్ శివరాల తండ్రి బిక్షపతి,** అందరి నివాసం: ఇంటి నెం. 2-15, కందుకూరు, రంగారెడ్డి, ఇబ్రహీంపట్నం, తెలంగాణ, ఇండియా - 501509. **రుణ ఖాతా నెంలు. AP/VNS/VNSM/A000000007.** | **23/07/2025** రూ. **14,17,353/-** | 01-11-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఆస్తి యొక్క షెడ్యూల్:** ఇండియా - 501506, తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మం॥, ముకునూర్ గ్రా॥ వద్ద 162 చ॥గ॥ల విస్తీర్ణముతో ఇంటి నెం. 3-35 గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 3 అడుగుల లేన్, దక్షిణం: ఎస్. పెంటయ్య ఇల్లు, తూర్పు: 3 వెడల్పు లేన్, పడమర: ఇ. నర్సింహా రెడ్డి వ్యవసాయ భూమి. గమనిక: "ఈ నోటీసు ద్వారా, ఈ రుణ ఖాతా నెంబరులో జారీ చేయబడిన అన్ని మునుపటి నోటీసులను ఉపసంహరించుకోవడమైనది. | | |

ప్రదేశం: తెలంగాణ, తేదీ: 04.11.2025
సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# వైద్య వృత్తి మానవతా సేవకు ప్రతీక

**విద్యార్థులు నిబద్ధతతో సమాజానికి సేవ చేయాలి**
**వైట్ కోట్ కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నవంబర్3(నినాదం)** వైద్య వృత్తి మానవతా సేవకు ప్రతీక, విద్యార్థులు నిబద్ధతతో సమాజానికి సేవ చేయాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలలోనూతన వైద్య విద్యార్థులు (ఎంబిబిఎస్) వైద్య వృత్తిలో అడుగు పెట్టిన సందర్భంగా వైట్ కోట్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వైద్య వృత్తి మానవతా సేవకు ప్రతీక అని, ఇది కేవలం ఉద్యోగం కాదు ఇది సమాజానికి అంకితమైన పవిత్ర బాధ్యత అన్నారు. వైద్య విద్యార్థులు రోగుల పట్ల కరుణ, సహానుభూతి, అంకితభావం కలిగి పనిచేయాలి అని తెలిపారు. మీ చేతుల్లో సమాజ ఆరోగ్య భవిష్యత్తు ఉంటుందని, అత్యున్నత వైద్య నైతిక ప్రమాణాలను పాటిస్తూ, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి వైద్యుడి ధర్మం అని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవల విస్తరణలో యువ వైద్యుల పాత్ర ఎంతో కీలకం అన్నారు. మీరు రాబోయే రోజుల్లో దేశ వైద్య రంగానికి మూల స్తంభాలు అని, ఈ దశలోనే మీరు క్రమశిక్షణ, సమయపాలన, మానవతా దృక్పథం, ప్రజల పట్ల బాధ్యత వంటి విలువలను ఆచరించాలి అని నూతన విద్యార్థులకు సూచించారు. వైద్యునిగా సమాజానికి మీరు చేసే సేవే మీ గొప్పతనం. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, రోగులు అందరికీ గౌరవం ఇవ్వండి. ఈ వైట్ కోట్ కేవలం వస్త్రం కాదు ఇది నైతికత, సేవ, నిబద్ధతలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వైద్య నైతిక ప్రమాణాల పట్ల నిబద్ధత వ్యక్తం చేస్తూ ప్రతిజ్ఞ చేశారు.అనంతరం 150 మంది నూతన వైద్య విద్యార్థులకు కలెక్టర్ చేతులు మీదుగా తెల్లకోటును అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీహరి రావు, కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ రాధామోహన్, వైద్య కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.







# కాంగ్రెస్ కార్యాలయం అయితే ఆధారాలు చూపించాలి

**లేదంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం: మాజీ ఎమ్మెల్యే హెచ్చరిక**

మణుగూరు నవంబర్ 3 (నినాదం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నిర్మాణానికి నా సొంత నిధులతో నిర్మించడం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు స్పష్టం చేశారు. సోమవారం మణుగూరులో హనుమాన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ......... పార్టీ కార్యాలయం నిర్మాణానికి ముందే ఆ స్థలం పట్టాదారుడి దగ్గర నుంచి కొనుగోలు చేశామని ఆయన పేర్కొన్నారు. ఎవర్నో సంబంధం లేని వ్యక్తిని తీసుకొని వచ్చి స్థలం దానం చేశానని చెప్పించడం ఎట్లా కుదురు తుందని ఆయన అన్నారు. 2010లో రెండు లక్షల రూపాయలకు స్థలం కొనుగోలు చేశామని ఆ స్థలంలో భవనాన్ని నిర్మించడం జరిగిందని ఆయన అన్నారు. 2023లో చందా హరికృష్ణ నుంచి కొనుగోలు చేయడానికి ఆనాడు చందా హరికృష్ణ ఎక్కడ ఉన్నాడని ఆయన పేర్కొన్నారు. చేసినతప్పుని సరిదిద్దుకున్నందుకే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాపై భౌతిక దాడులకు పాల్పడుతున్నట్లు ఆయన విమర్శించారు. అప్పట్లో సంబంధంలేని వ్యక్తిచందా హరికృష్ణను అడ్డం పెట్టుకుని ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించుకుని అధికారం మదంతో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై దాడులు చేయటం చట్ట విరుద్ధమని ఆయన హెచ్చరికలు జారీ చేశారు. చందా హరికృష్ణకు గుండ్ల సింగారం ఇసుక రీచ్‌ని ఆశగా చూపి ఆయన నుంచి బలవంతంగా కాగితాలు రాపించుకుని ఉండ వచ్చునని ఆయన పేర్కొన్నారు. కార్యాలయం మాది అంటేఆధారాలు చూపి మీది అయితే ఇచ్చేవాళ్లం కదా? దాడులు చేయాల్సిన అవసరం ఏముందని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డీఎంఎఫ్టి నిధులు పాలేరుకు మధిరకు తరలిస్తుంటే ప్రశ్నించినందుకే ఇలాంటి దాడులు చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు. ఈ దాడులను ఈ కుట్రలను చట్టపరంగా ముందుకు వెళ్లి పోరాడి కార్యాలయం మళ్లీ తిరిగి తెచ్చుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# మెరుగైన సేవలతోనే వ్యాపారాభివృద్ధి

**వ్యాపారరంగానికి కొత్తగూడెం కేంద్రంగా మారుతోంది**
**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని**
**విద్యానగర్‌లో ఇంధన ఫిల్లింగ్‌స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నవంబర్3(నినాదం):** వినియోగదారులకు మెరుగైన, నమ్మకమైన సేవలు అందించడం ద్వారానే వ్యాపారాభివృద్ధి సాధ్యమవు తుందని, వ్యాపారులు ఆ దిశగా సేవలందించి వినియోగదారులను పెంచుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మం డలం, విద్యానగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన జేపీ గోయల్ ఫిల్లింగ్ స్టేషన్, హెచ్‌పి బంకును సోమవారం అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం, చుంచుపల్లి, పాల్వంచ ప్రాంతాల్లో కార్పొ రేట్ స్థాయి వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేయడానికి అనుకూలమైన పట్టణా లని, ఇప్పటికే పెద్ద వ్యాపార సంస్థలు స్థాపించబడ్డాయని, మరిన్ని సంస్థలు ముందుకురావాల్సిన అవసరం ఉందన్నారు. నూతనంగా బ్యాంకు ఏర్పాటుచేసిన నిర్వాహకులు

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ సీతారాములు




**పాలేరు,అక్టోబర్3(నినాదం):** నేలకొండపల్లి మండలం చెర్వుమాదారంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన నేలకొం డపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఈసందర్భంగా మాట్లాడుతూ రైతులందరు కొనుగోలు కేంద్రాలను ఉపయోగిం చుకోవాలని కోరారు. మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారం తో రైతులు పండించిన పంటలను అమ్మటం కోసం ఇబ్బందులు పడకూడదని ప్రభుత్వం ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయస్తున్నారని అన్నారు.కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యర్రయ్య,ఏవో,రాధా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నెల్లూరి భద్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్లెం కృష్ణారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ సురేపల్లి రవి,వెంకటేశ్వర్లు, ఐకేపీ జిల్లా అధ్యక్షురాలు,ఐకేపీ సభ్యురాలు, ఏ ఈ ఓ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జేసీఐ ఇందూరుకు అవార్డుల పంట




**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 3 (నినాదం) :** హైదరాబాద్ లోని తెలంగాణ కాంట్రాక్టర్ కల్చరల్ క్లబ్ లో సికింద్రాబాద్ వాకర్ టౌన్ ఆధ్వర్యంలో నిర్వహించిన చతుర్వేదం జోన్ కాన్ఫరెన్స్ 2025లో ఉత్తమ ప్రతిభ కనపరిచినందుకు జేసీఐ ఇందూరుకు జోన్ 12 అధికారి చతుర్వేది వుటుకూరు, వివిధ కార్యక్రమాల జోన్ డైరెక్టర్లు అవార్డులు అందచేశారు. ప్రతిష్టాత్మకమైన జేసీఐ వారోత్సవాలకు, పబ్లిక్ రిలేషన్, జోన్ అధికారి ఎక్సెన్స్ అవార్డ్, జోన్ అధికారి శ్రియ గుప్తా ఉత్తమ పబ్లిక్ రిలేషన్, మార్కెటింగ్ అవార్డ్, ప్రశంస పత్రాలు, జోన్ అధికారి నార్లపురం రాజు ఉత్తమ శిక్షణల అవార్డ్, జోన్ అధికారి అక్షయ్ బక్వాడ్ ఉత్తమ కమ్యూనిటీ ప్రోగ్రామ్స్ అవార్డ్,జోన్ అధికారి గౌతం జైన్ ఉత్తమ మేనేజ్మెంట్ అవార్డ్ ప్రశంస పత్రం, స్పీచ్ క్రాఫ్ట్ శిక్షణ పత్రంను తేజస్వి తిరునగరికి అందచేశారు.అవార్డులను అధ్యక్షురాలు పెండోటి గౌతమి, డైరెక్టర్ తేజస్వి అందుకున్నారు.కార్యక్రమంలో పూర్వఅధ్యక్షులు పెండోటి చంద్రశేఖర్, సభ్యులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 3 (నినాదం) :** నిజామాబాద్ నగరంలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న నిరుపేదలందరికీ పట్టాను ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని సీపీఎం నగర కార్యదర్శి సుజాత డిమాండ్ చేశారు. సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. నగరంలో ఇందిరమ్మ కమిటీలో వేసి ఇంటి నిర్మాణం చేపట్టే విషయంలో తీవ్ర అవకతవకలు జరుగుతున్నాయని, వీటి వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.నిరుపేదలు ఎవరైతే ఉన్నారో వారికి కాకుండా కౌన్సిలర్లకు, బినామీలుగా ఉన్న వాళ్లకు వారి చేతికింద ఉన్నటు వంటి వాళ్లకు తప్ప నిజమైన నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందట్లేదని అన్నారు. వీటి పైన ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి గుడిసెలు వేసుకొని నివసిస్తున్న వారికి ఇంటి పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. లేదంటే రేపు రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని సిపిఎం నగర కార్యదర్శి బెజ్జం సుజాత ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కార్యక్రమంలో పార్టీ సభ్యులు భీమ శంకర్, యశోద, పంచ పూల, రజియా, సురేఖ, సారిక, సంగీత తదితరులు పాల్గొన్నారు.

## మాన్యువల్ స్కావెంజింగ్ రహితంగా ఖమ్మం జిల్లా..
**కలెక్టర్ అనుదీప్**



ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 3 (నినాదం): సుప్రీంకోర్టు ఆదేశా లతో జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్ల పరిశీలన చేపట్టినట్లు, జిల్లాలో మాన్యువల్ స్కావెంజర్లు కనుగొనబడలేదని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కావున ఖమ్మం జిల్లా మాన్యువల్ స్కావెం జింగ్ రహితంగా ప్రకటిం పబడి నట్లు జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి..

**అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ .. ప్రతి పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ అందేలా చర్యలు**





**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 3 (నినాదం)** పాఠశాల పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం విద్యా శాఖపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి సంబంధిత అధికారు లతో సమీక్షించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రతి మండలంలో ఉన్న విద్యా సంస్థలను పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని ఈ ప్రక్రియ నవంబర్ 7నాటికి పూర్తి చేయాలన్నారు.పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల హెడ్‌మాస్టర్‌లకు ప్రత్యేక మార్గదర్శకాలు జారీచేసి పరిశుభ్రత పాటించేలా చూడాలన్నారు. ప్రతి మండల పరిధిలో చెత్త, నిరు పయోగంగా ఉండే వస్తువుల డిస్పోజ్ సజా వుగా జరిగేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. విద్యా శాఖ ప్రమాణాలలో ఖమ్మం జిల్లా బాగా రాణిస్తుందని, పోషణ లోపం వివరాల నమోదులో కొంత వెనుకబడి ఉందనిదీనిని కూడా అధిగమించాలని అన్నారు. జిల్లా లోని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరం మేరకు కిచెన్ షెడ్లు నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు నవంబర్ 7 నాటికి అందించాలని డిఆర్డిఏను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి విద్యార్థికి ఆధార్ కార్డు, అపార్ నెంబర్ జనరేట్ చేయాలని అన్నారు.ఆర్.బి.ఎస్.కే. ద్వారా పిల్లలకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షల వివరాలను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు. ప్రతి పాఠశాలకు ఎల్.పి.జి. గ్యాస్ కనెక్షన్ ఉండేలా చర్యలు తీసుకో వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి మండల పరిధిలో 5 శాతం ప్రభుత్వ విద్యా సంస్థల్లో అందించే భోజనం నాణ్యతను పరిశీలించి నవంబర్ చివరి వరకు రిపోర్ట్ అందించాలని అన్నారు.పాఠశాల అభివృద్ధి పనులకు సంబంధించి నిధులు మంజూరైనప్పటికే 17 పనులు ఇంకా ఫీల్డ్ లెవల్ లో ప్రారంభం కాకపోవడానికి కారణాలను తెలుసుకొన్నారు. విద్యుత్ సరఫరా లేని 3పాఠశాలలకు విద్యుత్ కనెక్షన్లు, 2 పాఠశాలలకు త్రాగునీటి సరఫరా, 7 పాఠశాలలకు గర్ల్స్ టాయిలెట్స్, 76 బాయ్స్ టాయిలెట్స్ నిర్మాణ పనులు చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు.సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ , డిప్యూటీ సీఈఓ నాగ పద్మజ, జ్యోతిబాపూలే ఆర్‌సిఓ, బిసి సంక్షేమ అధికారిణి జి.జ్యోతి, మైనారిటీ సంక్షేమ అధికారి ముజాహిద్, డిటిడబ్ల్యుఓ విజయలక్ష్మి, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## యువి హెూటల్ మేనేజ్ మెంట్ సౌత్ క్యాంపస్ ప్రారంభించిన ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 3 (నినాదం):** నగరంలోని గంగాస్థాన్ పేస్ -1లోని యువి హెూటల్ మేనేజ్ మెంట్ సౌత్ క్యాంపస్ ను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. యువి హెూటల్ రాజకీయ నాయకులు మేనేజ్ మెంట్ నిర్వాహకులు సృజన్ కుమార్ మంచి ఆలోచన చేశారని గ్రామీణ స్థాయి యువతకు హెూటల్ మేనేజ్ మెంట్ ద్వారా విదేశాల్లో మంచి అవకాశాలు దక్కించుకోవచ్చన్నారు. హెూటల్ మేనేజ్ మెంట్ స్థాపించడం అభినందనీయమని అన్నారు. యువత చెడు మార్గాలకు పోకుండా డ్రగ్స్, గంజాయి, మద్యానికి దూరంగా ఉండి చదువు మీద దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను హెూటల్ మేనేజ్ మెంట్ కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరాల రత్నాకర్,




# అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ పథకాలు

**కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన కార్పొరేటర్ గజ్జల లక్ష్మీవెంకన్న**



**ఖమ్మం, నవంబర్ 3(నినాదం):** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా, అదేవిధంగా మీకు అండగా ఉంటామని కార్పొరేటర్ గజ్జల లక్ష్మి ఎంకన్న అన్నారు. ఆదివారం ఖమ్మం నగర పరిధిలో 28వ డివిజన్ కళ్యాణి లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫార్సుతో మంజూరైన సుమారు రూ.3:00 లక్షల పైన విలువైన కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారుల ప్రతి ఇంటి ఇంటికి తిరిగి పంపిణీ చేసారు. నిరుపేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ప్రభుత్వం పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ గారు పేర్కొన్నారు. కార్యక్రమంలో 28 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కలిమెల భద్రయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు అంకాల వీరభద్రం, మహమ్మద్ జహీర్ , పత్తికొండ శ్రీనివాసులు మహమ్మద్ ఖదిరుల్లా ఖాన్, సుంకర సతీష్ వర్మ , బాశెట్టి నాగేశ్వరరావు, గడుదుల వెంకటేష్, గంగరబోయిన రవి , అందె సాయి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాలి
**దొండపాటి రమేష్**



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 3 (నినాదం):** తుఫాన్ల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు తక్షణ పంట నష్ట పరిహారం అందించి, వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.సోమవారం ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డిని కలిసి రైతు సంఘం తరపున వినతిపత్రాన్ని అందజేశారు. దొడపాటి రమేష్ మాట్లాడుతూ ఈ సంవ త్సరం వర్షాలు, తుఫానుల ప్రభావంతో పెసర, పత్తి, వరి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. పండిన పెసర పంటను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వల్ల రైతులు దళారీలకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పత్తి పంటను సకాలంలో సీసీఐ కొనుగోలు చేయకపోవడం వల్ల దళారీలు లాభాలు పొందుతున్నారని ఆయన విమర్శించారు.సీడు, మొక్కజొన్న వంటి పంటలకు నకిలీ విత్తనాలు సరఫరా చేస్తున్న కంపెనీలు, ఏజెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, రైతులకు నాణ్య మైన విత్తనాలు అందేలా చూడాల ని ప్రభుత్వాలను కోరారు.

అలాగే పంటల బీమా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి, పంట నష్టపరిహారం బీమా ద్వారా రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని రమేష్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతుసంఘ నాయకులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రావు, రమేష్ ప్రసాద్,రవి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 15న ప్రత్యేక లోక్ అదాలత్...

**కేసులు రాజీ చేసుకోవాలనుకుంటే న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలి**
**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్**

**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 3:(నినాదం):** నవంబర్ 15న ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు, రాజీ చేసుకోవాలను కునే వారు దీనిని సద్వినియోగం చేసుకొని కోర్టు కేసుల నుంచి ఉపశమనం పొందాలని జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజ గోపాల్ అన్నారు. ఖమ్మం జిల్లా కోర్టులోని న్యాయ సేవ సదన్ లో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సోమ వారం పోలీసు, బ్యాంకర్లు, చిట్ ఫండ్ ప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ చైర్మన్ జి. రాజ గోపాల్ మాట్లాడుతూ లీగల్ సర్వీస్ అథారిటీ తరపున ప్రతి మూడు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాజీ చేసుకో వాలనుకునే క్రిమినల్, ఇతర కేసులకు లోక్ అదాలత్ ఒక వేదికగా నిలుస్తుందని అన్నారు.యాక్సిడెంట్, భార్యాభర్తల వివాదాలు, చెక్ బౌన్స్ వంటి వివిధ కేసులను లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవచ్చని అన్నారు. ప్రమాద కేసులు లోక్ అదాలత్ లో రాజీ చేసుకుంటే ఒకేసారి పరిహారం అందించడం జరుగు తుందని ఆయన తెలిపారు. లోక్ అదాలత్ లో పరిష్కారం చేసుకున్న కేసుల్లో మళ్ళీ ఉన్నత కోర్టులకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదని అన్నారు. లోక్ అదాలత్ పట్ల గ్రామీణ ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నవంబర్ 15న జిల్లాలోని అన్ని కోర్టులలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిం చడం జరుగుతుందని, ప్రజలు దీనిని వినియోగించుకుని కేసులు రాజీ చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మొదటి అదనపు జిల్లా జడ్జి ఉమ, న్యాయమూర్తులు, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి. వెంకటేశ్వర రావు, నామినేటెడ్ సభ్యులు న్యాయవాదులు శ్రీనివాసరావు, సంధ్యారాణి, పోలీస్, ఎక్సైజ్, బ్యాంక్ అధికారులు, న్యాయవాదులు, చిట్ ఫండ్, ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.






## వెంకట్రావు భౌతికకాయానికి
# నివాళులు



మధిర, నవంబర్ 3 (నినాదం): సోమవారం ఉదయం మధిర మున్సిపాలిటీ పరిధిలోని దిడుగుమాడు గ్రామ వాస్తవ్యులు యన్నం కోటేశ్వరరావు తండ్రి యన్నం వెంకట్రావు మరణించినందున వారి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించిన ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజ్. వారితో పాటుగా ఈ కార్యక్రమంలో మధిర మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ యన్నం శెట్టి వెంకట అప్పారావు, ఆళ్ల నాగబాబు, వీరం శెట్టి సీతారామయ్య, లంకెమల్ల నాగేశ్వరరావు, నాగులవంచ రామారావు, చీరాల రాంబాబు, షేక్ సైదా తదితరులు పాల్గొని నివాళులర్పించినారు.


**డివిజన్ ప్రజల సహకారంతోనే**
## పారిశుద్ధ్య పనుల నిర్వహణ





**ఖమ్మం, నవంబర్03(నినాదం):** డివిజన్ ప్రజల సహకారంతోనే పవిత్ర పనులు నిర్వహించడం సాధ్యం అవుతుందని 19డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ అన్నారు. ఆదివారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 19 డివిజన్లో అస్తవ్యస్తంగా ఉన్న పారిశుద్ధ పనులను పరిశీలించి సిబ్బందితో తొలగించారు. అదేవిధంగా దగ్గర ఉండి డివిజన్‌లో సైడ్ డ్రైనేజీ పక్కన మట్టి కుప్పలాగా ఏర్పడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మున్సిపాలిటీ సిబ్బంది సాయంతో మట్టి కుప్పని శుభ్రం చేయించడం జరిగినది. డివిజన్‌లో కుక్కల బెడద ఎక్కువగా ఉందని తెలుసుకొని కుక్కలు పట్టుకునే వాళ్ళని పిలిపించి కార్పొరేటర్ దగ్గరుండి డివిజన్‌లో పలుచోట్ల కుక్కలను పట్టించడం జరిగినది. కార్యక్రమంలో పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరకోటి భాస్కర్, విజయలక్ష్మి,కన్నెబోయిన ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసంలో అయ్యప్పలకు అన్నదానం సంతృప్తి కలిగింది

**పీఠం స్వాములు రమేష్**








**ఖమ్మం, నవంబర్ 3(నినాదం):** కార్తీక మాసంలో అయ్యప్పలకు అన్నదాన కార్యక్రమంలో మేము సైతం భాగస్వామ్యం అయినందుకు మాకు సంతృప్తి కలిగిందని గురుస్వామి ఉయ్యూరి రమేష్,పీఠం స్వాములు అన్నారు.
4వ డివిజన్ లో వెలసి ఉన్న స్వయంభు శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కమిటి ఆధ్వర్యంలో గత నెల 8 నుండి నవంబర్ 17 వరకు మాల ధరించిన అయ్యప్పలకు నిత్య అన్నధానం,ప్రతి శనివారం దేవస్థానానికి విచ్చేస్తున్న భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన విషయము విధితమే. సోమవారం ఉయ్యూరి రమేష్ గురుస్వామి వారి పీఠం స్వాముల సహకారంతో సుమారు 600 మంది అయ్యప్పలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆలయ కమిటీ వారు అయ్యప్ప స్వామి మీద భక్తితో, సహనంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించడం అందులో కార్తీక మాసం రెండో సోమవారంలో జి అన్నదాన కార్యక్రమంలో మేము భాగస్వామి కావడం మా మనసుకు సంతృప్తి కలిగిందని అన్నారు. కార్యక్రమంలో పీఠం సభ్యులు బోడపట్ల ఉపేందర్, బొగ్గరపు మల్లేశ్వరరావు, కుదరపు సూరిబాబు, ముత్యాల గోవర్ధన్, వీర్ల రాజా, పోరాళ్ల నరసింహారావు, రవి, భాగ్యరాజు, రామకృష్ణ, సుధాకర్ పాల్గొన్నారు.

# అభివృద్ధిపై ప్రశ్నిస్తే దాడులకు దిగుతారా?

**కాంగ్రెస్ నాయకులపై విరుచుకపడ్డ బిఆర్ఎస్ మండల నాయకులు**



గుండాల, నవంబర్ 3 (నినాదం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అధ్వాన పరిస్థితులపై ప్రశ్నిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు గూండాలుగా వ్యవహరించి భౌతికదాడులకు దిగటం ఎంతవరకు సరైనదని గుండాల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తెల్లం భాస్కర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు రేగ కాంతారావు డిజిటల్ మీడియా ద్వారా రహదారుల పరిస్థితి పై ప్రశ్నిస్తే భౌతిక దాడులకు దిగుతూ మణుగూరు పార్టీ కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్టీ గుండాలు దాడి చేసి కాలబెట్టడం ఎంతవరకు సరైంది అని అన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేక అడిగే వారి పైన వారి పార్టీ కార్యాలయాల పైన దాడులకు దిగితే పార్టీ నాయకులు కార్యకర్తలు భయపడతారు అనుకోవడం వారి అవివేకమని అన్నారు. అభివృద్ధి చేతకాక అడిగే వారిపై దాడులు చేయడమే మీ సంస్కృతి ఇదే మీ ప్రజా పాలన అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయకలేక ప్రజలను మభ్య పెట్టేందుకు కొత్త రకం నాటకం తెరలేపిందని అన్నారు . ఈ దారిలో పాల్గొన్న కాంగ్రెస్ గుండాలపై చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పై దృష్టి సారించి ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని లేని పక్షంలో మరింతగా కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా ముందుకు కదులుతాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు భౌతిక దాడులకు దిగటం మానుకోవాలని లేని పక్షంలో చట్టపరంగా వెళ్లి వారికి శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి టి రాము, యువజన విభాగమ అధ్యక్షుడు సయ్యద్ అజ్జు,బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం రమేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు రాములు,పార్టీ నాయకులు గడ్డం వీరన్న, కటికం నాగేశ్వరరావు, జాడి ప్రభాకర్, గోగ్గల రాంబాబు,పొంబోయిన సుధాకర్, బొమ్మెర్ల శ్రీను, బొమ్మెర్ల పద్మారావు, బొమ్మెర సతీష్, గంగాధరి ప్రమోద్, జనగం లాలయ్య, భూక్య శ్రీను, ఆగయ్య, గంగాధరి నాగన్న, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెట్టుబడులు తేవడం.. ఉపాధి కల్పించడం

# ప్రభుత్వం ముందున్న ప్రధాన లక్ష్యం ఇదే

**ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పెట్టుబడుల వెల్లువ**

**ఎపిని ఉమ్మడిగా అభివృద్ధి చేసుకునే పరిస్థితి రావాలి**

**ఎన్నికలప్పుడే రాజకీయాలు మాట్లాడుకోవాలి**

**విశాఖ సిఐఐ సదస్సుపై నారా లోకేశ్ వివరణ**



**అమరావతి, నవంబరు 3 (నినాదం):** పెట్టుబడులు తేవడం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే తమ ముందున్న లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. విశాఖలో ఈ నెల సిఐఐ సదస్సు నిర్వహణ ముఖ్య ఉద్దేశ్యం కూడా ఎపికి పెట్టుబడులేనని అన్నారు. యువతకు ఉపాధి కల్పించడ మే తమ ప్రభుత్వ లక్ష్యమని నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. ఈ 16 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. సోమవారం ఉండవల్లిలో మంత్రి నారా లోకేశ్ విలేకర్లతో మాట్లాడుతూ.. ఆర్సెల్లార్ మిట్టల్ రూ. 1.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతుందని వివరించారు. అన్ని రంగాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దూసుకుపోతుందని స్పష్టం చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణెలి తమ ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో విజన్ ఉన్న నాయకత్వం ఉందని చెప్పారు. విలేకర్ల సమావేశంలో మంత్రులు కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవికుమార్ కూడా పాల్గొన్నారు. విశాఖపట్నం వేదికగా నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు 300 మంది పారిశ్రామికవేత్తలు తరలి రానున్నారన్నారు. ఈ సదస్సులో 410 ఒప్పందాలపై సంతకాలు చేయబోతున్నట్లు మంత్రి నారా లోకేశ్ వివరించారు. ఈ భాగస్వామ్య సదస్సుకు కేవలం కంపెనీలను ఆహ్వానించడమే కాదని.. అక్కడ ఎకో సిస్టం క్రియేట్ చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. ఏపీకి నవంబర్ మాసంలో పలు ప్రాజెక్టులు రాబోతున్నా యని చెప్పారు. ప్రోత్సాహకాల అంశంలో ఏపీతో పొరుగు రాష్ట్రాలు పోటీ పడవచ్చునని పేర్కొన్నారు. దేశ ఎఫ్‌డిఐ చరిత్రలో అతిపెద్ద పెట్టుబడి గూగుల్ పెట్టబోతుందని ఆయన వివరించారు. స్వదేశీ పెట్టుబడుల సాధనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని గుర్తు చేశారు. నెల్లూరులో బీపీసీఎల్ సంస్థ రూ. లక్ష కోట్ల పెట్టుబడి పెడుతుందన్నారు. యువతకు ఉపాధి కల్పిస్తే అన్ని సమస్యలూ పరిష్కారమవుతాయని లోకేశ్ అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చామని, అందుకోసం పోటీపడి పని చేస్తున్నామని చెప్పారు. గత 16 నెలల్లో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకొచ్చాయన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వల్ల ఏపీకి పెట్టుబడుల వెల్లువ సాధ్యమవుతోందని చెప్పారు. అనకాపల్లిలో అర్సెల్లార్ మిత్తల్ రూ. 1.5 లక్షల కోట్లు, విశాఖలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టబోతున్నట్లు చెప్పారు. దేశ ఎఫ్‌డిఐ చరిత్రలో అతిపెద్ద పెట్టుబడి గూగుల్ పెట్టబోతోంది. నెల్లూరులో బీపీసీఎల్ రూ.లక్ష కోట్ల పెట్టుబడులు పెడుతోంది. ఎన్టీపీసీ రూ.1.60 లక్షల కోట్లు పెట్టుబడులు పెడుతోంది. స్వదేశీ పెట్టుబడుల సాధనలో ఏపీ ప్రథమ స్థానంలో ఉంది. పెట్టుబడుల ఆకర్షణకు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తీసుకొచ్చాం. పోటీపడి పెట్టుబడులు సాధిస్తున్నాం. అనుభవం, సమర్థ నాయకత్వం ఉన్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. అర్సెల్లార్ మిత్తల్ పెట్టుబడుల కోసం ప్రధాని మోదీని చంద్రబాబు 2 సార్లు కలిశారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో నిర్వహించబోయే సీఐఐ సమ్మిట్‌కు పలువురు కేంద్ర మంత్రులు, పారిశ్రామిక వేత్తలు వస్తున్నారు. 45 దేశాల నుంచి 300 మంది పారిశ్రామిక వేత్తలు వస్తున్నారు. 410కి పైగా ఒప్పందాలు జరగనున్నాయి. ఇన్వెస్టర్లు, ప్రభుత్వం, ప్రజలు కలిస్తేనే.. ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టగలం. 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో ఆగిపోవట్లేదు.. ఇంకా సాధించాలని నారా లోకేశ్ అన్నారు. కులం, మతం పేరిట వైకాపా విద్వేషాలు రెచ్చగొడుతోంది. గూగుల్ పెట్టుబడులపై వైకాపా నేతలు దుష్ప్రచారం చేశారు. విశాఖలో చెట్లు పెరగవని అక్కడి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. పెట్టుబడులకు వైకాపా నేతలు సిఫార్సు చేసినా అంగీకరిస్తాం. రాష్ట్రాభివృద్ధి కోసం ముందుకొస్తే.. కలిసికట్టుగా ముందుకెళ్దాం. ఎన్నికలొచ్చినప్పుడే రాజకీయాలు.. ఆ తర్వాత రాష్ట్రాభివృద్ధే మన ధ్యేయం కావాల లోకేశ్ అన్నారు. ఈనెల 14, 15 తేదీల్లో విశాఖపట్నం వేదికగా సీఐఐ భాగస్వామ్య సదస్సును చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ సదస్సుకు వివిధ దేశాల నుంచి పలు కంపెనీ ప్రతినిధులు, వివిధ సంస్థల సీఈవోలతోపాటు ఉన్నతాధికారుల బృందాలు భారీగా తరలిరానున్నాయి. అందుకు తగిన ఏర్పాట్లను ఇప్పటికే ప్రభుత్వం చేపట్టింది. ఈ భాగస్వామ్య సదస్సు విజయవంతం చేసేందుకు ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయంతో ముందుకు వెళ్తుంది. రోవైపు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేశ్, పి. నారాయణ వేర్వేరుగా వివిధ దేశాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా దేశాల ఉన్నతాధికారులు, వివిధ సంస్థల సీఈవోలతో వరుసగా సమావేశాలు నిర్వహించారు. ఆ క్రమంలో ఏపీ రాజధాని అమరావతితోపాటు రాష్ట్రాభివృద్ధి కోసం తమ ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వారికి సోదాహరణగా వివరించారు. అలాగే నవంబర్‌లో నిర్వహించే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని వారిని కోరారు. ఈ నేపథ్యంలో ఈ సదస్సుకు భారీగా పలు దేశాల ప్రతినిధులు తరలి రానున్నారు.

## జోగి బ్రదర్స్ నెల్లూరు జైలుకు తరలింపు

**భారీబందోబస్తు మధ్య తరలించిన పోలీసులు**



**అమరావతి,నవంబర్3 (నినాదం):** కల్తీ మద్యం కేసులో అరెస్ట్ అయిన మాజీ మంత్రి జోగి రమేశ్, ఆయన బ్రదర్ రామును నెల్లూరు సెంట్రల్ జైలుకు పోలీసులు సోమవారం తరలించారు. తెల్లవారుజామున న్యాయాధికారి రిమాండ్ విధించిన అనంతరం జోగి రమేశ్ ఆయన సోదరుడు రామును విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. అయితే, కోర్టు ఆదేశాల మేరకు జోగి సోదరులని మధ్యాహ్నం నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. ప్రత్యేక ఎస్కార్ట్‌తో జోగి బ్రదర్స్‌ను పోలీసులు నెల్లూరు సెంట్రల్ జైలుకు తరలించారు. తామే నకిలీ మద్యం వ్యవహారాన్ని వెలికి తీయించామని.. మేం లేకపోతే కూటమి ప్రభుత్వం నీరుగార్చేది అంటూ ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం యూనిట్, సీసాలను స్వాధీనం చేసుకున్న సమయంలో మాజీ మంత్రి జోగి రమేష్ అక్కడకు వచ్చి నానా యాగీ చేశారు. చివరకు ఆయన పాత్ర బయట పడడంతో ఆదివారం అరెస్టయ్యారు. గత నెల 6న ఇబ్రహీంపట్నంలోని జనార్దనరావుకు చెందిన పాత ఏఎన్ఆర్ బార్‌లో ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు చేసి నకిలీ మద్యం తయారీ గుట్టురట్టు చేశారు. ఆ సమయంలో జోగి.. తన అనుచరులను వెంటబెట్టుకుని అక్కడకు వచ్చారు. నానా హడావుడి చేశారు. నకిలీ మద్యం డంపు వెలుగులోకి వచ్చేందుకు తామే కారణమని చెప్పుకొచ్చారు. ఈ వ్యవహారంలో తనకున్న లింకులను దాచి పక్కదారి పట్టించేందుకు ప్రయత్నించారు. పెద్దఎత్తున ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. నారా వారి సారా అంటూ చలోక్తులు విసిరారు. ప్రభుత్వమే నకిలీ మద్యం తయారు చేయిస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రధాన నిందితుడు జనార్దన్‌రావు లొంగుబాటుతో జోగి రమేష్ వ్యవహారమంతా బయటకు వచ్చింది. మద్యం తయారీ ముడిసరకు లను స్వాధీనం చేసుకునే సమయం లోనూ ఎక్సైజ్ పోలీసుల విధులకు జోగి రమేష్ ఆటంకం కలిగించారు. చివరకు పోలీస్‌స్టేషన్‌లో కేసు కూడా నమోదైంది.

## తప్పుడు స్టేట్‌మెంట్లు తీసుకుని జోగి అరెస్ట్

**అమరావతి,నవంబర్3 (నినాదం):** వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ ప్రతాపరెడ్డిని సెప్టెంబరు 24వ తేదీన పోలీసులు అరెస్టు చేశారని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ జైలులోనే ఉన్నారు.. చంద్రబాబుపై ఇన్ స్టాలో పొలిటికల్ కామెంట్ పెట్టిన వ్యక్తికి ప్రతాపరెడ్డికి సంబంధం ఉందని అరెస్టు చేశారు.. చంద్రబాబు రైతులను బెదిరిస్తున్నారని ఇన్ స్టాలో ఎవరో పెట్టారు.. 41 రోజులుగా జైలులో ఉంచారు.. సోషల్ మీడియాలో రాజకీయ విమర్శలు చేస్తే అరెస్టు చేస్తారా అని ప్రశ్నించారు. ఇప్పటికి రెండు సార్లు పోలీసులు ప్రతాపరెడ్డిని కస్టడీలోకి తీసుకుని విచారించారు.. అమ్మాయిల నగ్న వీడియోలతో డబ్బులు సంపాదిస్తున్నట్లు, వైసీపీ నుంచి డబ్బులు వస్తున్నాయని ఒప్పుకోవాలని పోలీసులు ఒత్తిడి చేశారని అంబటి రాంబాబు పేర్కొన్నారు. ఇక, అడ్వకేట్ ఉండడం వల్ల అది సాధ్యపడలేదని మాజీ మంత్రి అంబటి తెలిపారు. జోగి రమేష్‌ను కూడా ఇలాగే తప్పుడు స్టేట్మెంట్లు తీసుకుని అరెస్టు చేశారు.. చిన్న చిన్న కేసులు పెట్టి వేధిస్తున్నారు.. తుఫాన్ వల్ల పంట దెబ్బతిందని చెబితే నష్టపరిహారం ఇవ్వమని బెదిరిస్తున్నారు.. మా వద్ద ఆధారాలు ఉన్నాయి.. తప్పుడు విచారణలను పోలీసులు మానుకోవాలి.. జోగి రమేష్ పై చంద్రబాబు, లోకేష్ కు కక్ష ఉంది.. ఏదో ఒక కేసు పెట్టి అరెస్టు చేయించాలని ప్రయత్నించారు..

## జోగి దంపతులను కస్టడీకి ఇవ్వండి

**అమరావతి,నవంబరు3 (నినాదం):** నకిలీ మద్యం కేసులో అరెస్టయిన మాజీ మంత్రి, వైకాపా నేత జోగి రమేశ్‌ను తమ కస్టడీకి ఇవ్వాలని కోరుతూ ఏపీ ఎక్సైజ్‌శాఖ పిటిషన్ దాఖలు చేసింది. జోగి రమేశ్‌తోపాటు ఆయన సోదరుడు రామును 10 రోజుల కస్టడీకి ఇవ్వాలని కోరింది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఇదే కేసులో అద్దేపల్లి సోదరులను ఎక్సైజ్ శాఖ రెండోసారి కస్టడీకి కోరింది. ఈ పిటిషన్‌పై విచారణ ఈ నెల 6కి వాయిదా పడింది. నకిలీ మద్యం కేసులో అరెస్టయిన మాజీ మంత్రి, వైకాపా నేత జోగి రమేశ్, ఆయన సోదరుడు రాముకు న్యాయస్థానం ఈ నెల 13 వరకు రిమాండ్ విధించిన నేపథ్యంలో వారిద్దర్నీ విజయవాడ జైలు నుంచి నెల్లూరు జైలుకు తరలించిన సంగతి తెలిసిందే. ఆదివారం ఉదయం ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో జోగి రమేశ్‌ను అరెస్టు చేసిన సిట్ అధికారులు.. తూర్పు ఎక్సైజ్‌శాఖ కార్యాలయంలో సుమారు 12 గంటలపాటు విచారించారు. ఆయనతోపాటు ఆయన సోదరుడు రాముని వేర్వేరుగా, కలిపి ప్రశ్నించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు జనార్దనరావుతో సంబంధాలపై ఆరా తీశారు. వైద్య పరీక్షల అనంతరం ఎక్సైజ్‌శాఖ అధికారులు, పోలీసులు ఆయన్ను న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టారు. అర్ధరాత్రి దాటిన తర్వాత వాదనలు ప్రారంభమయ్యాయి. న్యాయమూర్తి తెల్లవారుజామున 5 గంటలకు రిమాండ్ విధిస్తూ తీర్పు వెలువరించారు.

## పంచారామాల్లో భక్తుల రద్దీ



**విజయవాడ,నవంబర్ 3(నినాదం):** కార్తిక సోమవారం సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని పలు శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువజామునుంచే ఆలయాలకు భక్తులు బారులు తీరారు. పంచారామాలకు భారీగా భక్తులు తరలి వచ్చారు. విజయవాడ దుర్గా ఘాట్ వద్ద భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. భక్తిశ్రద్ధలతో ప్రమిదలు వెలిగించి, అభిషేకాలు నిర్వహించారు. దీంతో అంతటా ఆధ్యాత్మిక శోభ నెలకొంది. ఖమ్మం జిల్లా కూసుమంచిలో ఆలయాలకు పోటె త్తారు. తూర్పుగోదావరి జిల్లా సామర్లకోటలో.. పంచారామాల్లో భక్తులు భారీగా తరలివచ్చారు. అలంపూర్ ఆలయాల్లో..జోగులాంబ ఆలయంలో భక్తులు శివుడి అభిషేకంలో పాల్గొన్నారు. కరీంనగర్ జిల్లా మెట్‌పల్లి, కామారెడ్డి జిల్లా బీర్కూర్, ఎన్టీఆర్ జిల్లా నందిగామలో.ఏలూరు జిల్లా పోలవరం మండలం పట్టిసీమ వద్ద అఖండ గోదావరి మధ్యలో ఉన్న భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి ఆలయంలో.. బాపట్ల జిల్లా చినగం జాంలో..పల్నాడు జిల్లాలో అమరేశ్వర ఆలయానికి భారీగా తరలి వచ్చిన పంచారామాల భక్తులు అభిషేకాలు నిర్వహించారు. యాగంటి ఉమామహేశ్వర స్వామి ఆలయంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దంపతులు పూజలు చేసారు.

# వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగం

**ఇష్టానుసారంగా అరెస్టులతో బెదరింపులు**

**ఆరగ్నైజింగ్ క్రైమ్‌కు పాల్పడుతున్న పెద్దలు**

**పాలన పక్కన పెట్టిచన చంద్రబాబు**

**జోగి రమేశ్ అరెస్ట్‌తో పరాకాష్టకు చేరింది**

**మండిపడ్డ వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి**



**అమరావతి, నవంబర్ 3 (నినాదం):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వానికి అర్థమే మారిపోయిందని వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు.. రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని, కక్షసాధింపు ధోరణిలో ప్రభుత్వం నడుస్తోందని మండిపడ్డారు. ప్రజల ఆకాంక్షల మేరకు ఏ ప్రభుత్వాలు అయినా పనిచేస్తాయి.. మానిఫెస్టోలు అమలు చేయటంతో పాటు వ్యవస్థలకు అనుగుణంగా పనిచేయాలి.. కానీ, కూటమి ప్రభుత్వం మాత్రం వ్యవస్థలను గాలికి వదిలేసింది.. ప్రభుత్వమే నేరస్వభావం కలిగి ప్రత్యర్థి పార్టీల నేతలను టార్గెట్ చేస్తుందని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఇలాంటి పరిస్థితులు లేవు.. ప్రభుత్వం లోని పెద్దలే ఆర్గనైజ్డ్ క్రైమ్ కు పాల్పడుతున్నారు.. శాంతిభద్రతల పరిరక్షణ విషయం డొల్లగా మారిపోయింది.. చంద్రబాబు పొలిటికల్ గవర్నెన్స్ వికృత రూపంలోకి వెళ్ళిపోయింది.. మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ తో వీరి వికృత చేష్టలు పీక్ స్టేజ్ కు వెళ్లాయి.. అసలు ఈ ప్రభుత్వంలో ఏం జరుగుతుందని చూపించిన వ్యక్తిపై కేసులు పెట్టారు అంటూ మండిపడ్డారు.. నకిలీ మద్యం తయారు చేసి అమ్మే బ్యాచ్ ని పట్టుకున్నారు.. ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర తర్వాత కూడా మా నేతలపై నెపాన్ని వేయటం శోచనీయం అన్నారు సజ్జల.. టీడీపీ నేత జయచంద్రారెడ్డి ప్రత్యక్ష ప్రమేయంపై సాక్ష్యాధారాలు ఉన్నాయి.. టీడీపీ వాళ్ల పాత్ర క్లియర్ గా కనిపిస్తున్నా తిరిగి వైసీపీ నేతలపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మాపై అనేక ఆధార రహిత ఆరోపణలు చేశారు.. సోషల్ మీడియా యాక్టివిస్టులపై కేసులు పెట్టారు.. లడ్డూ కల్తీ అంటూ దాన్ని వివాదం చేశారు.. టీడీపీ గ్రూపుల్లో గొడవలతో జంట హత్యలు జరిగినా మా పార్టీ నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులపై కేసులు పెట్టారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.. సోషల్ మీడియా కేసులో గంజాయి పెట్టి అక్రమ అరెస్టులు చేయటంతో హైకోర్టు కూడా మొట్టికాయలు వేసిందన్నారు సజ్జల.. తుని మైనర్ బాలికపై టీడీపీ నేత అత్యాచారానికి పాల్పడ్డ ఘటనలో నిందితుడు ఆత్మహత్యకు పాల్పడ్డారు అన్నారు.. ఆ కేసుతో సంబంధం లేకపోయినా వైసీపీ కార్యకర్తలను స్టేషన్ కి పిలిచి ఇబ్బందులు పెడుతున్నారు.. తప్పు జరిగిన చోట యాక్షన్ తీసుకోకుండా సంబంధం లేని చోట మా పార్టీ నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారు.. నకిలీ మద్యం తయారు చేసింది టీడీపీ నేతలు అని అన్నీ ఆధారాలు ఉన్నాయి.. అయినా అసంబద్ధంగా జోగి రమేష్ ను అరెస్ట్ చేశారు.. కేసు కోర్టుల్లో నిలిచినా.. లేకపోయినా కొన్నాళ్లు వైసీపీ వాళ్లను జైళ్లలో పెట్టొచ్చని ఆరాట పడుతున్నారు. జయచంద్రారెడ్డి గత ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేశారని అందరికీ తెలుసు.. ఆయన మనుషులే నకిలీ మద్యం ఫ్యాక్టరీలు నడిపి వాళ్ల షాపుల్లోనే అమ్మకాలు జరిగాయని ఆధారాలు ఉన్నాయి.. జయచంద్రారెడ్డి, జనార్ధన్ ఇద్దరికీ ఆఫ్రికాలో వ్యాపారాలు ఉన్నాయి.. ఎలక్షన్ అఫిడవిట్ లో కూడా జయచంద్రారెడ్డి తనకు ఆఫ్రికాలో వ్యాపారాలు ఉన్నాయని స్పష్టంగా ఇచ్చారని తెలిపారు.. రాష్ట్రంలో మద్యం విచ్చలవిడిగా ఉందని చంద్రబాబు ఒప్పుకున్నారు.. కట్టుదిట్టం చేస్తామని చెప్పారే కాని పట్టించుకోలేదన్నారు సజ్జల రామకృష్ణారెడ్డి.. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం మద్యం షాపులు పొందిన టీడీపీ వ్యక్తుల చేతుల్లోకి వెళ్తుంది.. జోగి రమేష్ అరెస్ట్ వ్యవహారం అసలు నియంతల పాలనలో కూడా ఉండదు అన్నారు. రాష్ట్రంలో లోకేష్ రెడ్ బుక్ పాలనలో వ్యవస్థలు నీరుగారిపోతున్నాయి.. తమ స్వప్రయోజనాల కోసం ప్రత్యర్థుల గొంతుక వినిపించకూడదు అని ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు.. గతంలో లేని విధంగా లోకేష్ నేతృత్వంలో విధ్వంసపాలన జరుగుతుంది.. కేవలం వాంగ్మూలాల ఆధారంగా తమకు ఇష్టం వచ్చినవారిని ఇష్టం వచ్చినన్ని రోజులు జైళ్లో ఉంచుతున్నారు.. ఒక్కొక్క ఇష్యూను డైవర్ట్ చేయటానికి ఒక్కొక్క వైసీపీ నేతను టా÷-గ్గ÷ట్ చేసి అరెస్టులు చేశారు.. ఎవరి మీద కోపం ఉంటే వాళ్ల అరెస్టులు కొనసాగుతున్నాయి.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కక్ష్య సాధింపు నారా వారి కొత్త చట్టంలా మారింది.. జోగి రమేష్ ఇంట్లో పెన్ డ్రైవ్ లు, హార్డ్ డిస్క్ లు దొరికాయని చెప్తున్నారు.. చట్టాన్ని పూర్తిగా మిస్ యూజ్ చేస్తున్నారు.. నేరం చేయకున్నా శిక్షకు గురవుతున్నారు.. ఇంత జరుగుతున్నా రాష్ట్రంలో నకిలీ మద్యం నడుస్తూనే ఉందని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.

## కార్తీకమాసంలో ఆలయాలకు భక్తుల రద్దీ

**కార్తీక పౌర్ణమితో పెరగనున్న భక్తుల తాకిడి**

**తగు జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటి సిఎం సూచన**

**కాకినాడ జిల్లా పరిధిలో ఆలయాలపై సూచనలు**



**అమరావతి,నవంబరు3 (నినాదం):** పవిత్రమైన కార్తిక మాసం సందర్భంగా ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ పెరిగిన నేపథ్యంలో కాకినాడ జిల్లా పరిధిలోని ప్రముఖ క్షేత్రాల్లో భక్తుల భద్రత, సౌకర్యాల కల్పనపై యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. ఇటీవలి శ్రీకాకుళం ఘటన నేపథ్యంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయా ఆలయాల్లో రద్దీకి అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. క్యూ లైన్ల నిర్వహణ, పారిశుద్ధ్య నిర్వహణ, భద్రతాపరమైన అంశాలపై అధికారులు సమన్వయంతో తగిన చర్యలు చేపట్టాలన్నారు. భక్తులకు ఎక్కడా అసౌకర్యం తలెత్తకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీతోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులకు పుణ్య క్షేత్రాలు, దేవాలయాల్లో ఏర్పాట్లపై పవన్ దిశానిర్దేశం చేశారు. కాశీబుగ్గలో తొక్కిసలాట ఘటన నేపథ్యంలో దేవాదాయ శాఖ ఆలయాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రసిద్ధ క్షేత్రాలతోపాటు ప్రైవేట్ వ్యక్తులు, సంస్థల నిర్వహణలో ఎన్ని ఆలయాలు ఉన్నాయో దేవాదాయ శాఖ అధికారులు నివేదిక సిద్ధం చేసి జిల్లా కలెక్టర్, ఎస్పీలకు తక్షణమే అందజేయాలని అన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ ప్రాంగణంలో క్యూలైన్ల నిర్వహణ ఉండాలి. క్యూ లైన్లపైనా, ఆలయ పరిసరాల్లో సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల రద్దీకి తగిన విధంగా తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం, చెత్త పేరుకుపోకుండా పారిశుద్ధ్య నిర్వహణను స్థానిక సంస్థల యంత్రాంగం చేపట్టాలన్నారు. భక్తుల రద్దీని బట్టి ఏపీఎస్ ఆర్టీసీ సంస్థ బస్సులు నడపాలి. రద్దీ సమయాల్లో ఆయా క్షేత్రాల మీదుగా వెళ్లే జాతీయ రహదారులపై వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరిస్తూ ప్రమాదాలకు తావులేకుండా తగిన చర్యలు తీసుకోవాలి. రద్దీ ఎక్కువగా ఉండే రోజుల్లో ఆలయాల వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. కాకినాడ జిల్లా పరిధిలో ప్రముఖ క్షేత్రాలైన సామర్లకోట కుమార భీమేశ్వరస్వామి ఆలయం, పిఠాపురం శ్రీ పాద గయ, అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి ఆలయాలతోపాటు పలు ప్రధాన ఆలయాల్లో కార్తిక మాసంలో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఆయా ఆలయాల్లోనూ భక్తుల రద్దీ విషయమై పర్యవేక్షణ చేయాలి. ఈ నెల 5న కార్తిక పౌర్ణమి ఉన్నందున ఆ రోజు, ఆ మరుసటి రోజు ఉండే రద్దీని అంచనా వేసుకోవాలన్నారు. మరీ ముఖ్యంగా శని, ఆది, సోమవారాల్లో భక్తుల సంఖ్య భక్తుల సంఖ్య ఊహించని విధంగా పెరుగుతోంది. ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా దేవాదాయ, పోలీసు, పంచాయతీరాజ్, మున్సిపల్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలి.

## విద్యార్థినులపై ప్రొఫెసర్ వేధింపులు

**తిరుపతి, నవంబరు 3 (నినాదం):** శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో విద్యార్థినులపై ప్రొఫెసర్ వేధింపుల ఘటన కలకలం రేపింది. ఈ ఘటనపై రాజీ వ్యవహారాలు సాగడంతో విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో కొంత ఉద్రిక్తత నెలకొంది. సైకాలజీ విభాగానికి చెందిన ప్రొఫెసర్ విశ్వనాథ రెడ్డి విద్యార్థినుల్ని వేధిస్తున్నారని, సీనియర్ విద్యార్థులతో ర్యాగింగ్ చేయిస్తున్నట్లు నలుగురు విద్యార్థినులు రిజిస్ట్రార్ భూపతి నాయుడుకు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని గుట్టుచప్పుడు కాకుండా పరిష్కరించేందుకు మహిళా హాస్టల్ వార్డెన్లను పిలిపించి రాజీ ప్రయత్నం చేస్తున్నట్లు ప్రచారం జరగడంతో



విద్యార్థి సంఘాల నేతలు రిజిస్ట్రార్ కార్యాలయానికి చేరుకొని ఆందోళనకు దిగారు. రెక్టార్ అప్పారావు బాధిత విద్యార్థినుల్ని తన ఛాంబర్‌కు పిలిపించి ప్రొఫెసర్ విశ్వనాథ రెడ్డితో రాజీ చేయించేందుకు ప్రయత్నించారన్న సమాచారం పై విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెక్టార్ ఛాంబర్ తలుపులు పగులగొట్టి లోపలికి దూసుకెళ్లారు. అనంతరం రిజిస్ట్రార్, రెక్టార్‌లు విద్యార్థి సంఘాల నేతలతో సమావేశమై చర్చించారు. సీనియర్ విద్యార్థులను సస్పెండ్ చేస్తూ తక్షణ చర్యలు చేపట్టారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య నరసింగరావు దిల్లీలో ఉన్నందున రిజిస్ట్రార్ ఆయనతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రొఫెసర్‌పై విచారణ కమిటీ ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ఘటనపై ఎస్పీకి సైతం ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. వీసీ బుధవారం తిరిగి వచ్చిన తర్వాత కమిటీ ఏర్పాటు చేసి ప్రొఫెసర్ విశ్వనాథ రెడ్డిని సస్పెండ్ చేస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థి సంఘాలు ఆందోళనను విరమించాయి. ఈ ఆందోళన సమయంలో పోలీసులతో జరిగిన తోపులాటలో పలువురు విద్యార్థి నేతలు గాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూఐ, ఎన్ఎల్ఎస్ఏ, జీఎస్ఎస్, జేబీఎస్ఎఫ్ నాయకులు రవి, అక్బర్, అశోక్, వినోద్, చలపతి, జెన్నె మల్లికార్జున, సుందర్ రాజు, శివశంకర్ నాయక్, తిరుమలేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్‌ఎంఈల అభివృద్ధిపై ఫోకస్

**అమరావతి,నవంబరు3 (నినాదం):** ఎంఎస్‌ఎంఈల అభివృద్ధిపై ఫోకస్ పెట్టింది ఏపీ ప్రభుత్వం.. మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేయనుంది.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో అభివృద్ధి చేస్తున్న ఎంఎస్‌ఎంఈ పార్కులలో మౌలిక వసతుల కల్పన త్వరితగతిన చేపట్టాలని, వీలైనంత త్వరగా నీరు, రోడ్లు, విద్యుత్ తదితర మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. సచివాలయంలోని 5వ బ్లాక్ లో ఎంఎస్ఎంఈ, ఏపీఐఐసీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రి? ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానాల ద్వారా ఎంఎస్‌ఎంఈల అభివృద్ధిని వేగవంతం చేయాలని, ఇందుకు తగిన కార్యాచరణ, స్పష్టమైన భవిష్యత్తు ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఇక, నూతన పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించే విధంగా అధికారుల పని తీరు ఉండాలని, ప్రభుత్వం అందిస్తున్న పారిశ్రామిక ప్రోత్సాహకాలను సమర్థవంతంగా నూతన పారిశ్రామిక వేత్తలు వినియోగించుకునే విధంగా ఎప్పటికప్పుడు పని చేయాలని, వారికి అవసరమైన చట్టపరమైన అనుమతులను జారీ చేసే విషయంలో జాప్యం చేయరాదని మంత్రి సూచించారు. నూతన పారిశ్రామిక వాడల్లో నిర్మించిన తలపెట్టిన భవనాలు, ఇతర మౌలిక వసతులపై ఈ సమీక్షా సమావేశంలో దిశా నిర్దేశర చేసారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలు, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు, అందిస్తున్న ప్రోత్సాహకాలకు అనుగుణంగా మన పారిశ్రామిక విధానం ఉండాలని, ఇందుకోసం అవసరమైన మార్పులు చేర్పులతో వ్యాపార అనుకూల వాతావరణాన్ని సృష్టించాలని మంత్రి కొండపల్లి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్, ఎంఎస్ఎంఈ అభివృద్ధి సంస్థ సీఈఓ విశ్వ మనోహరన్, ఏపీఐఐసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లండన్ పర్యటనలో సిఎం చంద్రబాబు బిజీ

**పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు**

**ఎపిలో 20వేల కోట్ల పెట్టుబుడులకు హిందూజా గ్రూపు అంగీకారం**

**అమరావతి,నవంబరు3 (నినాదం):** లండన్ పర్యటనలో సిఎం చంద్రబాబు బిజీగా గడిపారు. పలువురు పారిశ్రామికవేత్తలతో వరుసగా భేటీలు అయ్యారు. ఏపీకి పెట్టుబడులు ఆహ్వానించేందుకు లండన్ పారిశ్రామికవేత్తల తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరుసగా సమావేశాలు నిర్వహించారు. లండన్‌లో ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జ్‌గెరాల్డ్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం భేటీ అయ్యారు. లండన్‌లో ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ సంస్థ అతిపెద్ద విద్యుత్ సరఫరాదారుగా ఉంది. ఈ నేపథ్యంలో పునరుత్పాదక విద్యుత్ రంగంలో ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆక్టోపస్ ఎనర్జీని సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. అమరావతి, విశాఖపట్నంలలో నూతన టెక్నాలజీ ద్వారా విద్యుత్ సరఫరా నియంత్రణ రంగంలో పనిచేసేందుకు అవకాశాలు ఉన్నాయని సీఎం వివరించారు. క్లీన్ ఎనర్జీ, స్మార్ట్ గ్రిడ్, డేటా అనలిటిక్స్ రంగాల్లో ఏపీలో పని చేసేందుకు అవకాశాలు ఉన్నాయని ఆక్టోపస్ ఎనర్జీ ప్రతినిధులకు స్పష్టం చేశారు సీఎం. 160 గిగావాట్లు గ్రీన్‌ఎనర్జీ ఉత్పత్తి చేసేలా ఏపీ లక్ష్యం పెట్టుకుందని వెల్లడించారు. అలాగే. విద్యుత్ రంగంలో ప్రభుత్వ పాలసీలు వివరించారు ముఖ్యమంత్రి. ఈ రంగంలో ఏపీ నిర్దేశిరచుకున్న మన లక్ష్యాలను వెల్లడించారు ముఖ్యమంత్రి. ఏపీకి వచ్చి పెట్టుబడులు పెట్టాలని ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జ్‌గెరాల్డ్‌ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానించారు. ఇకపోతే యూకే పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు హిందుజా గ్రూప్ ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో రూ.20వేల కోట్ల పెట్టుబడులు పెట్టాలని ఆ సంస్థ నిర్ణయించింది. విశాఖలో హిందుజా పవర్‌ప్లాంట్ సామర్థ్యాన్ని 1,600 మెగా వాట్లు పెంచడం, రాయలసీమ విద్యుత్ ఎ÷-లాంట్లు, మల్లవల్లిలో ఎలక్ట్రిక్ బస్సులు, తేలికపాటి వాహనాల తయారీ ఎ÷-లాంట్, ఏపీ వ్యాప్తంగా విద్యుత్ ఛార్జింగ్ స్టేషన్ల నెట్‌వర్క్, గ్రీన్ ట్రాన్స్‌పోర్ట్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి ఆ సంస్థ దశవారీగా పెట్టుబడులు పెట్టనుంది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం, హిందుజా గ్రూప్ మధ్య ఒప్పందం కుదిరింది.




# జూబ్లీహిల్స్ గెలుపోటములతో ఒరిగేదేమిటి ?

సంపాదకీయం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఇప్పుడు దూడు పార్టీలకు సవాల్‌గా మారింది. ఈ రాష్ట్రంలో రెండు పార్టీల పాలన ముచ్చటను ప్రజలు చూశారు. ఇక బిజెపి పాలన ఎలా ఉంటుందో పెద్దగా చెప్పనక్కరలేదు. అయినా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఎవరు గెలిచినా పెద్దగా పొడిచేదేమీ లేదు. కాకపోతే రాజకీయ పార్టీలు ఈ ఎన్నికను సవాల్‌గా తీసుకుంటున్నాయి. దీంతో ఇక్కడ పోటీ ప్రతిష్టాతకంగా మారింది. గెలవాలని కాంగ్రెస్, మళ్లీ గెలవాలని బిఆర్ఎస్, గెలిస్తే సత్తా చాటొచ్చని బిజెపిలు తహతహలాడుతు న్నాయి. ఈ ఉప ఎన్నిక ఫలితం తో ప్రజల జీవితాల్లో పెద్దగా మార్పు ఉండదు. అలాగే రాజకీయంగా కూడా పెద్దగా వచ్చే మార్పుల ఏవీ ఉండకపోవచ్చు. ఈ ఉపఎన్నికలో ఇచ్చే తీర్పు మీద యావత్ తెలంగాణ రకరకాలుగా విశ్లేషణలు చేయడానికి ఉపయోగపడుతుంది. ఫలితం తరవాత ఎవరి విశ్లే షణలు వారికి ఉంటాయి. ముఖ్యంగా బిఆర్ఎస్ పదేండ్ల పాలనకు, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న రెండేండ్ల కాంగ్రెస్ పాలనకు మధ్య తేడాను విశ్లేషించే అవకాశం వస్తుంది. అలాగే జూబ్లీహిల్స్ ఓటర్లు విజ్ఞత ప్రదర్శించినా ఈ ముగ్గురిలో ఎవరో ఒకరికి ఓటేయక తప్పదు. తెలంగాణ సమాజం కూడా ఈ ఉప ఎన్ని ఫలితంలో ఏదో జుగుతుందని ఆశించడం లేదు. ఇది కేవలం రాజకీయ పార్టీలు తమ బలాబలాలను విశ్లేషించుకోవడానికి, పరస్పరం దుమ్మెత్తి పోసుకోవడానికి పనికివ స్తుంది. ఈ ఉప ఎన్నిక కేవలం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి మాత్రమే పరిమితమైన ఎన్నికగా గుర్తించాలి.. మొత్తం తెలంగాణ రాజకీయాలను మలుపుతిప్పే ఎన్నిక అస్సలు కాదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ రెండేండ్ల పాలన మీద జూబ్లీహిల్స్ ప్రజల తీర్పు ఉండబోతుందన్న వాదనల్లో నిజం కదా లేదు. ఎందుకంటే అక్కడున్న మూడు పార్టీల్లో ఒకరిని గెలపించక తప్పదు. ప్రభుత్వ విధానాన్ని తెలియజెప్పే ఎన్నికగా అస్సలు చూడడానికి లేదు. పేద, ధనిక, మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వం మీద ఆగ్రహం ఉంటేగింటే రోడ్ల మీదికి వచ్చి నిరసన తెలియజేయడం చూస్తున్నాం. అలా నిరసనలు తెలియ చేస్తున్న వారికి ఈ ఎన్నికల్లో ఓటేసే వారికి మధ్య సారూప్యం ఉండదు. ఉపఎన్నికలు లేదా ఇతర ఎన్నికల్లో తమ ఓటు ద్వారా ఒక బలమైన సందేశం ఇచ్చే అవకాశం అన్నది గతం. ఇప్పుడు ప్రజలు కూడా మారారు. ఎవరు డబ్బులు ఇస్తే వారికి ఓటేస్తున్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనకు, రెండేండ్ల కాంగ్రెస్ పాలనకు మధ్య ఉన్న తేడా ఏమిటనే దానిమీద ఈ ఉప ఎన్నిక ఫలితాన్ని చూపి నిర్ణయించలేదం. తెలంగాణ రాజకీయాలపై ఇప్పటికే ప్రజల్లో ఆసక్తికరమైన చర్చ కొనసాగుతున్నది. కాంగ్రెస్ అయినా, బిజెపి అయినా ప్రజల్ల గణనీయమైన మార్పులు తెచ్చే అవకాశాలు కనిపించడం లేదు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది. దుబరా ఖర్చులతో రాష్ట్రాన్ని దివాలా తీయించారు. అనేక పథకాలతో డబ్బుల పందేరం చేశారు. సంక్షేమం, వ్యవసాయం, విద్యుత్తు సహా అన్ని రంగాల్లో పంపకాల మీద కేసీఆర్ ప్రత్యేక దృష్టిసారించారు. తన పాలన కాలంలో తెలంగా ణను పూర్తిగా దోపిడీ చేసయడంపైనే ఫోకస్ చేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను గుదిబండగా మార్చారు. డబ్బుల సకాలంలో చెల్లించకపోవడంతో ఇప్పుడు వారు ఆందోళనకు దిగారు. కాళేశ్వరం, పాలమూరు, సీతారామ వంటి అనేక సాగునీటి ప్రాజెక్టులను నిర్మించి కంట్రా క్టర్లకు దోఇపెట్టారు. తద్వారా సొంత లాభం చూసుకున్నారు. కల్యాణలక్ష్మి , షాదీ ముబారక్, గురుకుల విద్యాలయాలు, కేసీఆర్ కిట్, బతుకమ్మ చీరలు, గొర్రెలు, చేప పిల్లల పంపిణీ వంటి పథకాలు దుబరాఆ పథకాలుగా, దోపిడీ పథకాలుగా నిలిచాయి. ఇక ఇవన్నీ గమనించే ప్రజలు బిఆర్ఎస్‌ను దూరం పెట్టారు. కాంగ్రెస్ వచ్చి కూడా పెద్దగా ఒరగబెట్టిందేమీ లేదు. ఆరు గ్యారెంటీల పేరుతో అలవికాని హామీలివ్వడంతో గత ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు కూడా పెద్దగా ప్రజల జీవితాలను మార్చలేకపోతున్నాయి. అప్పనంగా దోచిపెట్టే నదదు బదిలీ పథకాలతో ఓట్ల వేటలో పడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ పేరుతో కాలయాపన చేస్తోంది. కాంగ్రెస్, బిఆర్ఎస్ ఇద్దిర పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన గురుకుల విద్యాలయాల నిర్వహణలో ఘోర వైఫల్యాలను చూస్తున్నాం. కాంగ్రెస్ హయాంలో ఆర్థిక శాఖలో బిల్లుల మంజూరు విషయంలో పర్సంటేజీల గురించి కథలు కథలుగా చెప్పుకునే పరిస్థితి వచ్చింది. ఇక కాంగ్రెస్ అభ్యర్థి నేపథ్యం గురించి పలు విమర్శలు ప్రచారంలో ఉన్నయి. బీజేపీ అభ్యర్థి పోటీలో ఉన్నా వారు గెలిచి చేసేదేమీ లేదు. ప్రధానంగా ఈ రెండేండ్ల కాంగ్రెస్ పాలన చూసిన తర్వాత, అద్భుతంగా నడుస్తున్న కేసీఆర్ పాలనను దూరం చేసుకున్నామనే భావన తెలంగాణ ప్రజల్లో కలుగుతున్నదని, అందువల్ల తమకే మళ్లీ ఓటాయని బిఆర్ఎస్ నేతలు ప్రచారం చేసుకుంటున్నారు. అయితే జూబ్లీహిల్స్ ఓటర్లు ఇంకా చైతన్యాన్ని ప్రదర్శించి ఓటేయాల్సి ఉంది. ఎవరికి వేసినా ముగ్గురు మాత్రమే కనిపిస్తున్నారు. ఈ మూడు పార్టీలు చెల్లని పార్టీలని తేలి పోయింది. అందువల్ల ఇక్కడ ఎవరు గెలిచినా, ఆయా పార్టీలకు తప్ప ప్రజలకు లాభం లేదు.

# కాశీబుగ్గ ఘటనలో బాధ్యులు ఎవరు

## ప్రభుత్వం ఎందుకు ఉదాసీనంగా ఉంది – ముందే పోలీసులు ఎందుకు రాలేదు – ప్రజల్లో ఇప్పుడు ఇదే చర్చ

శ్రీకాకుళం, నినాదం:

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వేంకటేశ్వరాలయం ఘటనలో నేరం నిర్వాహకు లపై తోసేసి చేతులు దులుపుకున్న యంత్రాంగం తీరు సరికాదు. సాధారణంగా జన సమూహాలు పోగయ్యేచోట ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద పెడుతుంది. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తారు. ప్రభుత్వ చర్యలకి ఎన్నోసార్లు ఎంతోమంది ఇబ్బందులు పడిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇక ఆలయాల్లో జరిగే విశేష క్రతువులప్పుడు పాలకుల ఆదేశాలతో అధి కారులు తమ సిబ్బందిని సమాయత్తం చేయడం కనిపిస్తుంది. కనీ ఇక్కడ అలాంటిదేమీ జరగలేదు. అది ప్రైవేటు వ్యక్తులు నిర్వహించే ఆలయం. కార్యక్రమం గురించి మాకు ముందస్తు సమాచారం ఇవ్వలేదు. కాబట్టే ఈ ప్రమాదం జరిగిందని చేతులు దులుపుకోవడం ప్రజా సంరక్షణ పట్ల పాలకుల చిత్తశుద్ధికి అద్దం పడుతోంది. తిరుపతి ఘటన మరువక ముందే తాజాగా శ్రీకాకుళం లోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో దారుణం జరిగింది. మృతులంతా మహిళలు, పిల్లలు, వృద్ధులు. నిర్వాహకుల అలసత్వం, ప్రభుత్వ వైఫల్యం ఈ ఘటనలో కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. 2 ఎకరాల సొంత భూమిలో హరిముకుంద్ పండా ఈ ఆలయాన్ని ప్రారంభించారు. 5 ఎకరాల విస్తీర్ణంలో రూ.20 కోట్ల వ్యయంతో ఆలయాన్ని నిర్మించారు. ఈ ఏడాది మే నుండే ఇక్కడ దర్శనాలు మొదలయ్యాయి. ఇంత తక్కువ సమయంలోనే ఆలయానికి ఇంత జనం పోటెత్తడానికి కారణమేంటి? 2 నుండి 3 వేల లోపు భక్తులకి మాత్రమే అవకాశమున్న ఆలయానికి 15 వేలకి మించి జనాలు ఎలా వచ్చారన్నది ముఖ్యం. శనివారం కార్తీక ఏకదాశి పర్వదినాన వేంకటేశ్వరున్ని దర్శించుకుంటే మీకు?' అంటూ సోషల్‌మీడియాలో విపరీత ప్రచారం చేశారు. ఆలయ నిర్మాణం గురించి గతంలో అనేక సార్లు విశేషంగా ప్రస్తావించారు. దీంతో స్వల్ప కాలంలోనే ఈ ఆలయం చిన్న తిరుపతిగా ప్రసిద్ధిలోకి వచ్చింది. ఇప్పుడు 'పవిత్ర దినం' అన్న ముద్ర అదనంగా తోడైంది. ఫలితంగా చుట్టుపక్కల గ్రామాల నుండి మహిళలు, పిల్లలు, వృద్ధులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఇంత విస్తృతంగా ప్రచారం చేసిన ఆలయ నిర్వాహకులు అందుకు తగిన స్థాయిలో పటిష్ట భద్రత ఏర్పాటు చేయలేదు. కనీసం ప్రైవేటు వాలంటీర్లతో రక్షణ చర్యలు కూడా చేపట్టలేదు. చివరకు పోలీసులకు కూడా సమాచారం ఇవ్వలేదు. దీంతో తొక్కిసలాట జరిగి 9మంది మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదం దానంతట అదే వచ్చిపడిరది కాదు. నిర్వాహకులు, యంత్రాంగ లోపం ప్రధానంగా కనిపిస్తున్నాయి. వేకువజాము నుండే భక్తుల తాకిడి ఎక్కువైంది. అప్పటివరకు సందడిసందడిగా ఉన్న ఆలయ ప్రాంగణంలో ఒక్కసారిగా సంభవించిన అనుకోని ప్రమాదంతో భీకర ఆర్త నాదాలు చుట్టుముట్టాయి. ఏడుపులు, పెడబొబ్బలతో జనాలు పరుగులు పెట్టారు. అయినవారి ఆచూకి కానరాక, ఊపిరాడని ఆ గుంపులోనే తమవాళ్లని వెతుక్కున్నారు చాలామంది. ఏం జరిగిందో అర్ధంకాని అయోమయంలో అరుస్తూ, ఏడుస్తూ బయటికి పరుగెత్తారు అనేకమంది. పూలసజ్జలు, ఆరతిపళ్లేలు, పూజా ద్రవ్యాలు ఎక్కడపడితే అక్కడ చిందరవందరంగా పడిఉన్నాయి. రెప్పపాటు కాలంలో అంతా అయిపోయింది. అభంశుభం తెలియని అమాయకులు, పిల్లల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. దీనికి ఎవరు సమాధానం చెబుతారన్నది కావాలి.

# భారత సాయుధ తిరుగుబాటు పితామహుడు ఫడ్కే

### నవంబర్ 4... వాసుదేవ బల్వంత ఫడ్కే జయంతి

వాసుదేవ్ బల్వంత్ ఫడ్కే... దేశంలో చాలా మందికి తెలియని, విని ఉండని పేరు. ఆ త్యాగ ధనుని గురించి చరిత్ర పుస్తకాలలో కూడా ఎక్కడా కనిపించదు. భారత దేశంలో సాయుధ తిరుగుబాటుకు బీజం వేసిన వ్యక్తి ఆయనే అని, తొలి దేశద్రోహం కేసు నమోదు కాబడింది ఆ ఉద్యమ కారుని మీదే అన్న విషయం తెలిస్తే ఆశ్చర్యం కలుగక మానదు. ఆంగ్లేయుల దురాగతాలను ఎదిరించి, శ్వేత జాతీయులపై తుపాకీ ఎక్కుబెట్టిన వీరుడు. బల ప్రయోగం ద్వారానే ఆంగ్లేయులను దేశం నుండి తరిమి వేయాలని తీర్మానించి, అమలులో ప్రాణాలు అర్పించిన వీర యోధు డు. శక్తివంత మైన బ్రిటిష్ సామ్రా జ్యాన్ని ఒంటిచేత్తో ఎదిరించి, సాయుధ తిరుగు బాటును రేకెత్తిం చి, భారత్‌లో బ్రిటిష్ అధికా రాన్ని నాశనం చేసి హిందూ రాజ్యాన్ని పునః స్థాపిస్తా నని ప్రతిజ్ఞ చేసిన మేరు నగ ధీరుడు. 1879 అక్టోబర్ 22న ఆంగ్ల ప్రభుత్వం మొదటి రాజద్రోహ నేరం మోపబడింది ఈ వీరుడి పైనే కావడం గమనార్హం.

వాసుదేవ బల్వంత ఫడ్కే (4 నవం బర్ 1845 – 17 ఫిబ్రవరి 1883) బ్రిటీష్ పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడిన భారతీయ స్వాతంత్ర్య సమర యోధుడు. ఫడ్కే 1845 నవంబర్ 4న ప్రస్తుతం మహారాష్ట్ర లోని రాయ్‌గఢ్ జిల్లాలో ఉన్న పన్వెల్ తాలూకాలోని షిర్ధోన్ గ్రామంలో మరాఠీ చిత్పవన్ బ్రాహ్మణ రైతుకుటుంబంలో కుటుంబంలో జన్మించిన వాసుదేవ్, ప్రాథమిక విద్య తన గ్రామమైన షిర్ధోన్ లోనే పూర్తి చేశాడు. హైస్కూల్ విద్యకు పూనాకు వెళ్ళగా ఆంగ్లేయులకు వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడు తున్నాడని 9 వ తరగతి లో బడి నుండి బయటకు పంపారు. పుణే నగరం చేరుకుని మిలటరీ అక్కౌంట్స్ డిపార్టుమెం టులో గుమాస్తాగా 15 సంవత్సరాల పాటు పని చేశాడు. సొంత గడ్డపై వ్యవసాయం చేస్తూ, రైతులపై అధిక పన్నులు విధిస్తున్న ఆంగ్లేయు లకు ఎదురు తిరిగాడు. వలస పాలన నుండి భారత స్వాతంత్ర్యం పొందే లక్ష్యంతో కోలి, బిల్లు, దంగర్ ఆదిగా సుమారు 300 మంది ఆదివాసీ యువకుల సహాయంతో 'రామోషి' అనే విప్లవ తిరుగుబాటు బృందాన్ని రూపొందించి, వారికి యుద్ధ విద్యలపై శిక్షణ నిర్వహిం చాడు.

వాసుదేవ్ మొదట ప్రభుత్వ ఖజా నాలపై దాడి చేయడం మొదలు పెట్టాడు. అలా కొల్లగొట్టిన డబ్బును రైతులకు, ఆదివాసీలకు పంచే వాడు. ఆయుధాలు సమకూర్చు కొనేవాడు. బ్రిటీష్ సైనికులపై హఠాత్తుగా జరిపిన గెరిల్లా దాడుల వల్ల ఏకంగా పుణె నగరం పైనే ఫడ్కే పట్టు సాధించి, పూనాలో బలవంతు డైన తిరుగు బాటు నాయకుడైనాడు. దానితో ఆంగ్లే యులు పెద్దసైన్యం పంపారు.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏకకాలంలో అనేక దాడులను నిర్వహించడానికి వాసుదేవ బల్వంత ఫడ్కే ప్రణాళికలు రచించినా పరిమిత విజయాన్నే అందించాయి. ఒకసారి ఘనూరు గ్రామంలో సైన్యంతో నేరుగా తలప డ్డాడు. వాసుదేవ్ ను పట్టుకుంటే బ్రిటిష్ ప్రభుత్వం బహుమానం ప్రకటిస్తే... బొంబాయి గవర్నర్‌ను పట్టుకున్నందుకు ఫడ్కే ఎదురు బహుమానం ప్రకటించాడు. ప్రతి యూరోపి యన్‌ని చంపినందుకు బహుమతిని ప్రకటిం చాడు.

కొన్ని రోజులు పూనాను వదిలి హైదరాబాద్ కు వచ్చాడు. అప్పుడు హైదరాబాద్ పై రోహిల్లాల తిరుగు బాటు జరుగుతున్నది. వాసుదేవ్ వారితో జత కట్టి నిజాంపై తిరుగు బాటు చేసాడు. రోహిల్లా లతో పాటు అరబ్బులు కూడా ఆయనతో చేతులు కలపారు. కాని ఆంగ్లేయుల గూఢ చారులు వాసుదేవ్ ఆచూకీ తెలుసు కున్నారు.

బ్రిటిష్ మేజర్ హెన్రీ విలియం డేనియల్, హైద రాబాద్ నిజాం పోలీసు కమిషనర్ అబ్దుల్ హక్ తదతరులు అవిశ్రాంతంగా ఆయన అచూకి కోసం వెతికారు. 20 జూలై 1879న పండార్‌పూర్ వెళ్తున్న ప్పుడు కలడ్గి జిల్లాలో జరిగిన తీవ్రమైన పోరాటంలో వాసుదేవ్ ను ఒక దేవాలయంలో బంధించారు.

ఫడ్కేని విచారణ నిమిత్తం పూణేకు తీసుకె ళ్లారు. సర్వజనిక్ కాకా అని పిలువబడే గణేష్ వాసుదేవ్ జోషి ఆయన కేసును వాదించాడు. ఫడ్కేకి జీవిత ఖైదు విధించారు. ఆయన భారత్‌లో ఉంటే ప్రమాద కరమని గ్రహించి, జీవితాంతం ఏడెన్‌లోని జైలుకు తరలించారు. అతనికి సంకెళ్లు వేసి ఏకాంత నిర్బంధంలో ఉంచారు. అక్కడ 13 ఫిబ్రవరి 1883న జైలు నుండి అతను తప్పించుకున్నా మళ్ళీ వెంటనే తిరిగి స్వాధీనం చేసు కున్నారు బ్రిటీష్ పోలీసులు. అప్పటి నుంచి నిరహార దీక్ష చేస్తూ 17 ఫిబ్రవరి 1883న వాసుదేవ బల్వంత ఫడ్కే



తుది శ్వాస విడిచాడు.

ఫడ్కే భారత సాయుధ తిరుగు బాటు పితామ హుడిగా పేరు పొందాడు. స్వతంత్ర ఉద్యమంలో సహ సభ్యులకు స్ఫూర్తిని అందించాడు. ఈ సమయంలో ఆయన కార్య కలాపాలను బంకిం చంద్ర చటో పాధ్యాయ్ రచించిన దేశభక్తి నవల ఆనంద్ మఠ్ లో పొందు పరిచారు. కానీ అప్పటి బ్రిటీష్ వలస ప్రభుత్వం దీన్ని ఆమోదించ లేదు. అందుకని ఈ అంశాలు తొలగించి పుస్తకాన్ని కుదించి ముద్రించా ల్సి వచ్చింది. 1984 లో, భారతీయ పోస్టల్ సర్వీస్ ఫడ్కే గౌరవార్థం 50 పైసల స్టాంపును విడుదల చేసింది. ఆయన గౌరవార్థం దక్షిణ ముంబై లోని మెట్రో సినిమా సమీపంలో ఒక చౌక్ పేరు పెట్టారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# అమెరికా అణ్వాస్త్ర ప్రయోగాలు



### సమర్థించుకున్న అధ్యక్షుడు ట్రంప్ పాక్ కూడా పరీక్షలు చేసిందంటూ వ్యాఖ్యలు
### చైనాపై ట్రంప్ మళ్లీ పాతపాటే తైవాన్‌పై దాడి చేస్తే పరిణామాలు తీవ్రం
### హెచ్చరికలు చేసిన అమెరికా అధ్యక్షుడు

వాషింగ్టన్, నినాదం:

మూడు దశాబ్దాల విరామం తర్వాత అణ్వాయుధ పరీక్షలను తిరిగి ప్రారంభించి ప్రపంచానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త సవాల్ విసిరారు. ఈ నిర్ణయాన్ని సమర్థించుకున్న అగ్ర రాజ్యాధినేత తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో చాలా దేశాలు చురుగ్గా అణ్వాయుధాలను పరీ క్షిస్తున్నాయన్నారు. ఈ జాబితాలో పాకిస్థాన్ కూడా ఉందని పేర్కొన్నారు. సీబీఎస్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా, చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణు పరీక్షలను నిర్వహిస్తు న్నాయి. కానీ, వీటి గురించి ఆయా దేశాలు మాట్లాడట్లేదు. మేం అలా కాదు. ఏదైనా బహి రంగంగానే చేస్తాం. దాని గురించి మాట్లాడతాం. ఇన్నాళ్లూ ఎన్ని దేశాలు అణు పరీక్షలు చేపట్టినా మేం వాటి జోలికి వెళ్లలేదు. ఇకపై అలా మిగిలి పోవాలనుకోవట్లేదు. ఇతర దేశాల మాదిరిగానే మేమూ ఈ పరీక్షలు నిర్వహిస్తాం అని ట్రంప్ వెల్లడిరచారు.

రష్యా, చైనా వద్ద చాలా అణ్వాయుధాలు ఉండి ఉంటాయి. మా దగ్గర అంతకంటే ఎక్కువే ఉన్నాయి. మావద్ద ఉన్న అణ్వాయుధాలతో ఈ ప్రపంచం మొత్తాన్ని 150 సార్లు పేల్చేయొచ్చు. కానీ, అణ్వస్త్రాల నిరాయుధీకరణ గురించి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో చర్చించా అని ట్రంప్ తెలిపారు. అమెరికా అణ్వాయుధ పరీక్ష లకు ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభమైనట్లు ఆయన పేర్కొన్నారు. అయితే, ఎప్పుడు, ఎక్కడ ఈ పరీక్షలు నిర్వహించనున్నారన్న విషయాన్ని మాత్రం ట్రంప్ వెల్లడిరచలేదు. దక్షిణ కొరియా లోని బుసాన్‌లో ఇటీవల చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీకి ముందు 'ట్రూత్ సోషల్'లో దీనిపై పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అణ్వా యుధాలకు ఉన్న విధ్వంసకర శక్తి కారణంగా ఆ పరీక్షలు చేయకూడదని గతంలో అధికా రంలో ఉన్నప్పుడు నిర్ణయించుకున్నా. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. రష్యా, చైనా సహా ఇతర దేశాలు వేగంగా తమ అణు సామ ర్థ్యాలను పెంచుకుంటున్నాయి. అణ్వాయుధాల విషయంలో అమెరికా, రష్యా, చైనా ఐదేళ్లలోపు సమాన స్థాయికి చేరుకునే అవకాశముంది. అందుకే మన దేశం మళ్లీ అణ్వాయుధ పరీక్షలు ప్రారంభించాల్సిన సమయం వచ్చింది.



డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్‌కు దీనికి సంబంధిం చిన ఆదేశాలు జారీ చేశానని ట్రంప్ తెలిపారు.

చైనాపై ట్రంప్ మళ్లీ పాతపాటే

ఇటీవలే దక్షిణ కొరియా వేదికగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ట్రంప్ భేటీ అయ్యారు. ఆరేళ్ల తర్వాత ఇద్దరూ కలిశారు. ఈ సందర్భంగా జిన్‌పింగ్‌ను ట్రంప్ ప్రశంసలతో ముంచెత్తారు. గొప్ప నాయకుడు అంటూ కొని యాడారు. సమావేశం తర్వాత 10 శాతం సుంకాన్ని తగ్గిస్తున్నట్లు కూడా ట్రంప్ ప్రకటిం చారు. కానీ ఇంతలోనే ఏమైందో.. ఏమో తెలియదు గానీ.. తాజాగా చైనాకు ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. రెండు దేశాల మధ్య ఉద్రిక్త తలు తగ్గుతున్నాయనుకుంటున్న సమయంలో హెచ్చరికలు జారీ చేశారు. తైవాన్‌పై దాడిచేస్తే ఎలాంటి పరిణామాలు ఉంటాయో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పాటు ఆ దేశ ప్రజలకు బాగా తెలుసని వ్యాఖ్యానించారు. ఆదివారం సీబీఎస్ న్యూస్‌తో '60 మినిట్స్' ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడారు. ఈ సందర్భంగా తైవాన్‌పై చైనా దాడి చేస్తే అమెరికా సైన్యం పాల్గొంటుందా..? అని ప్రశ్న ఎదురైంది. 'ఇక్కడ నేను ఎలాంటి రహస్యాలు చెప్పలేను. అలాంటిది ఏదైనా జరిగితే మీకే ఆ విషయాలు తెలుస్తాయి. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఉన్నంతకాలం మేం ఏమీ చేయబోమని వారు చెప్పారు. ఎందుకంటే వారికి పరిణామాలు ఎలా ఉంటాయో తెలుసు. అని ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత వారం దక్షిణ కొరియా వేదికగా ట్రంప్, జిన్‌పింగ్ సమావేశం అయ్యారు. రెండు గంటల పాటు పలు కీలక అంశాలపై చర్చలు జరిపారు. చైనాపై టారిఫ్‌లను 10 శాతం మేర తగ్గిస్తున్నట్లు ప్రక టించారు. అరుదైన ఖనిజాలకు సంబంధించిన సమస్య కూడా పరిష్కారమైందని చెప్పారు. చైనా నుంచి అమెరికాకు అరుదైన ఖనిజాల ఎగుమతులకు ఎలాంటి ఇబ్బంది ఉండబోద న్నారు. కానీ ఇంతలోనే ట్రంప్ స్వరం మారింది. కొద్దిరోజులకే ఏం జరిగిందో.. ఏంటో తెలియని పరిస్థితి.

# అసమాన మేధావి....శకుంతలా దేవి

### నవంబర్ 4... మానవ కంప్యూటర్ శకుంతలా దేవి జయంతి

ఆమె అంక గణితంలో నిపుణురాలు. గణితావ ధాని. చాలా వేగంగా గణనలు చేయగల సామర్థ్యం కలిగిన ఆమెను "మానవ కంప్యూటర్" అని పిలుస్తారు. గణిత మాంత్రికురాలిగా సుప్రసి ద్ధులు. శతాబ్దంలో ఆమెకు ఏదైనా తేదీ ఇస్తే, అది వారంలో ఏ రోజు పడిపోయిందో చెప్పగలిగిన అసాధారణ ప్రజ్ఞాశాలి. మైండ్ డైనమిక్స్' అని పిలిచే భావనను అభివృద్ధి చేసిన మేధావి. ఆమెనే మానవ నిర్మిత కంప్యూటర్ కన్న గొప్ప గణకురా లిగా ప్రపంచ వ్యాప్త గుర్తింపు పొందిన గణిత శాస్త్ర వేత్త శకుంతలా దేవి.

శకుంతలా దేవిని (నవంబరు 4, 1929 –ఏప్రిల్ 21, 2013 ) మానవ గణన యంత్రము అని పిలుస్తారు. ఆమె ప్రపంచ వ్యాప్తంగా అనేక గణితావ ధానములు నిర్వహించి గణన యంత్రము కంటే వేగంగా పలు సమస్యలను పరి ష్కరించారు. ప్రపంచంలో అతి వేగంగా గణనలు చేయుటలో గిన్నిస్ వరల్డ్ రికార్డును స్వంతం చేసు కున్నారు.

బెంగళూరులోని బ్రాహ్మణ పూజారుల ప్రసిద్ధ కుటుంబంలో జన్మించిన శకుంతల దేవి తన తాత నుండి గణితంలో ప్రారంభ పాఠాలు పొందారు. ఐదు సంవత్సరాల వయస్సులో ఆమె చైల్డ్ ప్రాడిజీగా మరియు సంక్లిష్ట మానసిక అంక గణితంలో నిపుణురాలిగా గుర్తించ బడింది. ఆ చిన్న వయస్సులో, ఆమె క్యూబ్ మూలాలను లెక్కించటం వంటి గణిత సమస్య లను పరిష్కరిం చడంలో నిపుణు రాలు అయ్యింది. ఒక సంవత్సరం తరువాత మైసూర్ విశ్వ విద్యా లయంలోని విద్యార్థులు, ప్రొఫెసర్ల పెద్ద సమావేశా నికి వెళ్ళి ఆమె తన ప్రతిభను ప్రదర్శించింది. ఎని మిదేళ్ల వయసులో అన్నామలై విశ్వ విద్యాల యంలో ఆమె ప్రదర్శనతో శకుంతలాదేవిని బాల మేధావిగా గుర్తించారు.

శకుంతలాదేవి 1960లో కోల్ కతాకు చెందిన ఐఏఎస్ పరితోష్ బెనర్జీని వివాహం చేసుకున్నారు. బెనర్జీ స్వలింగ సంపర్కం గురించి వెల్లడి కావడంతో ఆ వివాహం త్వర లోనే విడిపోయింది. అయితే ఈ ఘటన శకుంతల దేవికి, ఉత్ప్రేర కంగా పనిచేసింది, ఆమె మానవత్వం గురించి లోతుగా పరిశోధించడానికి సహాయ పడింది.1977 లో ది వరల్డ్ ఆఫ్ హోమో సెక్సువల్స్ అనే పుస్తకాన్ని రాయడానికి ఆమెను దారితీసింది. అమె రాసిన పుస్తకంలో స్వలింగ సంపర్కం అనైతికం అనే విషయాన్ని ఆమె సవాలు చేసింది. శకుంతలాదేవి తన సామర్థ్యా లను, తన సామర్థ్యాలను ఉపయోగించు కుంటూ, తన జీవితాన్ని అన్వే షించి, మానవత్వాన్ని చాటుకునే తపనతో, తన జీవితాన్ని గురించి ప్రసంగాలలో చెబుతూ ఉండేవారు. ఆమె ఎన్నో రచనకు చేశారు.

మానవ మనస్సు కంప్యూటర్ కంటే సాటిలేని సామర్థ్యాలను కలిగి ఉందని, మానవ మనస్సును కంప్యూటర్లతో పోల్చడం సము చితం కాదని ఆమె అభిప్రాయ పడ్డారు.

1977లో అమెరికాలో ఓసారి ఒక కంప్యూటర్ తో శకుంతలా దేవికి పోటీ పెట్టారు. 188132517 అనే సంఖ్యకు మూడో వర్గం కనుక్కో వడంలో పోటీ పెట్టగా, ఆమె కంప్యూటర్ ను ఓడించారు.

ఆమె గత శతాబ్ద కాలంలో ఏ తేదీ చెప్పినా అది ఏ వారం అవుతుందో క్షణంలో ఆమె చెప్పేవారు. దేవి 1969 లో ఫిలిప్పీన్స్ విశ్వ విద్యాలయం విశిష్ట మహిళల పురస్కారాన్ని గెలుచుకుంది. ఆమె 1988 లో వాషింగ్టన్ డిసిలో రామానుజన్ మ్యాథమెటికల్ జీనియస్ అవార్డుతో సత్కరిం చింది. తమ 83వ ఏట 2013 ఏప్రిల్ 21న ఆమె బెంగళూరులోని ఓ ఆస్పత్రిలో కన్ను మూశారు.

గణితశాస్త్రాన్ని, ప్రాచీనకాలం నుండి ఎంతోమంది భారతీయులు అభివృద్ధి పరుస్తూ వచ్చారు. భారతీయ గణిత ఆవిష్కరణల్లో ముఖ్యమైనవిగా సున్నా వాడకం, బీజ గణితం వంటివాటిని చెబుతారు.



ప్రపంచంలో మేధావులుగా గుర్తించ బడిన ఆర్యభట్ట, వరాహ మిహిర కాలం నుండి అంకగ ణిత ప్రాధాన్యత ఉన్నప్పటికీ, ఇటీవలి సంవత్సరా లలో విద్యార్థులలో గణిత ఫోబియా అధికం అవుతుంది. ఉన్నత చదువుల కోసం గణితాన్ని ఎంచుకునే విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నది. భారత దేశంలో సుమారు 1.3 మిలియన్ల పాఠశాలలు, 800 విశ్వవిద్యాలయాలను కలిగి ఉన్నా, గణిత ఉపాధ్యాయుల సంఖ్య నానాటికీ దిగదుడుపే అవు తున్నది. దేశంలో ఇంజనీరింగ్, ఉత్పత్తి, సమాచార సాంకేతికత, అంతరిక్ష తదితర శాస్త్రాలలో గణిత శాస్త్ర నిపుణులు అవసరం ఉన్న దృష్ట్యా, ప్రభుత్వాలు గణిత శాస్త్ర నిపుణులను తయారు చేయాల్సి ఉంది. అలాగే ఐదేళ్ళ నుండి 80ఏళ్ళ పైబడిన వయసు దాటే వరకు వరకు అవి శ్రాంతంగా కృషి గణిత శాస్త్రం లో విశేష కృషి చేసిన మాస్టర్ మైండ్ శకుంతలా దేవి ఆదర్శంగా, విద్యార్థులు భయాన్ని వీడి గణితంలో నిపుణులు కావలసిన అవసరం అనివార్యంగా ఉంది.



# రక్తహీనతను అధిగమించండిలా..

రక్తహీనత సమస్య అనేది సహజంగానే చాలా మందికి వస్తుంది. స్త్రీలు, పురుషులు ఇద్దరికీ ఈ సమస్య ఉంటుంది. ముఖ్యంగా స్త్రీలు, చిన్నారులు ఈ సమస్య బారిన పడుతుంటారు. రక్తం తక్కువగా ఉండడాన్నే రక్తహీనత అంటారన్న విషయం విదితమే. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. అయితే ఐరన్ లోపం ఇందుకు ముఖ్య కారణంగా చెప్పవచ్చు. ఐరన్ లోపిస్తే శరీరం తగినంత ఎర్ర రక్త కణాలను తయారు చేయలేదు. దీంతో రక్తం వృద్ధి చెందదు. ఫలితంగా రక్తహీనత ఏర్పడుతుంది. అయితే రక్తహీనత పెద్ద సమస్య కాదు. ఇందుకు డాక్టర్లు మందులను ఇస్తారు. వాటిని క్రమం తప్పకుండా వాడాల్సి ఉంటుంది. అలాగే పలు రకాల ఆహారాలను తీసుకోవాలి. దీని వల్ల శరీరానికి ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. దీంతో రక్తం తయారై రక్తహీనత తగ్గుతుంది.

**రక్తం పెరిగేందుకు చిట్కాలు..**

రక్తహీనత సమస్య ఉన్నవారు ఆయుర్వేద వైద్యుల సూచన మేరకు లోహాసవం, పునర్నవాది మండూరం, హరీతకీ చూర్ణం, కుమార్యాసవం వంటి మందులను వాడుకోవచ్చు. అలాగే పలు చిట్కాలను పాటిస్తూ ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. రక్తహీనత ఉంటే గోధుమలు, శాలి ధాన్యం, కందిపప్పు, మజ్జిగ, పాలు వంటి ఆహారాలను తీసుకుంటుంటే ఉపయోగం ఉంటుంది. అలాగే ధనియాలు 100 గ్రాములు, జీలకర్ర 100 గ్రాములు, వాము 50 గ్రాములు, కందిపప్పు 100 గ్రాములు, మిరియాలు 10 గ్రాములు కలిపి వేయించి పొడి చేయాలి. దీన్ని రోజూ అన్నంలో మొదటి ముద్దగా తింటుండాలి. దీంతో మనం తినే ఆహారంలో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీని వల్ల ఐరన్ లభించి రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. అలాగే శొంఠి, పిప్పళ్లు, మిరియాలు, ఆకుపత్రి, రేగు గింజల పప్పు కలిపి మెత్తగా నూరి తేనెతో కలిపి తీసుకుంటే ఉపయోగం ఉంటుంది. దీని వల్ల కూడా రక్తహీనతను తగ్గించుకోవచ్చు.

**ఈ ఆహారాలను తినాలి..**

పుంటి కూర, తోట కూర, పాలకూర వంటి ఆకుకూరలను తరచూ తీసుకోవడం వల్ల ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. వీటి వల్ల కూడా రక్తం పెరుగుతుంది. అలాగే రాత్రి నిద్రకు ఉపక్రమించే ముందు పటికబెల్లం పొడి కలిపిన పాలు తాగుతుండాలి. దీని వల్ల కూడా ఎంతగానో ఉపయోగం ఉంటుంది. రక్తం పెరిగేందుకు ఇది కూడా సహాయం చేస్తుంది. రోజూ ఒక కప్పు పెరుగులో కొద్దిగా పసుపు కలిపి తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. అలాగే ద్రాక్ష పండ్లు, దానిమ్మ, క్యారెట్లు, బీట్ రూట్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిల్లో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తహీనతను తగ్గిస్తుంది. నల్ల శనగలను రోజూ తింటున్నా కూడా ఎంతో ఉపయోగం ఉంటుంది. వీటిని పొట్టుతో సహా తినాల్సి ఉంటుంది. ఇవి కూడా ఐరన్‌ను అందిస్తాయి. రక్తం పెరిగేలా చేస్తాయి.

### రోజూ 30 నిమిషాల పాటు స్కిప్పింగ్ చేస్తే..

# అద్భుతమైన లాభాలు

అవని

ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ వ్యాయామం చేయాలన్న విషయం అందరికీ తెలిసిందే. ఒకప్పుడు ప్రజలు శారీరక శ్రమ ఎక్కువగా చేసేవారు. రోజూ ఏదో ఒక పనిలో నిమగ్నమై ఉండేవారు. దీంతో వారికి చక్కని వ్యాయామం జరిగేది. దీని వల్ల వారు ఆరోగ్యంగా ఉండేవారు. వృద్ధాప్యం వచ్చినా శారీరక దారుఢ్యం ఉండేది. కానీ ప్రస్తుతం యుక్త వయస్సులోనే అన్ని రోగాలను కొని తెచ్చుకుంటున్నారు. ఇందుకు ప్రధాన కారణం వ్యాయామం లేదా శారీరక శ్రమ లేకపోవడమే అని చెప్పవచ్చు. కనుక ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా రోజూ వ్యాయామం చేయాల్సి ఉంటుంది. అయితే మనకు అనేక రకాల వ్యాయామాలు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో చాలా మంది తమకు సౌకర్యవంతంగా ఉండే వ్యాయామాలను చేస్తుంటారు. ఇక అలాంటి వ్యాయామాల్లో స్కిప్పింగ్ కూడా ఒకటి. దీన్నే రోప్ జంపింగ్ లేదా స్కిప్పింగ్ రోప్స్ అని కూడా పిలుస్తారు. ఈ వ్యాయామాన్ని చాలా మంది చేస్తుంటారు. అయితే దీన్ని రోజూ చేయడం వల్ల మనకు అనేక లాభాలు కలుగుతాయి.

**గుండెకు చక్కని వ్యాయామం..**

స్కిప్పింగ్ ను రోజూ కనీసం 30 నిమిషాల పాటు చేస్తే ఎన్నో లాభాలు ఉంటాయని ఫిట్ నెస్ నిపుణులు చెబుతున్నారు. అయితే స్కిప్పింగ్ అసలు అలవాటు లేని వారు రోజుకు 30 నిమిషాలు చేయడం కష్టం అవుతుంది. కనుక ముందుగా 5 నిమిషాలతో ప్రారంభించాలి. క్రమంగా ఆ సమయాన్ని పెంచుతూ పోవాలి. దీని వల్ల రోజూ 30 నిమిషాల పాటు స్కిప్పింగ్ చేసే సామర్థ్యం వస్తుంది. ఇలా ఈ వ్యాయామం చేస్తే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. స్కిప్పింగ్ వల్ల గుండెకు చక్కని వ్యాయామం అవుతుంది. దీన్ని అత్యుత్తమ, ఖర్చు లేని కార్డియో వ్యాయామంగా చెప్పవచ్చు. దీని వల్ల శరీరంలోని అన్ని అవయవాలకు రక్తం, ఆక్సిజన్ సరఫరా సక్రమంగా అవుతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

**కొవ్వు కరుగుతుంది..**

స్కిప్పింగ్ వల్ల శ్వాసకోశ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్ సరఫరా పెరుగుతుంది. కార్బన్ డయాక్సైడ్ సులభంగా బయటకు వెళ్లిపోతుంది. స్కిప్పింగ్ చేయడం వల్ల శరీరంలోని అన్ని అవయవాలకు చక్కని వ్యాయామం అవుతుంది. ముఖ్యంగా పొట్ట, తొడలు, పిరుదులకు చక్కని వ్యాయామం అవుతుంది. దీంతో ఆయా భాగాల్లో ఉండే కొవ్వు కరుగుతుంది. శరీరం సన్నగా నాజూగ్గా మారుతుంది. కండరాలు దృఢంగా మారి చక్కని దేహ దారుఢ్యం సొంతమవుతుంది. శరీరంలో శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. యాక్టివ్‌గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. నీరసం, అలసట ఉండవు. బద్ధకం పోతుంది. ఈ వ్యాయామం చేయడం వల్ల శరీరంలోని కొవ్వు సులభంగా కరిగిపోతుంది. రోజూ 30 నిమిషాల పాటు స్కిప్పింగ్ చేస్తే శరీరం సుమారుగా 300 క్యాలరీల వరకు శక్తిని ఖర్చు చేస్తుంది. దీంతో ఎంతో మేలు జరుగుతుంది. అధిక బరువు





# మొటిమల సమస్యకు.. కలబందతో చెక్

మోముపై ఏర్పడిన మొటిమలు, మచ్చల్ని తగ్గించడంలోనూ కలబంద ఉపయోగపడుతుందంటున్నారు నిపుణులు. అందుకే దీన్ని వివిధ రకాల సౌందర్య ఉత్పత్తుల తయారీలో ఉపయోగిస్తుంటారు. ఈ క్రమంలో కలబందతో పాటు ఇంట్లో లభించే కొన్ని పదార్థాలను కలిపి ఫేస్‌ప్యాక్ ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం రండి.. మూడు టేబుల్‌స్పూన్ల కలబంద గుజ్జుకు రెండు టేబుల్‌స్పూన్ల పసుపు, రెండు టేబుల్‌స్పూన్ల రోజ్‌వాటర్ కలిపి మిక్సీ పట్టుకోవాలి. ఇందులో టేబుల్‌స్పూన్ శెనగపిండి వేసి మరోసారి మిక్సీ పట్టుకోవాలి. అవసరమైతే ఇందులో మరికొంత రోజ్‌వాటర్ లేదంటే శెనగపిండి వేసుకొని పేస్ట్‌లాగా చేసుకోవాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని 20 నిమిషాల పాటు ఉంచి ఆపై గోరువెచ్చటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల మొటిమల తగ్గుముఖం పట్టే అవకాశం ఉందంటున్నారు నిపుణులు.






# అనిల్ అంబానీకి షాక్..

**ఇల్లు సహా రూ.3 వేల కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ**



ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి మరో షాక్ తగిలింది. మనీలాండరింగ్ ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తాజాగా చర్యలు చేపట్టింది. ఈ మేరకు అనిల్ అంబానీకి చెందిన రూ.3,084 కోట్ల విలువైన 40కిపైగా ఆస్తులను అటాచ్ చేసింది. అక్టోబర్ 31న ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసినట్లు ఈడీ అధికారులు తెలిపారు. ఈడీ అటాచ్ చేసిన ఆస్తుల్లో ముంబైలోని పాలి హిల్ ప్రాంతంలో గల అనిల్ అంబానీ నివాసం, న్యూఢిల్లీలోని రిలయన్స్ సెంటర్, ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్, ముంబై, పూణె, థానే, హైదరాబాద్, చెన్నైల్లో అనిల్ అంబానీ కంపెనీలకు చెందిన పలు నివాస, వాణిజ్య ఆస్తులు ఉన్నాయి. కాగా, అనిల్ అంబానీకి చెందిన గ్రూప్ కంపెనీలు కోట్ల రూపాయల బ్యాంకు రుణాల మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణలపై సీబీఐ, ఈడీ దర్యాప్తు చేస్తున్నాయి.

# ఎయిర్‌టెల్ లాభం డబుల్

ప్రముఖ టెలికాం సంస్థ భారతీ ఎయిర్‌టెల్ మెరుగైన త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికానికి గానూ రూ.8,651 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని కంపెనీ నమోదు చేసింది. గతేడాది ఇదే సమయంలో ఈ మొత్తం రూ.4,153.4 కోట్లుగా ఉంది. అంటే రెట్టింపు లాభాన్ని నమోదు చేసింది. సమీక్షా త్రైమాసికంలో ఆపరేషన్స్ ద్వారా వచ్చే ఆదాయంలోనూ మెరుగైన వృద్ధి నమోదైంది. గతేడాది ఇదే సమయంలో రూ.52,145 కోట్లుగా ఉన్న కంపెనీ ఆదాయం 26 శాతం వృద్ధితో రూ.41,473 కోట్లుగా నమోదైంది. ఇక ఎయిర్‌టెల్ ఇండియా ఆదాయం రూ.38,690 కోట్లుగా నమోదైంది. యూజర్ నుంచి వచ్చే సగటు ఆదాయం రూ.233 నుంచి రూ.256కు పెరిగింది. ప్రస్తుతం 15 దేశాల్లో ఎయిర్‌టెల్ సేవలందిస్తోంది. 62.4 కోట్ల మంది యూజర్ బేస్ ఉంది. భారత్‌లో ఈ సంఖ్య 45 కోట్లుగా ఉంది.




# రెండ్రోజుల నష్టాలకు బ్రేక్...

## లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు రెండ్రోజుల వరుస నష్టాలకు సోమవారం బ్రేక్ వేశాయి. తీవ్ర ఒడుదొడుకుల మధ్య సాగిన ట్రేడింగ్‌లో చివరికి స్వల్ప లాభాలతో గట్టెక్కాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులు, రియాల్టీ షేర్లలో కొనుగోళ్ల మద్దతు లభించడంతో నష్టాల నుంచి సూచీలు కోలుకున్నాయి. సోమవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి, బీఎస్ఈ సెన్సెక్స్ 39.78 పాయింట్లు లాభపడి 83,978.49 వద్ద స్థిరపడింది. మరోవైపు, ఎన్ఎస్ఈ నిఫ్టీ 41.25 పాయింట్ల లాభంతో 25,763.35 వద్ద ముగిసింది. ట్రేడింగ్ ప్రారంభంలో నష్టాల్లోకి జారుకున్న సెన్సెక్స్, ఆ తర్వాత కోలుకుని ఒక దశలో 84,127 గరిష్ఠ స్థాయిని కూడా తాకింది. విశ్లేషకుల ప్రకారం, నిఫ్టీ రోజంతా 25,700 నుంచి 25,800 పాయింట్ల శ్రేణిలో కదలాడింది. 25,660-25,700 స్థాయి వద్ద బలమైన మద్దతు లభించడంతో నష్టాల నుంచి బయటపడింది. కీలక అంతర్జాతీయ గణాంకాలు వెలువడనున్న నేపథ్యంలో మార్కెట్




సానుకూలంగానే ఉందని వారు విశ్లేషించారు. సెన్సెక్స్ స్టాక్స్‌లో మారుతీ సుజుకీ 3 శాతానికి పైగా నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది. టైటాన్ కంపెనీ, బీఈఎల్, టీసీఎస్, ఐటీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా స్టీల్ వంటి షేర్లు కూడా నష్టపోయాయి. మరోవైపు, మహీంద్రా అండ్ మహీంద్రా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టాటా మోటార్స్, హెచ్‌సీఎల్ టెక్ ప్రధాన లాభాల్లో ఉన్నాయి. ప్రధాన సూచీలతో పోలిస్తే బ్రాడర్ మార్కెట్లు మెరుగ్గా రాణించాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.77 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.72 శాతం చొప్పున లాభపడ్డాయి. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 1.92 శాతం పెరిగి ర్యాలీకి నాయకత్వం వహించింది. బ్యాంక్ ఆఫ్ బరోడా 5 శాతం మేర లాభపడగా, కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా లాభాల్లో ముగిశాయి. మెటల్, రియాల్టీ సూచీలు కూడా 2 శాతం వరకు పెరిగాయి. అయితే, ఎఫ్ఎంసీజీ, ప్రైవేట్ బ్యాంక్, ఐటీ రంగాల సూచీలు నష్టపోవడం మార్కెట్ లాభాలను పరిమితం చేసింది. దేశీయంగా కొత్త సానుకూల అంశాలు ఏవీ లేకపోవడంతో అధిక స్థాయిల వద్ద ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపారని, అయినప్పటికీ కొన్ని రంగాలలో కొనుగోళ్ల మద్దతుతో మార్కెట్లు గ్రీన్‌లో ముగిశాయని నిపుణులు అభిప్రాయపడ్డారు. త్రైమాసిక ఫలితాల ఆధారంగా ఇన్వెస్టర్లు స్వల్ప, మధ్యకాలిక వ్యూహాలను అనుసరిస్తున్నారని వారు పేర్కొన్నారు.

# ఏఐకి సొంత తెలివి తెప్పించేందుకు ప్రయత్నించొద్దు..

**మైక్రోసాఫ్ట్ సీఈఓ చీఫ్ కీలక వ్యాఖ్యలు**



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రోజురోజుకూ మరింత స్మార్ట్‌గా మారుతోంది. అడ్వాన్స్‌డ్ ఏఐ మోడళ్లను ఆవిష్కరించేందుకు గూగుల్, ఓపెన్‌ఏఐ, మెటా, మైక్రోసాఫ్ట్ వంటి కంపెనీలు పోటీపడుతున్నాయి. కోట్లాది రూపాయలు కుమ్మరిస్తున్నాయి. ఇప్పటికే మనుషులు చేసే చాలా పనులను ఏఐ చేయడం ప్రారంభించింది. అయితే, ఇప్పటికీ మనిషిలా ఆలోచించే స్పృహ ఈ ఏఐ మోడళ్లకు లేదు. అయితే, వాటికి కూడా మనిషిలా సొంతంగా ఆలోచించే తెలివితేటలు తీసుకొచ్చేందుకు చేస్తున్న ప్రాజెక్టులపై మైక్రోసాఫ్ట్ ఏఐ సీఈఓ ముస్తఫా సులేమాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అలాంటి ప్రాజెక్టులను ఆపేయాలని సూచించారు. ఈ విషయంలో ఏఐ ఎప్పుడూ మనిషిని చేరుకోలేదని పేర్కొన్నారు. ఈ మేరకు సీఎన్‌బీసీ నిర్వహించిన ఆఫ్రోటెక్ సదస్సులో ఆయన మాట్లాడారు. ఏఐకి సొంత తెలివితేటలు అబ్బేలా పరిశోధకులు, డెవలపర్లు చేస్తున్న ప్రయత్నాలను సులేమాన్ తప్పుబట్టారు. మనిషికి మాత్రమే నిజమైన ఎమోషన్లు ఉంటాయని పేర్కొన్నారు. ఈ ప్రయత్నాలు ఫలిస్తాయని తాను అనుకోవడం లేదన్నారు. అసలు ఆ దిశగా అడుగులు వేయడమే తప్పని వ్యాఖ్యానించారు. "ఒక తప్పు ప్రశ్న అడిగితే.. తప్పుడు సమాధానమే వస్తుంది. అంటే ఆ ప్రశ్న అడగడమే తప్పు" అని సులేమాన్ అన్నారు. ఏఐకి సొంతంగా ఆలోచించే ప్రాజెక్టులపై కాకుండా మనిషికి సహాయకారిగా ఉండే కృత్రిమ మేధ ప్రాజెక్టుల పైనే పనిచేయాలని డెవలపర్లకు సూచించారు. ఏఐ ఎంత వేగంగా అభివృద్ధి చెందినా మనిషి భావోద్వేగానికి, ఏఐకి కలిగే స్పందనలకు మధ్య సన్నని గీత ఉంటుందని సులేమాన్ అన్నారు. ఫిజికల్‌గా మనం ఏదైనా బాధ కలిగినప్పుడు మనం చాలా బాధపడతాం. భయపడతాం. ఏఐ విషయంలో ఆ భావోద్వేగం కలగడం అసాధ్యం. ఒకవేళ దానికి అటువంటి భావోద్వేగాలు కలిగించాలని ప్రయత్నించినా.. అది వాస్తవంగా అనుభవించదని పేర్కొన్నారు.

# టాటా ట్రస్ట్స్ నుంచి తొలగింపు..

**న్యాయపోరాటానికి సిద్ధమైన మెహ్లీ మిస్త్రీ**




టాటా గ్రూప్ దాతృత్వ సంస్థ టాటా ట్రస్ట్స్‌లో విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. దివంగత పారిశ్రామిక వేత్త రతన్ టాటా అత్యంత సన్నిహితుల్లో ఒకరైన మెహ్లీ మిస్త్రీకి టాటా ట్రస్ట్స్ నుంచి తొలగించిన విషయం తెలిసిందే. టాటా గ్రూప్‌నకు చెందిన మూడు కీలక దాతృత్వ ట్రస్ట్‌లకు జీవితకాల ట్రస్టీగా మెహ్లీ మిస్త్రీని పునర్నియమించేందుకు చేసిన ప్రతిపాదనకు ఆమోదం లభించలేదు. టాటా ట్రస్ట్స్ చైర్మన్ నియోల్ టాటా, మరో ఇద్దరు ట్రస్టీలు.. మిస్త్రీ పునర్నియామకాన్ని గట్టిగా వ్యతిరేకించారు. దీంతో మిస్త్రీ న్యాయపోరాటానికి సిద్ధమయ్యారు. ముంబై ఛారిటీ కమిషనర్ వద్ద కేవియట్ దాఖలు చేసినట్లు తెలిసింది. రతన్ టాటా అత్యంత సన్నిహితుల్లో ఒకరైన మెహ్లీ మిస్త్రీ 2022లో టాటా ట్రస్ట్స్‌కు ట్రస్టీగా నియమితులయ్యారు. అయితే, ఆయన మూడేండ్ల పదవీకాలం అక్టోబరు 28తో ముగిసింది. దీంతో ట్రస్టీగా మెహ్లీ మిస్త్రీ మూడేండ్ల పదవీకాలం ముగుస్తుండటంతో ఆయన పునర్నియామకం చేపట్టారు. ఇందుకోసం అనుమతిని కోరుతూ ఇతర ట్రస్టీలకు టాటా ట్రస్ట్స్ సీఈఓ ఇటీవలే ఒక సర్క్యులర్ పంపారు. అయితే, ఈ ప్రతిపాదనను ట్రస్టీలు నోయల్ టాటా, టీవీఎస్ మోటర్ కంపెనీ చైర్మన్ ఎమిరేట్స్ వేణు శ్రీనివాసన్, రక్షణ శాఖ మాజీ కార్యదర్శి విజయ్ సింగ్ వ్యతిరేకించారు. ఇదే సమయంలో సిటిబ్యాంక్ ఇండియా మాజీ సీఈవో ప్రమిత్ ఝవేరి, ముంబైకి చెందిన న్యాయవాది డారియస్ ఖంబాట, పుణెకు చెందిన ఫిలంత్రోఫిస్ట్ జహంగీర్ హెచ్‌సీ జహంగీర్‌లు మిస్త్రీకి మద్దతు పలికారు. అయినప్పటికీ మిస్త్రీ పునర్నియామకానికి ఆమోదం లభించలేదు.

# సీఐ చంద్రబాబుకు కేంద్రీయ గృహమంత్రి దక్షత పథక్ అవార్డు

### అభినందించిన రాచకొండ సిపి సుధీర్ బాబు



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, నవంబర్3,(నినాదం):** కేంద్రీయ గృహమంత్రి దక్షత పథక్ అవార్డు అందుకున్న యాదాద్రి భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు ను రాచకొండ సిపి సుధీర్ బాబు ఘనంగా సత్కరించారు. నెరేడ్ మెట్ కమిషనర్ కార్యాలయంలో సిపి మాట్లాడుతూ మరిన్ని అవార్డు అందుకుని రాచకొండ కమిషనరేట్ కి మంచి పేరు తీసుకురావాలని కోరారు. భారతదేశంలోని అన్ని రాష్ట్రాల పోలీసులలో విశిష్ట సేవలు అందించినందుకు గాను యాదాద్రి భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు కేంద్రీయ గృహమంత్రి దక్షత పథక్ అవార్డ్ అందుకున్నారు. ఇందులో నాలుగు విభాగాలు ఉంటాయి. 1.స్పెషల్ ఆపరేషన్స్, 2.ఇన్వెస్టిగేషన్, 3.ఇంటలిజెన్స్, 4.ఫోరెన్సిక్ సైన్స్ లలో అద్భుత ప్రతిభ కనబరిచిన వారికి మినిస్ట్రీ ఆఫ్ సెంట్రల్ హోమ్ అఫైర్స్ వారు, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఈ కేంద్రీయ గృహమంత్రి దక్షత పథక్' అవార్డ్స్ ప్రకటించారు. గతంలో ఈ నాలుగు విభాగాలకు నాలుగు వేర్వేరు అవార్డులు 1.స్పెషల్ ఆపరేషన్ మెడల్, 2.యూనియన్ మినిస్టర్ మెడల్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ఇన్వెస్టిగేషన్, 3.అసాధారణ ఆసూచన కుశలత పథక్, 4.యూనియన్ మినిస్టర్ అవార్డ్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ ఇన్ ఫోరెన్సిక్ సైన్స్, పేర్లతో ఉండగా, ఫిబ్రవరి- 2024లో నాలుగు అవార్డులను కలిపి ఒకే అవార్డ్ పేరిట ఇవ్వాలని నిర్ణయించినారు. ఈ సంవత్సరం తమ విధి నిర్వహణలో అత్యంత సమర్ధతతో డ్యూటి చేసిన IG స్థాయి అధికారి నుండి కానిస్టేబుల్ స్థాయి అధికారి వరకు మొత్తం 1466 మంది పోలీసు అధికారులకు భారత ప్రభుత్వం ఈ అవార్డ్ ప్రకటించినది. ఇందులో పహల్గామ్ ఉగ్ర దాడికి తెగబడిన ఉగ్రవాదులను ఏరివేయడానికి భారత సైన్యం, భద్రతా దళాలు, జమ్మూ పోలీసులు సంయుక్తంగా చేపట్టి విజయం సాధించిన 'ఆపరేషన్ మహాదేవ్' లో పాలుపంచుకున్న కాశ్మీర్ రేంజ్ ఐజి వి.కె.బిర్డీ, శ్రీనగర్ సీనియర్ %ఫ్రా% జీ.వీ.సందీప్ చక్రవర్తి లతో సహా 19 మంది జమ్మూకాశ్మీర్ పోలీసులు ఈ అవార్డ్ గ్రహీతలలో ఉన్నారు. మన తెలంగాణా రాష్ట్రం నుండి ఎంపికైన అధికారులు ఇన్స్పెక్టర్లు 1.చంద్రబాబు నగరి, భువనగిరి రూరల్ సిఐ, రాచకొండ, ఉపేందర్ రావు జాల, ఇన్స్పెక్టర్, సైబరాబాద్, తిరుపతి వాసాల, ఇన్స్పెక్టర్, సిఐ సెల్, వారు నేర పరిశోధనలో విశిష్ట ప్రతిభ కనబరిచినందుకు ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎన్నికైనారు. అదేవిధంగా స్పెషల్ ఆపరేషన్ విభాగంలో సిఐ సెల్ కు చెందిన ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు 1.ఏ.లక్ష్మణ్ రావు, 2.జి.జాకబ్ లు ఈ అవార్డుకు ఎన్నికైనారు.

## కార్పొరేషన్ పరిధిలో కాఫీ విత్ బిఆర్ఎస్ కార్యక్రమం

### ఫేస్ టు అధ్యక్షుడు జక్కుల భాస్కర్



**జవహర్‌నగర్, నవంబర్ 3 (నినాదం):** కష్టకాలంలో పార్టీకి వెన్నంటి ఉండి నడిపించే వారికి రాబోయే కాలంలో పార్టీలో మంచి పదవులు లభిస్తాయని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ఎస్ పార్టీ పేస్ టు అధ్యక్షులు జక్కుల భాస్కర్ తెలిపారు. కాఫీ విత్ బి ఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాపయ్య నగర్ కాలనీలో ఆరవ డివిజన్ ప్రెసిడెంట్ మాల్ల రమేష్ ఇంట్లో సోమవారం కాఫీ విత్ బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పేస్ టూ అధ్యక్షులు జక్కుల భాస్కర్ హాజరై మాట్లాడుతూ, పార్టీని వెన్నంటి ఉండి ఎల్లవేళలా పార్టీ కోసం కృషిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు రాబోయే కాలంలో న్యాయం జరుగుతుందని వారికి తగిన గుర్తింపు లభిస్తుందని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో బి ఆర్ఎస్ పార్టీ అనేక సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజలకు ముఖ్యంగా పేదలకు పార్టీ తరపున ఎనలేని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆరవ డివిజన్ ఇన్చార్జి జనలక్ష్మి, మురళి, సీనియర్ నాయకులు, మహిళ నాయకులు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

## చనిపోయిన మహిళ కార్మిక కుటుంబానికి నష్టపరిహారం



**కుత్బుల్లాపూర్, నవంబర్ 3 (నినాదం):** కూకట్ పల్లి నియోజకవర్గం బాలనగర్ ఇండస్ట్రీ ఏరియాలో "వెంకట రమణ లామినేషన్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీ లో సోనీ కుమారి అనే కార్మికురాలు గత పదిహేను రోజుల నుంచి కంపెనీ లో పనిచేసేవారు. రోజులాగే కంపెనీ లో పనిచేస్తుండగా అకస్మాత్తుగా సోనీ కుమారి కార్మికురాలు మీద మిషన్ పడి మరణించింది. సోనీ కుమారి మరణించడం పట్ల భర్త రాజ్ కుమార్ వాళ్ల కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.. కంపెనీ యజమాన్యం భర్త రాజ్ కుమార్ పట్ల నిర్లక్ష్యం చేస్తూ కుటుంబానికి అండగా నిలవాల్సిన యజమాన్యం పట్టించుకోకపోవడంతో, సోనీ కుమారి కుటుంబ సభ్యులకు ఏం చేయాలో అర్థం కాక మనకు ఎవరైతే న్యాయం చేస్తారని తోటి కార్మికుల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని రవి వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "వెంకటరమణ లక్ష్మీ నేషన్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీ వద్దకు బయలుదేరి యజమాన్యంతో పలు మార్లు చర్చించి, సోనీకుమారి కార్మికురాలి కుటుంబ సభ్యులకు నష్టపరిహారం మొత్తం 5,00000/- (ఐదు లక్షల) రూపాయలు, అలాగే అంతిమక్రియలకి 75 వేల రూపాయలు మొత్తం కలిపి భర్త రాజ్ కుమార్ కి (5లక్షల 75 వేల) రూపాయలు ఇప్పించారు. ఈ కార్యక్రమంలో అనీల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలి

### కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్, నవంబర్ 3 (నినాదం):** అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అధికారులకు ఆదేశించారు. భారతీ నగర్లో 17 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సూర్య ప్రకాశ్ రెడ్డి, లింగారెడ్డి,మాధవి నగర్ కాలనీ మెంబర్స్ పాల్గొన్నారు.

# ప్రజల ఫిర్యాదులపై సత్వర చర్యలు





### ఆదేశాలు జారీచేసిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

### ప్రజావాణిలో 105 దరఖాస్తులు

**మేడ్చల్,మల్కాజిగిరి ప్రతినిధి, నవంబర్3,(నినాదం):** ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టరు విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డిఆర్ఓ హరిప్రియలతో కలిసి అదనపు కలెక్టర్లు, 105 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ప్రజలు వారి సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఎంతో నమ్మకంతో మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా దేవకి కన్సల్టెన్సీ





### అబ్రోడ్ జాబ్స్, ఎడ్యుకేషన్ పనిచేయాలి

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, నవంబర్ 3 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలోని గార్డెన్ బస్తీలో ఉప్పల హరి వేణు గోపాల్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "దేవకీ కన్సల్టెన్సీ అబ్రోడ్ జాబ్స్, ఎడ్యుకేషన్ "దేవకీ ఇన్స్రా సర్వీస్" "దేవకీ పార్లర్" కార్యాలయాలను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా "దేవకి కన్సల్టెన్సీ " అబ్రోడ్ జాబ్స్, ఎడ్యుకేషన్ పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, గార్డెన్ బస్తీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నీరుడు రాజేష్, సలహాదారులు జి. సత్యనారాయణ, కాలనీ వాసులు నర్సింగ్ రావు, ఉమామహేశ్వర్, ఎం.శ్రీనివాస్, సిహెచ్. సురేష్, సందీప్, భరత్, సాయి, మహేశ్వర్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు నల్ల ప్రసాద్, కుంట వేణు, నల్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రులకు మంత్రి శ్రీధర్ బాబు పరామర్శ




**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 3 (నినాదం) :** సోమవారం చేవెళ్ల ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బస్సు ప్రమాద ఘటన క్షతగాత్రులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఏరియా ఆసుపత్రి దగ్గర మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. ఇదొక దురదృష్టకర ఘటన. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాని బాధితులకు ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని, మృతులకు రూ.7 లక్షల ఎక్స్ గ్రేషియాను అందించను న్నామని అన్నారు. ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి స్పందించారన్నారు. మంత్రులు, అధికారులను అప్రమత్తం చేశారని, వెంటనే ఘటనాస్థలికి వెళ్లాల్సిందిగా ఆదేశించినట్లు తెలిపారు. వాస్తవ పరిస్థితి, ప్రమాదం జరిగిన తీరును మంత్రులు, అధికారులను అడిగి తెలుసుకున్నారన్నారు. బాధితులకు అందుతున్న వైద్య సేవలు, సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారని తెలిపారు. సీఎస్, డీజీపీ మొదలు యావత్తు యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్న మయ్యిందని, తనతో పాటు, మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర మంత్రులు కూడా ఘటనాస్థలికి చేరుకొని పరిస్థితిని స్వయంగా పర్యవేక్షిస్తున్నారని, ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు ఇప్పటికే మెజిస్ట్రియల్, శాఖాపరమైన విచారణకు ఆదేశించామని తెలిపారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ప్రమాద స్థలానికి వెళ్ళి పరిస్థితిని పర్యవేక్షించారు. చేవెళ్ల ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బస్సు ప్రమాద ఘటన క్షతగాత్రులను పరామర్శించారు.

## హరీష్‌రావును పరామర్శించిన ఉప్పల వెంకటేష్



**మహేశ్వరం, నవంబర్ 3 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తండ్రి సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన సందర్భంగా పలువురు రాజకీయ ప్రముఖులు ఆయన కుటుంబాన్ని పరామర్శిస్తున్నారు. ఈ క్రమంలో నేడు తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సిద్ధిపేటలోని హరీష్ రావు నివాసానికి వెళ్లి, సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం హరీష్ రావు ని ప్రత్యక్షంగా కలుసుకుని సంతాపం తెలిపారు. సత్యనారాయణ ప్రజాసేవలో విశిష్టమైన వ్యక్తిత్వమని, ఆయన సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని వెంకటేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన హరీష్ రావు కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పి పరామర్శించారు. కార్యక్రమంలో ఓయూ జేఏసీ కరాటే రాజు నాయక్, తలకొండపల్లి మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్య పరిష్కరించాలని కలెక్టర్‌కు ఫిర్యాదు



**వికారాబాద్, నవంబర్ 3(నినాదం):** అధికారులు చేసిన పొరపాటు సంవత్సరాలనుండి పరిస్కారానికి నోచుకోవడం లేదు. జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం పులుమామిడి గ్రామానికి చెందిన నాలుగు ఎకరాల భూమిని ఇళ్ళ స్థలాలకోసం ప్రభుత్వం1983లో సర్వే నెంబర్ 643 లో రైతుల నుండి భూమిని కొనుగోలు చేసింది. ఈ భూమి సర్వే నెంబరు 643 కు బదులు 39 సర్వే నెంబర్ ను రికార్డుల్లో నమోదు చేసి గెజిట్ కు నివేధించారు. సర్వే నెంబర్ తప్పుగా నమోదు చేయడంతో సమస్య ఏర్పడింది. ఇళ్ళ స్థలాల కోసం కొనుగోలు చేసినా లేవుట్ చేయలేదు. ఈ నేపథ్యంలో సోమవారం గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యను సృష్టించిన అధికారులు ఇప్పటి వరకు సమస్యను పరిష్కారం చేయలేదు. అర్హులకు స్థలాలు ఇవ్వలేదు. దీంతో 1983 నుండి అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్టగా నిలిచింది. సంబంధిత రైతులు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్న ఛందంగా మారింది. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. గ్రామంలో ఇళ్ళ స్థలాలు ఖరీదైనవిగా మారాయని సామాన్యులు స్థలాలు కొనుగోలు చేసే స్థితి లేదని వారు తెలిపారు. గ్రామంలో ఎకరం ధర కోటి నుండి రెండు కోట్ల రూపాయల వరకు పలుకుతోందని ఉన్నత అధికారులు ఈ సమస్యను త్వరగతిన పరిష్కరించాలని వారు కోరారు. తప్పుగా నమోదైన సర్వే నెంబర్లు మార్చి సమస్యను పరిష్కరించాదానికి ఇన్ని సంవత్సరాలు తీసుకోవడం అధికారుల పనితీరును ప్రశ్నించేదిగా ఉంది. ఇప్పటికైనా స్పందించాల్సిన అవసరం ఉంది.

## భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభించిన కార్పొరేటర్



**కాప్రా, నవంబర్ 3 ( నినాదం) :** చర్లపల్లి డివిజన్‌లోని డి సీ కాలనీలో యూజీడీ పైప్‌లైన్ పనులను ప్రారంభించిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ కాలనీలో ఉన్న మురుగు నీటి సమస్యలను పరిష్కరించేందుకు పనులు చేపట్టినట్టు తెలిపారు. ప్రజల సౌకర్యార్థం నాణ్యతతో కూడిన పనులు జరుగుతాయని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులను కూడా ప్రాధాన్యంగా తీసుకుంటామని పేర్కొన్నారు.

## మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తా

### కార్పొరేటర్ ప్రభుదాస్



**కాప్రా, నవంబర్ 3 (నినాదం) :** మీర్పేట్ - హెచ్‌బి కాలనీ డివిజన్‌లోని అన్నపూర్ణ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మంచి నీటి సరఫరా మరియు సీసీ రోడ్డు నిర్మాణాలకు సంబందించి స్థానిక నాయకులతో కలిసి కాలనీలో పర్యటించిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ సందర్భంగా కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డులకు సంబంధించి నిర్మాణం చేపట్టి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మంచినీటి సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ వేణుగోపాలరావు, స్థానిక నాయకులు నరసింహ గౌడ్, సంజయ్ నాయక్, ప్రేమ్ సాగర్, చంద్రశేఖర్, ప్రసాద్, రాజమల్లు, రాజలింగం పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్తకు ఎమ్మెల్యే నివాళులు



**అల్వాల్, నవంబర్ 3( నినాదం):** గౌతమ్ నగర్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీ నగేష్ గౌడ్ కుమారుడు నిఖిల్ గౌడ్ ఆత్మహత్య చేసుకొని మృతిచెందిన వార్త తెలుసుకున్న వెంటనే మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి హుటాహుటిన ఐ.ఎన్. నగర్‌లోని నగేష్ నివాసానికి చేరుకున్నారు.నిఖిల్ గౌడ్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే, కుటుంబసభ్యులను పరామర్శించి వారి దుఃఖంలో భాగస్వామ్యులయ్యారు. ఆయన ఈ విషాద ఘటన పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీతా రావు, బీఆర్ఎస్ నాయకులు, స్థానిక బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సదర్ సమ్మేళన వేడుకలు





**కుత్బుల్లాపూర్, నవంబర్ 3 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ వద్ద సదర్ కమిటీ చైర్మన్ జె.కె. శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో 16వ సంవత్సర సదర్ సమేళన మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు, అఖిల భారత యాదవ్ మహా సభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, అఖిల భారత యాదవ్ మహా సభ రాష్ట్ర యూత్ అధ్యక్షులు గోర్ల యశ్వంత్ యాదవ్, మేడ్చల్ మల్కాజ్గిరి అర్బన్ జిల్లా ఇంచార్జ్ అధ్యక్షులు మల్లారెడ్డి, సత్యం శ్రీరంగం, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్, మేడ్చల్ మల్కాజ్గిరి ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, సినీనటి కరాటే కల్యాణి యాదవ్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్, రావుల సుబ్బరావు, భరత్ సింహ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ యాదవ్, గరిగే శేఖర్ ముదిరాజ్ ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన సదర్ కమిటీ సభ్యులు వైస్ చైర్మన్ అంజలి యాదవ్, అధ్యక్షులు జగదీష్ యాదవ్, ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సాదు యాదవ్, తిరుపతి యాదవ్, దున్నలు తీసిన కుల బాంధవులకు, యాదవ్ - కురుమ సంఘం సభ్యులకు శేఖర్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

## గిరిజనుల జీవితాల్లో చైతన్యం నింపిన ఆచరణశీలి చంద్ర పుల్లారెడ్డి

### ఇఫ్టు జాతీయ కన్వీనర్ షేక్షావలి



**జవహర్‌నగర్, నవంబర్ 3 (నినాదం):** గిరిజనుల జీవితాల్లో చైతన్యం నింపిన ఆచరణశీలి చంద్ర పుల్లారెడ్డి అని ఆయన ఆచరణలు చిరస్మరణీయమని భారత విప్లవోద్యమానికి గోదావరి లోయ రైతాంగ ప్రతిఘటన పోరాటం దిక్సూచిగా నిలుస్తుంది అని భారత కార్మిక సంఘాల సమాఖ్య జాతీయ కన్వీనర్ షేక్షావలి అన్నారు. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మోహన్ రావు కాలనీలో ప్రగతిశీల మహిళా సంఘం మేడ్చల్ జిల్లా కన్వీనర్ మెరుగు పుణ్యవతి ఆధ్వర్యంలో సోమవారం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షేక్షావలి హాజరై మాట్లాడుతూ భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన చంద్రపుల్లారెడ్డి నాయకత్వంతో అడవిలో అడుగుపెట్టి గిరిజనుల జీవితాల్లో చైతన్యం నింపి మూడు లక్షల ఎకరాల సాగు భూమిని సొంతం చేసుకున్నారంటే ఈ ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. భూస్వామ్య కుటుంబాన్ని కాదని పేదల కోసం ఉద్యమించిన చంద్ర పుల్లారెడ్డి జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని పేర్కొన్నారు. శ్రీకాకుళాల వెలుగున సాగిన ఉద్యమాలకు ఊపిరి పోసి ఎనో వ్యయ ప్రయాసలతో కార్యకర్తలను సమయాసత్తం చేశారని మలిదశ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు మేధావులను పోరాటంలో భాగస్వామ్యులను చేయడంలో ఆయన కృషి మరువలేనిదని తెలిపారు. ఈ ఈనెల తొమ్మిదవ తేదీన నకరేకల్ పట్టణంలో నిర్వహించే చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని కోరారు. నవంబరు ఒకటవ తారీఖు నుండి 30వ తారీకు వరకు అమరవీరుల సంస్మరణ సభలుఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సునీత తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీకమాస ఉత్సవాలు



**అల్వాల్, నవంబర్ 3 (నినాదం):** కానాజిగూడ డైరీ ఫార్మ్ రోడ్లో వెలసినమరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం కానాజీ గూడ లో కార్తీక మాస ఉత్సవాలలో భాగంగా రెండవ సోమవారం ఆదిశంకరాచార్య అర్చిత స్పటిక లింగ రుద్రాభిషేకము గావించిన ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాహకులు సత్యనారాయణ శాస్త్రి. భక్తుల చే స్వయంగా అభిషేకాలు చేయించారు. మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# నాగులకుంట చెరువు కాళీ..!





అర్ధరాత్రి చెరువు గేట్లు
ఎత్తేసిన దుండగులు..!
కొట్టుకుపోయిన చేపలు..!.
ఉపాధి కోల్పోయిన 80 కుటుంబాలు
సారంగాపూర్ మండలంలో ఘటన
ప్రజావాణికి వచ్చిన బాధితులు..!
సెలవుపై వెళ్లిన కలెక్టర్లు

జగిత్యాల ప్రతినిధి నవంబర్ 3 నినాదం: నిండుకుండలా చెరువు.. చెరువు నిండా చేపలు . 80 ముదిరాజ్ కుటుంబాలు.. అర్ధరాత్రి కొంతమంది దుర్మార్గులు తాము కబ్జా చేసిన భూమి చెరువులో ఉందని అసలు చెరువునే లేకుండా చేద్దామని ఎంతో అర్ధరాత్రి తూము గేట్లు ఎత్తివేసిన సంఘటన.ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నాగునూరు గ్రామంలోని నాగులకుంట చెరువు 9 ఎకరాల 21 విస్తీర్ణంలో ఉంటుంది. ఇదే గ్రామానికి చెందిన ముదిరాజ్ 80 కుటుంబాలను కలుపుకొని 2022 లో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం గా రిజిస్టర్ అయింది. గత మూడు సంవత్సరాల నుంచి ప్రభుత్వం ఉచిత సేవ పిల్లల పంపిణీ చేస్తుంది. గ్రామానికి చెందిన కొంతమంది భూస్వాములు తాము కబ్జా చేసిన భూములు చెరువు శిఖరంలో ఉన్నాయని గత రెండు రోజుల క్రితం అర్ధరాత్రి కొంతమంది కిరాయి వ్యక్తులతో చెరువు తూముకు సంబంధించిన తలుపులను గేర్ బాక్స్ లను ఎత్తుకెళ్లారు దీంతో చెరువు పూర్తిగా ఖాళీ కావడంతో ముదిరాజ్ కుటుంబాల ఆందోళన చెంది సీసీ కెమెరా ద్వారా రికార్డు అయిన ఫుటేజ్ లను పోలీసులకు అందించడంతో ఇద్దరిపై కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారు. తిరిగి చెరువు నింపడం కోసం స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసి వివరించగా ఈ సమస్యను గ్రామంలో పంచా యతీ ద్వారా పరిష్కరించుకోవాలని సూచించినట్లు బాధితులు చెప్పారు సోమవారం గ్రామంలోని దాదాపు 200 మంది ముదిరాజ్ కుటుంబాలకు చెందిన వ్యక్తులు ప్రజావాణి కి వచ్చారు. వీరి ఫిర్యాదు స్వీకరించడం కోసం జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ స్థానిక సంస్థల కలెక్టర్లు గాని ప్రజావాణిలో లేరు దీంతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్న ఆర్డీవోకవినతిపత్రం ఇచ్చి వెళ్లిపోయారు. చెరువు పూర్తిగా నుండి చేపలు పోసుకునే సమయానికి దుండగులు చెరువున ఖాళీ చేయడం వల్ల 80 కుటుంబాల ఉపాధి కూలిపోయామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తిరిగి చెరువు నింపి ఉచిత చేపలు పంపిణీ ద్వారా చేపలు పోసి గ్రామంలోని 80 కుటుంబాలనుకాపాడాలని కోరుతున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి
## కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, నవంబర్ 3(నినాదం): ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీలు పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. అదనపు కలెక్టర్లు లక్ష్మీ కిరణ్ రెవెన్యూ, అశ్విని తానాజీ వాకడే స్థానిక సంస్థలు,నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబుతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు.మొత్తం 369మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భారీవర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలు, ఇళ్ల వివరాలు, చనిపోయిన జంతువుల వివరాలు ఎస్డీఆర్ఎఫ్ కింద నమోదు చేయాలని తహసీల్దార్లకు సూచించారు. దెబ్బతిన్న భవనాలు, ట్యాంకులు, రోడ్ల వివరాలు నమోదు చేయాలని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, నీటిపారుదల శాఖ, మున్సిపల్ శాఖలను ఆదేశించారు.తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలన్నారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల ఆవరణలను శుభ్రం చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు.

మంత్రి చేతుల మీదుగా సగర సంఘం
## ప్రతిభా పురస్కారాలు అందజేత



జమ్మికుంట, నవంబర్ 3 (నినాదం): తెలంగాణ రాష్ట్రసగర సంఘం ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో నిర్వహించిన ప్రతిభా పురస్కారాల అవార్డు బహుమతుల ప్రధాన ఉత్సవం నిర్వహించారు. కాగా వీణవంక మండలం లోని శ్రీరాములపేట గ్రామానికి చెందిన పొట్ల శ్రీ వెస్టన్ డాన్సు విభాగంలో ప్రతిభ కనబర్చింది. కాగా ఆ చిన్నారి ప్రత్యేక బహుమతికి ఎంపిక కాగా రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ఆమెకు మెడల్‌తో పాటు సర్టిఫికెట్, షీల్డు, నగదు బహుమతి అందజేశారు. అలాగే జిల్లాకు చెందిన పలువురికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం గౌరవ అధ్యక్షుడు ముత్యాల హరికిషన్ సగర, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఉప్పరి శేఖర సగర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెదబుద్దుల సతీష్ సగర, ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, కోశాధికారి వడ్లకొండ కుమారస్వామి సగర, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర, జిల్లా సగర సంఘం అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాసు సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టరాజు సగర, నాయకులు మార్క సురేష్, ఉప్పరి మహేందర్ సగర, గారు,. శ్రీ సాయి గణేష్ సగర, కానిగంటి శ్రీనివాస్ సగరతో పాటు కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థలో మహిళల వరల్డ్ కప్ సంబరాలు



కరీంనగర్, నవంబర్ 3(నినాదం): ఆదివారము జరిగిన మహిళల క్రికెట్ వరల్డ్ కప్ లో భారత మహిళా క్రికెట్ జట్టు సౌతాఫ్రికా పై విజయం సాధించిన నేపథ్యంలో స్థానిక కరీంనగర్ లోని సిద్ధార్థ విద్యాసంస్థల యందు ప్రత్యేక సంబరాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి పాల్గొని ఈ విజయాన్ని చారిత్రక ఘట్టంగా అభివర్ణించారు. భారత మహిళా క్రీడాకారిణుల ధైర్యసాహసాలు ప్రతి విద్యార్థికి ప్రేరణ అని, ఈ విజయం ఒక్క క్రికెట్లోనే కాకుండా అన్ని రంగాలలో అమ్మాయిలు ముందుకు రావడానికి ప్రేరణ అన్నారు. విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా రాణించాలని, క్రీడల యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు భారత జెండాలు పట్టుకొని విజయ నినాదాలతో పాఠశాల ప్రాంగణాన్ని కళకళలాడించారు. విద్యార్థులు క్రికెట్ జట్టు సభ్యుల ఫోటోలు, ప్లకార్డులు ధరించి ఈ వేడుకలలో పాల్గొన్నారు. పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి, క్రీడాకారుల గౌరవార్థం ప్రత్యేక కేక్ కట్చేశారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



మల్లాపూర్,నవంబర్3 (నినాదం) : మల్లాపూర్ మండ లం కొత్త దాంరాజ్ పల్లిలో పాక్స్ ఆధ్వర్యం లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ ఏఎంసి చైర్మన్ పుష్పలత నర్సయ్య, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణ రావు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.వారు మాట్లాడుతూ రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మి మద్దతు ధర పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి, పాక్స్ సీఈవో భూమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బద్దం.రాధ సుధాకర్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ నారాయణ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బద్దం.నర్స రెడ్డి, నిగ. రవి, ఏలేటి లింగా రెడ్డి, ఉత్కం.హన్మంతు, రోండ్ల రాజ రెడ్డి, పతికాల.కిరణ్, సురేష్, ఎల్లా రెడ్డి, నత్తి రాం, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల పట్ల సేవభావంతో ఉండాలి
## ఎడి శంకరయ్య



కల్వకుర్తి, నవంబర్ 3 (నినాదం) : విద్యుత్ వినియోగదారుల పట్ల సేవభావంతో మెలుగాలని ఎడి శంకరయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని విద్యుత్ సబ్‌డివిజన్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల దినోత్సవం నిర్వహిం చారు. ఈసందర్భంగా ఎడి శంకరయ్య మాట్లాడుతూ వివిధ సేవల కోసం వచ్చే విద్యుత్ వినియోగదారులతో మర్యాపూర్వకంగామెలగాలని సిబ్బందికి, అధికారులకు సూచించారు. అలాగే విద్యుత్‌వినియోగదారుడు సంస్థపైఆధారపడటంలేదు.మనమే వారిపై ఆధాపడ్డామనే విషయాన్ని దృష్టిలోఉంచుకొని వినియోగదారుల పట్ల స్నేహపూర్వంగా ఉండాలన్నారు. విద్యుత్ శాఖలో సెక్షన్ ఆఫీసర్లు కీలకమని, పౌరసేవా పత్రం ప్రకారం విధులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని తెలిపారు. విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని రైతులు, గృహ వినియోగదారులు విద్యుత్ పరంగా వారు ఎదుర్కొంటున్న 9సమస్యలపై ఫిర్యాదులు అందచేశారు.అందులో రెండు ఫిర్యాదులను వెంటనే పరిష్కారించామని విద్యుత్ ఎడి శంకరయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఏఓ శంకర్, ఏఈలు శ్రీనివాస్ నాయక్, సాయన్న గౌడ్, మేఘనాథ్, జానకిరామ్ నాయక్, వెంకటేష్, విద్యుత్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన





దమ్మపేట, నవంబర్ 3(నినాదం): కుమ్మర యువజన విభాగం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వనసమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కుమ్మర బంధు మిత్రులు, పిల్లలు పెద్దలు కలిసి చెట్ల నీడలో వనభోజనాలు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కుమ్మర కుల పెద్దల సమక్షంలో కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ మేరకు గ్రామ అధ్యక్షుడిగా మోదంపరపు సాయి, ప్రధాన కార్యదర్శిగా చక్రపు మధు, ఉపాధ్యక్షుడిగా చక్రపు బాలాజీ లను ఎన్నుకోవడం జరిగింది. కోశాధికారిగా సోమవారపు ప్రతాప్, ట్రెజరీగా నాదెండ్ల నాగేంద్ర, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా సోమవరపు నాగరాజు, కమిటీ సభ్యులుగా సోమవారపు శివ, నాదెండ్ల సాయి లత, ఊశెట్టి సాయి ప్రకాష్ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు ఇందారపు నరేంద్ర, సోమవారపు సూరిబాబు, జుత్తుక రాజు, దరిపల్లి వెంకటనారాయణ, మోదంపరపు పాపారావు, మోదంపరపు నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# కమిషన్‌ల మీదున్న శ్రద్ధ.. కర్షకులపై లేదు..!

హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం.
మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ వసంత..




జగిత్యాల ప్రతినిధి, నవంబర్ 3 (నినాదం): ప్రభుత్వానికి కమిషన్ల మీద ఉన్న శ్రద్ధ కర్షకుల మీద లేదని.. ఆరుగాలం పండించిన పంట ఆగమైన రైతును పలకరించే దిక్కు దివానం లేదని మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావ వసంత అన్నారు. ఆమె సోమవారం జగిత్యాల నియోజకవర్గంలోని జగిత్యాల రూరల్ తక్కల్లపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు.వసంత మాట్లాడుతూప్రభుత్వం రైతు ప్రభుత్వం అంటూనే రైతుల పొట్ట కొడుతోందన్నారు. తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ధాన్యం కొనుగోలు చెయ్యాలన్నారు.అరుగాలం శ్రమించి పండించిన పంట మొలకలు వచ్చిన కొనుగోలు చేసే పరిస్థితి లేకుండా పోవడం విచారకరమన్నారు.కాంగ్రెస్ అంటేనే రైతు వ్యతిరేక పార్టీ మరియు ప్రభుత్వమన్నారు.రైతుసంక్షేమం కాంక్షిస్తామన్నా కాంగ్రెస్ నేతలు,ప్రభుత్వం మాటలు నీటి మూటలయ్యాయిఅన్నారు.రైతులకుసరిగా రుణమాఫీ చెయ్యలేదు, రైతుబంధు ఇవ్వలేదన్నారు. ఇస్తామన్న బోనస్‌ను సైతం ఇప్పటికి రైతులకు అందించలేద న్నారు. అన్నం పెట్టిన రైతులే – అధికారాన్ని కులగొట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు రైతు గోసను ప్రభుత్వం కు అధికారులకు వివరించేందుకే కొనుగోలు కేంద్రాలను బీఆర్ఎస్‌పార్టీ పక్షాన సందర్శిస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి కేంద్రాలు ఏర్పాటు చేసిధాన్యం కొనుగోలు చెయ్యాలన్నారు. ప్రజల కడుపు నింపే రైతుల కడుపు కొట్టకుండా వాళ్ళకైనా అండగా నిలవాలని కోరుతున్నామన్నారు. ఆమె వెంట మాజీ సర్పంచ్‌లు బుర్ర ప్రవీణ్ గౌడ్ జక్కుల తిరుపతి నాయకులు లింగన్న బద్దం రాజేశ్వర్ రెడ్డి సాగర్ మల్లేష్‌నల్లాల శంకర్,దాసరి నాగేష్‌గౌడ్ రాజా కొమురయ్య రైతులు నాయకులు పాల్గొన్నారు.

# భారత క్రికెట్ జట్టుకు అల్ఫోర్స్ విద్యార్థుల అభినందనలు



కరీంనగర్, నవంబర్ 3(నినాదం): మహిళా క్రికెట్ చరిత్రలో నూతన అధ్యాయనానికి నాంది పలకడమే కాకుండా చరిత్ర పుటల్లో నిలిచిపోయే విధంగా చారిత్రాత్మక విజయాన్ని అందించిన భారత మహిళా క్రికెట్ జట్టుకు శుభాకాంక్షలు అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాలలో భారత మహిళా క్రికెట్ జట్టు ప్రపంచ కప్ గెలుచుకున్న సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహిళా క్రికెట్ జట్టు సమిష్టిగా రాణిస్తూ ఎన్నో విజయాలను సొంతం చేసుకుంటున్నాయని చాలా చక్కటి సమన్వయంతో కోచ్ అమోల్ ముజుందార్ మార్గదర్శకమున మ్యాచ్లను గెలవడం చాలా హర్షించదగ్గ విషయమని వారు చెప్పారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహిళా క్రికెట్ జట్టు అన్ని రంగాలలో చాలా గొప్పగా రాణించడమే కాకుండా టైటిల్ గెలవడమే లక్ష్యంగా కృషి చేసినదని పలు రికార్డులను తిరగ రాయడం చాలా గొప్ప విషయమని వారు హర్షం వ్యక్తం చేశారు.నిన్న ముంబైలో దక్షిణాఫ్రికా తో జరిగినటువంటి ఫైనల్ మ్యాచ్ లో ఓవరాల్ టీం గా అద్భుత ప్రదర్శన కనబరిచి విశ్వ విజేతగా నిలవడం చాలా గొప్ప విషయమని వారు చెప్పారు.హర్మన్ ప్రీత్ కౌర్ సారధ్యంలో భారత మహిళా జట్టు అపూర్వ విజయాలు సాధించడం దేశానికే గర్వకారణమని ముఖ్యంగా సొంత గడ్డపై సొంత ప్రేక్షకుల మధ్య ఒత్తిడిని ఎదుర్కొని ఆల్ రౌండ్ షో తో రాణించి సగర్వంగా టైటిల్ ని గెలుచుకున్నదని తెలిపారు. జయధ్వనుల మధ్య విజేతగా నిలిచిన భారత జట్టుకు ప్రపంచంలోనే పలు దేశాల నుండి అభినందనలు వెలబడుతున్నాయని చెప్పారు.ఈ విజయం భారతావని పండుగగా చేసుకున్నదని ప్రధానితో సహా ప్రముఖులందరూ భారత మహిళా క్రికెట్ జట్టుకు శుభాకాంక్షలు తెలుపడం వారికి గొప్ప ఉత్సాహం ఇస్తుందని గుర్తు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులందరూ జయహో భారత్ జయహో అనే నినాదాలతో ప్రాంగణాన్ని హోరెత్తించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల మండల చైర్మన్‌గా చిన్నదుర్గయ్య



మల్యాల, నవంబర్ 3 (నినాదం): మానవ హక్కుల చైర్మన్గా మండలంలోని తాటి పెల్లి గ్రామానికి చెందిన బెజ్జంకి చిన్న దుర్గయ్యను నియామకం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు దేవానంద నాయుడు. కార్యదర్శి శ్రీనివాస్. ఉత్తర్వుల ప్రకారం రాష్ట్ర అధ్యక్షుడు తిరుపతి ఈ మేరకు నియామక పత్రం మల్యాల మండల కేంద్రంలో అందజేశారు. ఈ సందర్భంగా మల్యాల మండల అంబేద్కర్ సంఘ నాయకులు ముప్పారపు రామస్వామి, నక్క రాజయ్య, మల్యాల ఈశ్వర్, మోత్కూల నరసయ్య, గుడిసె రవి, తోడేటి బాబు ,తదితరులు శాలువాతో సన్మానించారు.

## జ్యోతిబాపూలే విగ్రహానికి వినతి పత్రం



కరీంనగర్,నవంబర్3(నినాదం): శాతవాహన యూనివర్సిటీ ప్రధాన ద్వారం ఎదురుగా వున్నా మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహానికి బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేసి పెద్ది శ్రీధర్ రాజ్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, గత 4సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు.2008 లో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ మెంట్ పథకాన్ని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య 20 సంవత్సరాలుగా పోరాడి ఐదు రోజుల ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రభుత్వాన్ని మెప్పించి ఒప్పించడం వల్ల ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఈ పథకాన్ని తీసుకురావడం జరిగిం దన్నారు.ఈ పథకం వల్ల లక్షలాదిమంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. ఇలాంటి పథకానికి గత ప్రభుత్వం,ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ స్కీమును నీరుగార్చే ప్రయత్నం చేస్తూ ఈ పథకానికి తూట్లు పొడిచే విధంగా వ్యవహరిస్తుంది. బడుగు బలహీన వర్గాలు ఈ స్కీము వల్ల ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తును ఆగం చేయద్దని, నిధులు రాక కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులపై భారం మోపి విద్యార్థులకు విద్యార్థి తల్లిదండ్రులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఒకవైపు రియంబర్స్మెంట్ బకాయిలు రాక కళాశాలలో ఉన్నటువంటి బోధనా సిబ్బందికి జీతభత్యాలు కూడా చెల్లించలేని పరిస్థితిలో కళాశాల యజమాన్యాలు ఉన్నాయి. ఇప్పటికే చాలా కళాశాలలు మూతపడ్డాయి. వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మియాపురం రవీంద్ర చారి యువజన సంఘం జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్ పోటీలో సత్తాచాటిన జమ్మికుంట విద్యార్థి
రాష్ట్రస్థాయిలో సాయి శ్రీనిత్‌కు 2స్థానం
అభినందించిన పాఠశాల సిబ్బంది...




జమ్మికుంట, నవంబర్ 3 (నినాదం):ఇటీవల ఎస్.జి.ఎఫ్. క్రీడలు మహబూబాబాద్ జిల్లాలోని డోర్నకల్‌లో నిర్వహించిన క్రీడా పోటీలలో జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి కె. సాయి శ్రీనిత్ (9వ తరగతి) విద్యార్థికి వెయిట్ లిఫ్టింగ్ పోటీలో రెండవ స్థానంలో బహుమతి అందుకున్నారు.ఈసందర్భంగా జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు మాట్లాడుతూ జమ్మికుంట ప్రభుత్వ (బాలురు) ఉన్నత పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు ఆటలకు నిలయంగా మారాయి. పాఠశాలలో క్రీడా నైపుణ్యాలు ఆరోగ్యానికి ఎంతోమేలు కలిగిస్తాయని పేర్కొన్నారు. కృత్యాలు, ప్రయోగాలు, అన్వేషణల ద్వారా నేర్చుకోవడమే విద్య. క్రీడా విద్య ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసే దిశగా పిడి (ఫిజికల్ డైరెక్టర్) మేడం ఎం. ప్రేమలత కృషి చేశారు. స్పోర్ట్స్‌కోటాలో కూడా విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు సిబ్బంది వి.సంతోష్ కుమార్, రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, చంద్రశేఖర్, సమ్మయ్య, ప్రభాకర్, యం.శ్రీనివాస్ యేసుమని, వనజ, జ్యోతి, లక్ష్మీ, ఎం.స్వామి, కె. సంపత్, డి.వరదరాజు, రాం.రాజయ్య తదితరులు విద్యార్థి సాయి శ్రీనిథ్‌కి అభినందనలు తెలిపారు.

# అర్బన్ బ్యాంక్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కర్ర రాజశేఖర్

బ్యాంకులో ఉద్యోగులకు పర్సనల్ లోన్లు ఇస్తాం
200కోట్ల డిపాజిట్స్ మా పాలక వర్గం లక్ష్యం
బ్యాంక్ లో నూతన ఉద్యోగ నియామకాలు చేపడుతాం.. ఏటీఎం సెంటర్లు పబ్లిక్‌ప్లస్‌లో ఏర్పాటు చేస్తాం
అర్బన్ బ్యాంక్ నూతన చైర్మన్ రాజశేఖర్



కరీంనగర్, నవంబర్ 3(నినాదం): బ్యాంకు అభివృద్ధికి తోడ్పడుతా అనిఅర్బన్ బ్యాంక్ నూతన చైర్మన్‌గా ఎన్నికైన కర్రరాజశేఖర్ అన్నారు. ఎలక్షన్‌లో గెలిచిన రాజశేఖర్ ప్యానల్ సోమవారం రోజున అర్బన్ బ్యాంక్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ జారిచేయగా రాజశేఖర్ ఒకరే నామినేషన్ వేయడంతో రాజశేఖర్ అర్బన్ బ్యాంక్ నూతన చైర్మన్‌గా ఎన్నికైనట్లు సహకార అధికారి తెలిపారు. అనంతరం చైర్మన్‌గా రాజశేఖర్ బాధ్యతలు చేపట్టారు. అనంతరం. బ్యాంక్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ రాజశేఖర్ మాట్లాడుతూ, బ్యాంకు అభివృద్ధికి ఎల్లవేళలా ముందు ఉంటానని కస్టమర్లకు డివైడెడ్ వచ్చేలా చూస్తానని, అట్లాగే వెహికల్ లోన్ అందుబాటులోకి తెస్తామని,. బ్యాంకు ఆన్లైన్ సౌకర్యం కల్పించేలాగా చూస్తానని, గోల్డ్ లోను సౌకర్యం కల్పిస్తామని, బంగారు ఆభరణ లపై లోన్లు ఇస్తామన్నారు. అట్లాగే గవర్నమెంట్ ఉద్యోగులకు పర్సనల్ లోన్ ఇచ్చేలా చూస్తామని, బ్యాంకుకు ముందుకు సాగేలా అభివృద్ధి లో ముందుంటారని విలేకరులతో సమావేశంలో తెలిపారు.కొత్తగా లోన్లు తీసుకునే వారికి తిరిగి లోన్లు కట్టే స్తోమత ఉన్నా వారికే ప్రైవేట్ లోన్ ఇస్తామని చెప్పారు. జమ్మికుంట, హుజురాబాద్ వివిధ మెయిన్స్ సెంటర్లో బ్రాంచ్ లు ఏర్పాటు చేస్తానని తెలిపారు. బ్యాంకులో ఎక్కువ డిపాజిట్ చేసేలాగా చూస్తానని. ఎల్లవేళలా బ్యాంక్ కస్టమర్లకు డైరెక్టర్లకు సహకరిస్తారని తెలిపారు.బ్యాంక్ ఉద్యోగులకు జీతాలు పెంచేందుకు కృషి చేస్తునన్నారు. 2007లో నేను చైర్మన్ చేసినప్పుడు బ్యాంక్ డిపాజిట్స్ 67కోట్లు ఉంటే ఈ 8సంవత్సరాలు, పర్సన్ ఇంచార్జి ఆరు నెలల పాలన లో 9కోట్లు సాధించారని బ్యాంక్ డిపాజిట్లు 200కోట్లు సాధించేందు కృషి చేస్తున్నారు. నూతన బ్రాంచ్‌లు ఏర్పాటు చెస్తే, బ్యాంకు లో నూతన ఉద్యోగా నియామకాలు చేపడుతామని, పారదర్శకంగా ముంబై చెందిన ఏజెన్సీ ఆఫీసర్ లే సెలెక్ట్ చేస్తారని అన్నారు.ప్రజల సౌకర్యం కొరకు ఏటీఎం సెంటర్లు బయట ఏర్పాటు చేస్తామని, గోల్డ్ లోన్లు ఎక్కువ వచ్చేటట్లు చూస్తామని అన్నారు. హౌసింగ్ లోన్లు ఇచ్చేటట్లు చేస్తామని అన్నారు. బ్యాంక్ అభివృద్ధికి మానూతన కార్యవర్గం ఎల్లవేళలా కృషి చేస్తుందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో డైరెక్టర్లు భాశెట్టి కిషన్, విరారెడ్డి, వరాల జ్యోతి, ముద్దసాని శ్వేతా, బండి ప్రశాంత్, అనురాసు కుమార్, ఆనంద్, నాయకులు బొమ్మారాతి రాజేశం, డి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాల బాలికల హాకీ సెలక్షన్స్ ప్రారంభం



జమ్మికుంట,నవంబర్ 3 (నినాదం): బాల బాలికల అండర్ 14, అండర్ 17 హాకీ సెలక్షన్స్ కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లోని స్థానిక హాకీ క్రీడా మైదానంలో జిల్లా సెక్రెటరీ వేణుగోపాల్, హుజురాబాద్ హాకీ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట రాజేంద్రప్రసాద్, ఎంఈఓ బి శ్రీనివాస్ తో కలిసి సోమవారం ప్రారంభించారు. జిల్లా సెక్రెటరీ వేణుగోపాల్ మాట్లాడుతూ.. సుమారుగా ఉమ్మడి జిల్లాలో 170 మంది క్రీడాకారులు పాల్గొనగా అందులోనుండి అండర్ 17, అండర్ 14 బాల బాలిక జిల్లా జట్లను ఎంపిక చేశారు. ఎంపికైన వారు వనపర్తి లో జరిగే రాష్ట్ర స్థాయి హాకీ టోర్నమెంట్లో పాల్గొన్నట్లు తెలిపారు. గత సంవత్సరం అండర్ 14 హుజురాబాద్ లో నిర్వహించగా అండర్ 14 బాలికల జట్టు గోల్డ్ మెడల్ సాధించిందని గుర్తు చేశారు మెడల్ అందే విధంగా ఎంపికైన క్రీడాకారులు జిల్లాకి గోల్డ్ మెడల్ తీసుకురావడానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా హాకీ ఎస్ జి ఎఫ్ కన్వీనర్ వేముల రవికుమార్, వీటిలో సత్యానంద్, శ్రీనివాస్, భాగ్యలక్ష్మి, అనిల్, శేఖర్ హుజురాబాద్ మాజీ క్లబ్ అధ్యక్షుడు కొల్లిపాక శ్రీనివాస్, హుజురాబాద్ క్లబ్ సెక్రెటరీ తిరుపతి, మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ సీనియర్ క్రీడాకారులు శ్యాం సుందర్, శంకర్ సజ్జు సాయి కృష్ణ,రాజేష్, విక్రమ్, సాంబ, వంశీ,పరబ్రహ్మంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు
## తేజస్ విద్యార్థులు



కరీంనగర్, నవంబర్ 3(నినాదం): కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్ లో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ అండర్ 19 పోటీలలో తేజస్ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఏ. ప్రేమ్ కుమార్ షార్ట్ పుట్, డిస్కస్ త్రో లో బంగారు పతకం సాధించి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. గంగాధర్ 6 కిలోమీటర్ల క్రాస్ కంట్రీ పరుగులో బంగారు పతకం, బి.చరణ్ 1600 మీటర్ల పరుగులో బంగారుపతకం సాధించడం జరిగింది. దీనికి గాను కళాశాల చైర్మన్ సిహెచ్.సతీష్‌రావు ఎంపిక అయిన విద్యార్థులను అభినందించారు.

## రాహుల్‌కు ఉపఎన్నిక ప్రచార బాధ్యతలు

నియామక ఉత్తర్వులు జారీ చేసిన
యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి
సయ్యద్ ఖాలీద్ అహ్మద్



కరీంనగర్, నవంబర్ 3(నినాదం): జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సయ్యద్ ఖలీద్ పలువురు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులకు, కమిటీ సభ్యులకు జూబ్లీహిల్స్‌ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా అదనపు ప్రచార బాధ్యతలు కేటాయిస్తూ నేడు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. వీరిలో జిల్లాకు చెందిన రాష్ట్రయూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, జిల్లా ఆర్.టి.ఏ మెంబర్ పడాల రాహుల్ ఉన్నారు. ప్రచార కార్యకలాపాలను సజావుగా అమలు చేయడానికి నియమించబడిన ఈకమిటీ సభ్యులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు బిమహేష్ కుమార్‌గౌడ్ సారథ్యంలో, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేత్రుత్వంలో, హైదరాబాద్ ఇన్చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం సమన్వయంతో సమిష్టి కృషితో పనిచేయాలని ఆదేశించినారు.

# అధ్వానంగా అంతర్గత రోడ్లు

**చినుకు వానకే రోడ్లు బురదమయం**

**బురదతో అవస్థలు పడుతున్న కాలనీవాసులు**

**వార్డులలో కానరాని వార్డ్ ఆఫీసర్లు**

**ప్రభుత్వం మారిందే తప్ప ప్రజల గోస తీరలే**





**డోర్నకల్/మరిపెడ నవంబర్ 03(నినాదం):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని పూల బజార్ లోని అంతర్గత రోడ్లు చిన్నపాటి వర్షానికి బురదమయంగా మారడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మునిసిపాలిటీ వాహనం చెత్త సేకరణకై ఆ రోడ్డుపై రావడంతో బురదలో ఇరుక్కుపోయింది.గంటల తరబడి శ్రమించిన వాహనాన్ని బయటికి తీయడానికి డ్రైవర్ ఎంతో గానో శ్రమించారు.బురదమయంగా ఉన్న రోడ్డు పరిస్థితిలను చూసి మినరల్ వాటర్ వాహనదారులు ఆ కాలనీ వైపు రావడమే మానేశారని కాలనీవాసులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు.ప్రభుత్వాలు,పాలకులు మారిన ప్రజల స్థితిగతులు మారడం లేదన్నారు.బురద మట్టితోనే నడవవలసిన పరిస్థితి ఉందన్నారు. పన్నులు వసూలు చేసే సోయి ఉన్న అధికారులకు ప్రజలకు సౌకర్యాలు కల్పించాలనే విషయంపై ఎందుకు సోయి లేదని ప్రశ్నించారు.?వార్డ్ అధికారులు కనీసం వార్డులలో తిరిగి ప్రజల కష్టాలను చూసిన రోజులే లేవన్నారు.గత సంవత్సరం ఓ సామాన్యుడు కురుస్తున్న వర్షంలో గంటల తరబడి కూర్చొని నిరసన తెలియజేసిన ఏ ఫలితం లేదన్నారు. మేజర్ గ్రామపంచాయతీలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి తప్ప, మరిపెడ మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత ఎలాంటి అభివృద్ధి జరగలేదని,అంతర్గత రోడ్ల పరిస్థితి దీనంగా ఉందన్నారు.మరిపెడ మున్సిపాలిటీ అధికారులు ప్రజా సమస్యలను పక్కనపెట్టి కేవలం పన్నులు వసూళ్లు చేసే కార్యక్రమం మాత్రమే చేస్తున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి తక్షణమే సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు..

**ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసిన మున్సిపాలిటీ అధికారులు..**

మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో బురదమయంగా మారుతున్న రోడ్లకు తోడుగా దోమలు కూడా విపరీతంగా పెరగడంతో విష జ్వరాలు కూడా ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. సంవత్సర కాలంలో ఒకసారి కూడా బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడం, శానిటేషన్ లేకపోవడంతో దోమలు ఈగలు పెరిగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.

## లైసెన్స్ సర్వేయర్లకు గౌరవ వేతనం ఇవ్వాలి

**అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత**



**సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 3 (నినాదం):** లైసెన్సుడ్ సర్వేయర్లకు గౌరవ వేతనం తోపాటు విధివిధానాలతో కూడిన గైడ్ లైన్స్ ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా లైసెన్సుడ్ సర్వేయర్లు సోమవారం ప్రజావాణి లో అదనపు కలెక్టర్ కె, సీతారామారావు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఐదు నెలల పాటు శిక్షణ కల్పించిందని, అనంతరం ఉత్తీర్ణత సాధించామని లైసెన్సులు జారీ చేసి చాలా రోజులు అవుతున్నా కానీ నేటి కి విధుల్లోకి తీసుకోకపోవడం అన్యాయమన్నారు. భూభారతి చట్టం అమల్లో భాగంగా లైసెన్సు సర్వేయర్ల వ్యవస్థను బలోపేతం చేస్తూ భూ వివాదాల సమస్యల పరిష్కారానికి తీసుకున్న నిర్ణయం గొప్పదని హర్షం వ్యక్తం చేశారు. తమ శ్రమకు తగ్గ ఫలితం కావాలని, నెలవారీ గౌరవ వేతన సదుపాయం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్లు పంతంగి సాలయ్య, ఈట ,ప్రశాంత్, గోపిరెడ్డి, సునీల్, పట్టేటి రాజు, సిహెచ్ నాగార్జున, మల్లయ్య, శాంతి వర్ధన్, హరి, మహేష్, ఆంజనేయులు, సైదులు, రాజేష్, సంపత్ కుమార్, రోశయ్య, ఫజల్, నరేష్, వినీత, శ్రేయ, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలి

**కలెక్టర్ రాహుల్‌శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ప్రజావాణిలో వచ్చిన ప్రజల సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత దగ్గర చేయడం, సమస్యలను నేరుగా విని వెంటనే పరిష్కారం చూపించడం లక్ష్యంగా ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణికి వచ్చిన 44 మంది దరఖాస్తుదారులతో కలెక్టర్, మీ సమస్య చెప్పండని అడిగి తెలుసుకుని దరఖాస్తు పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులను సమయానికి పరిష్కరించడం అన్ని శాఖల బాధ్యత అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అన్నప్రసాద వితరణ



**కోదాడ(నినాదం):** తెలంగాణ శబరిమలగా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి సూచనలతో 58 రోజులపాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా 28వ రోజు శనివారం 240పైగా అయ్యప్ప మాలదారులు పాల్గొని బిక్షను స్వీకరించారు. అన్న ప్రసాద దాతలుగా కోదాడ పట్టణానికి చెందిన బుడగం రాజేష్ కుమార్ సుజాత దంపతులు వారి కుమార్తెలు దుహిత హర్షిత వ్యవహరించారు. అదేవిధంగా శ్రీరంగం నిశాంత్ జన్మదినం పురస్కరించుకొని తల్లిదండ్రులు శ్రీరంగం కార్తీక్ పద్మజ సోదరులు శ్రీరంగం ప్రీతంలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పందిరి వీరయ్య,అర్వపల్లి సత్యనారాయణ, మద్రు సంతోష్,సంగబోయిన అంతయ్య, గరిడేపల్లి ఉపేందర్,పి. నరసింహారావు, ఐ. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల పర్యటనకు ఏర్పాట్లు చేయాలి

**కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఈ నెల 08 నుంచి 15 వరకు వారం రోజుల పాటు జిల్లా పరిధిలోని పలిమెల, మహా ముత్తారం మండలాల్లో సివిల్ సర్వీసెస్ అధికారుల బృందం పర్యటించనున్న నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముస్సోరి నుండి మొత్తం 12 మంది సివిల్ సర్వీసెస్ అధికారులు పర్యటన నిమిత్తం జిల్లాకు రానున్నారని, పలిమెల, మహా ముత్తారం మండలాల్లో వసతి, భోజన సౌకర్యాలు ముందస్తుగా సిద్ధం చేయాలని సూచించారు. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల పరిశీలన ఉంటుందని సంబంధిత శాఖలు విభాగాలవారీగా నోట్స్ సిద్ధం చేయాలని సూచించారు. గ్రామాల ఫీల్డ్ విజిట్ అనంతరం అధికారులు పర్యటనపై ఫీడ్ బ్యాక్, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ కోసం నివేదికలను తయారుచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బాధితులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలమేల మండలం సెక్షన్ అధికారి జాలింషా మృతికి కారకులైన డిఎఫ్ఓ నవీన్ రెడ్డి, ఎఫ్ డి ఓ సందీప్ రెడ్డి లను విధుల నుండి తొలగించడంతో పాటు అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ మాట్లాడుతూ డీఎఫ్ఓ ఎఫ్‌డిఓ వారం రోజులుగా సెక్షన్ అధికారి పై మానసికంగా ఆర్థికంగా ఒత్తిడి చేసి హత్య చేశారని వీరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఓ రైతు పోడు చేయాలని ఉద్దేశంతో 22 చెట్లను నరికి వేయగా డీఎఫ్ఓ నవీన్ రెడ్డి సెక్షన్ అధికారి అయిన జాలింషా పై 80 వేలు ఫైన్ వేశారని, తనను సస్పెండ్ చేస్తానని బెదిరించాడని, మరోవైపు ఎఫ్డీఓ సందీప్ రెడ్డి టీం బెదిరించి నిన్ను సస్పెండ్ చేస్తామని వేధించారని ఈ ఇద్దరి అధికారుల మధ్య ఒత్తిడి తట్టుకోలేక గోండు ఆదివాసి ఉద్యోగి అయిన జాలింషా మానసిక హత్యకు కారణమైన అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అటవి శాఖలో గిరిజన ఉద్యోగులు అంటే ఈ ఇద్దరు అధికారులకు గిట్టదని మీనాజీపేట్, దూదేకులపల్లె, అడివిశాఖ చెందిన గిరిజన సెక్షన్ అధికాతులను బీట్ అధికారులకను సస్పెండ్ చేశాడని పేర్కొన్నారు. భూపాల్ పల్లి జిల్లాలో డీఎఫ్ఓ చేసే ఆగడాలను తట్టుకోలేక భయాందోళనకు గురవుతున్నారని ఈ ఇద్దరు అధికారులపై సమగ్ర విచారణ జరిపించి విధులనుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం పుష్కరాల సమయంలో అభివృద్ధికి 30 లక్షలు కేటాయించగా డిఎఫ్ఓ సుమారు ఐదు లక్షల పని చేయించి 25 లక్షలు స్వాహా చేశాడని అదేవిధంగా టైగర్ స్కీం క్రింద జిల్లాకు 20 లక్షల నిధులు కేటాయించగా ఐదుగురు వాచర్లను నియమించాలే కానీ ఎటువంటి నియామకాలు జరపకుండానే ఆ నిధులను స్వాహా చేశాడని పేర్కొన్నారు. జిల్లాలో అటవీ శాఖ కు చెందిన 9 రేంజ్ కార్యాలయాలు ఉన్నాయని ఎండాకాలంలో ఫైర్ స్కీం కింద ఒక్క రేంజ్ కు నాలుగు లక్షలు ప్రభుత్వం కేటాయించగా ఒక రేంజ్ లో ఒక జీపు ఐదుగురు వాచర్లను నియమించవలసి ఉండగా ఆ నియామకాలు లేకుండానే తొమ్మిది రేంజ్ కార్యాలయాల్లో డిఎఫ్ఓ ఆధ్వర్యంలో నిధులు స్వాహా అయ్యాయని పేర్కొన్నారు. భూపాల్ పల్లి డిఎఫ్ఓపై విజిలెన్స్ అధికారులతో సమగ్ర విచారణ జరిపించి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ముకులోత్ శ్రీనివాస్ నాయక్. హట్కర్ అక్కిరామ్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు, అజ్మీరా సమ్మయ్య నాయక్ మలహర్ మండల అధ్యక్షులు , రేవెల్లి లక్ష్మణ్, . పాల్గొన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ




**నూతనకల్, నవంబర్ 3 (నినాదం):** రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం పిలుపుమేరకు నవంబర్ 7వ తేదీన జరుగు సమావేశానికి మండల కేంద్రంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు మల్లయ్య ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు.ఆయన మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న పెన్షన్ బెనిఫిట్ వెంటనే విడుదల చేయాలని నగదు రహిత వైద్య చికిత్స అందించాలని ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ,కృష్ణయ్య, నారాయణరెడ్డి,అలీ,లక్ష్మయ్య, జగన్ మోహన్,తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**దళారులను నమ్మి మోసపోవద్దు**

**ఎమ్మార్వో జక్కర్తి శ్రీనివాస్ బాలం నరసింహ**



**మునుగోడు, నవంబర్ 3 (నినాదం):** మునుగోడు నియోజకవర్గం.మర్రిగూడ మండలంలోని శివన్నగూడ రైతుసేవా సహకార సంఘం లిమిటెడ్ (ఎఫ్ఎస్సిఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, ధాన్యం కొనుగోలు కేంద్రాలను మర్రిగూడ తాసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు ఎఫ్ఎస్సిఎస్ చైర్మన్ బాలం నరసింహతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రానికి వచ్చి వరి ధాన్యంను అమ్ముకోవాలన్నారు. ప్రభుత్వం మద్దతు ధర 'ఎ' గ్రేడ్ కు రూ/- 2389, బి గ్రేడ్ కు రూ/- 2369 ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో, మానిటరింగ్ ఆఫీసర్ శరత్, మండల వ్యవసాయ అధికారి మల్లేష్ , వ్యవసాయ విస్తరణ అధికారులు అరుణ, సుజాత, సంఘ సిఈఓ మధు, సంఘం డైరెక్టర్లు, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెగ్యులర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిని నియమించండి

**గ్రామ సమస్యలను పరిష్కరించాలని**

**కలెక్టర్, డి.పి.ఓలకు వినతిపత్రం అందజేత**



**మునుగోడు, నవంబర్ 3 (నినాదం):** మునుగోడు నియోజకవర్గం,మర్రిగూడ మండలం. దామెర భీమనపల్లి గ్రామంలో, నిత్యం నెలకొనే ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, మునుగోడు నియోజకవర్గ విద్యార్థి ఉద్యమ నాయకుడు మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు అన్నారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం లో సోమవారం , కలెక్టర్ ఇలా త్రిపాఠి ని మరియు జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య లను కలిసి గ్రామ ప్రజల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి చర్చించారు. ఈ సందర్భంగా, సిలివేరు విష్ణు మీడియాతో మాట్లాడుతూ, ప్రస్తుతం వర్షం కుండపోత గ కురుస్తున్న నేపథ్యంలో, రోడ్లు జలమయమై డ్రైనేజ్ లేక చెత్త పేర్కొని పోవడం జరుగుతుందని, దానివలన దుర్వాసన వెద జల్లుతు దోమలు, ఈగలు వాలి ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇంచార్జి కార్యదర్శి కావడంతో, రెండు గ్రామాల పని ఒత్తిడి అధిక భారం పడడంతో ప్రజలకు అందుబాటులో ఉండలేకపోతున్నాడని గ్రామ సమస్యలను పట్టించుకోకపోవడం వలన గ్రామంలో పారిశుధ్యం లోపిస్తుందని అన్నారు. గ్రామ ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని మేజర్ గ్రామ పంచాయతీకి రెగ్యులర్ గ బాధ్యతల ను నిర్వర్తించే కార్యదర్శిని నియమించి ఎప్పటికప్పుడుగా సమస్యలను పరిష్కరించే విదంగా చర్యలు తీసుకోవాలని ఆయన వినతిలో కోరారు.

## సెట్విన్ ఆధ్వర్యంలో వృత్తిపరమైన శిక్షణ

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్లగొండ ప్రతినిధి నవంబర్ 3 (నినాదం):** పది,ఇంటర్ చదువు తర్వాత విద్యార్థులు ఉపాధి అవకాశాలు పొందేందుకుగాను సెట్విన్ ఆధ్వర్యంలో వృత్తిపరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుల స్వీకరణ అనంతరం ఆమె జిల్లా అధికారులతో మాట్లాడుతూ సెట్విన్ ద్వారా కల్పించే వృత్తిపరమైన కోర్సుల శిక్షణ లో భాగంగా ఈనెల 4న నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని రామ్ నగర్ అల్పసంఖ్యాక వర్గాల రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రారంభిస్తున్నట్లు ఆమె తెలిపారు. సెట్విన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ తరగతులకు నామమాత్రపు ఫీజు చెల్లించి వలసి ఉంటుందని, ఎవరైనా ఫీజు చెల్లించలేని పరిస్థితిలో ఉన్న అతి పేద విద్యార్థులకు ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందిస్తామని ఆమె వెల్లడించారు సెట్విన్ ఇచ్చే శిక్షణ కోర్సులలో భాగంగా సుమారు( 26) రకాల కోర్సులు ఉన్నాయని, వాటిలో కంప్యూటర్ కోర్సులు, మహిళలకు ఉద్దేశించిన ప్రత్యేక కోర్సులు, ఎడ్యుకేషన్ కోర్సులు, టెక్నికల్ కోర్సులు ఉన్నాయని , ఇవన్నీ 3 నుండి 6 నెలల స్వల్పకాల వ్యవధి శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని, వీటిలో శిక్షణ పొందడం ద్వారా 10, ఇంటర్మీడియట్ వంటి విద్య పూర్తయిన వెంటనే ఏదైనా రంగంలో ఉపాధి పొందేందుకు అవకాశం ఉంటుందని, శిక్షణ పొందిన వారికి సెట్విన్ ద్వారా సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని ఆమె వెల్లడించారు. జిల్లాలో ఉన్న రెసిడెన్షియల్ కె జి బి వి పాఠశాలల విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, చండూరు, దేవరకొండ ఆర్డిఓలు శ్రీదేవి, రమణారెడ్డి, జిల్లా అధికారులు ఉన్నారు.

## బస్సు ప్రమాద ఘటనపై మాజీ ఎమ్మెల్యే తీవ్ర దిగ్భ్రాంతి

**మునుగోడు, నవంబర్ 3 (నినాదం):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో ఆర్టీసీ బస్సును టిప్పర్ ఢీకొన్న ఘోర రోడ్డు ప్రమాదంలో 21 మంది అమాయక ప్రాణాలు కోల్పోవడం ఎంతో విషాదకరం, కలచివేసే విషయం. ఈ భయానక ఘటనపై నేను తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నట్లు మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబాలకు ధైర్యం కల గాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి అత్యుత్తమ వైద్య సదుపాయాలు అందించడానికి ప్రభుత్వం అన్ని చర్య లు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, ఈ దుర్ఘట నలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు తక్షణ ఆర్థి కసహాయం అందించి వారిని ప్రభుత్వం ఆదుకోవా లని కోరారు. ప్రజల ప్రాణభద్రత కోసం రహదా రులపై కఠినచర్యలు తీసుకోవడం అత్యవసరమని ప్రభుత్వానికి సూచించారు.



## నిర్భయంగా పోలీస్ సేవలు వినియోగించుకోవాలి

**ఎస్పీ కిరణ్ ఖరే**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించి జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 16 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను విని, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చట్టబద్ధ పరిష్కారం ద్వారా ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత దగ్గరగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. అలాగే, ప్రతి సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్స్‌ను వెంటనే విడుదల చేయాలి




**మిర్యాలగూడ, నవంబర్ 3 (నినాదం):** బకాయిపడ్డ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్‌ల ను వెంటనే విడుదల చేయాలని సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని విజేత డిగ్రీ కళాశాలలో ప్రయివేటు కళాశాలల యాజమాన్యాలు ప్రకటించిన నిరవధిక బంద్ కు మద్దతు తెలుపుతూ బంద్ కొనసాగించారు. నాలుగేళ్లుగా ఆయా ప్రభుత్వాలు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ లు ఇవ్వక పోవడం వలన విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారింది.అధ్యాపకుల జీవితాలు దిక్కు తోచని స్థితిలోకి నెట్టి వేయబడ్డాయి. యాజమన్యాలు అర్ధాంతరంగా కళాశాలలను మూసుకోవలసి వచ్చింది. ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నెరవేరని సందర్భంగా కళాశాల విద్యార్థులు స్వచ్ఛందంగా తరగతులు బహిష్కరించారు. అలాగే భవిష్యత్‌లో నిర్వహించబోయే పరీక్షలు, ప్రాక్టికల్స్‌లను కూడా నిర్వహించలేమని యాజ మాన్యాలు ప్రకటించాయి. అధ్యాపకులు, విద్యార్థులు వీధుల వెంట తిరుగుతూ బకాయి పడ్డ రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్‌లను విడుదల చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు దిక్కులు పిక్కటిల్లెలా నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుకు ర్యాలీగా వెళ్లి వినతిపత్రం అందజేశారు.ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ధనుంజయ సార్, వైస్ ప్రిన్సిపాల్ మధు, చారి ,యాదయ్య దుర్గయ్య ,హరి,ప్రభాకర్ రమేష్, రాజారాం ,సతీష్ వీరయ్య, చారి జ్యోతి,సైదమ్మ , శ్రీరాం, స్వామి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చట్ట ప్రకారం దత్తత తీసుకోవాలి

**మిర్యాలగూడ నవంబర్ 3 (నినాదం):** మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ సిడిపిఓ మమత మేడం ఆదేశానుసారం గూడూరు అంగన్వాడి సెంటర్ లో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో సూపర్వైజర్ ఎస్ రాధిక మాట్లాడుతూ గ్రామంలో ఎవరు కూడా శిశు విక్రయాలు చేయొద్దని, బాల్యవివాహాలు చేయొద్దని, పిల్లలు లేనివారు చట్ట ప్రకారం దత్తత తీసుకోవాలని, మొదటిసారి లేదా రెండవసారి ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులు గృహ సందర్శన చేసి ఆడపిల్లలను భారంగా భావించవద్దు అని., అలాగే కిశోర బాలికలు స్కూల్ డ్రాప్ అవుట్ ఎవరు కావద్దని తెలియ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు లక్ష్మి కిష్టమ్మ ఆయమ్మ రాములమ్మ గర్భిణీలు బాలింతలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఏఐ ల్యాబ్ ద్వారా పిల్లల విద్యా ప్రమాణాలు పెంపొందించాలి



**పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్-03 (నినాదం):** ఏ.ఐ ల్యాబ్ ద్వారా పిల్లల విద్యా ప్రమాణాలు పెంపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం పెద్దపల్లి మండలం రంగాపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికం గా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,పాఠశాలల్లో 3 నుంచి 5వ తరగతి విద్యార్థు లు కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఏ.ఐ కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించారు. ఏ.ఐ సాంకేతికతను వినియోగించుకుంటూ తరగతి గదిలో సీ గ్రేడ్ పిల్లలకు ఆంగ్లం,తెలుగు, గణితం సులభంగా నేర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఏ.ఐ టూల్స్ వినియోగం వల పిల్లలలో వచ్చిన ఇంప్రూవ్మెంట్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట టీచర్ స్నేహ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 8లోపు క్రీడా, యువజన సంఘాల రిజిస్ట్రేషన్ పత్రాలు సమర్పించాలి

### -యువజన క్రీడా శాఖ అధికారి సురేష్

**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 03 (నినాదం):** నవంబర్ 8 లోపు క్రీడా, యువజన సంఘాల రిజిస్ట్రేషన్ పత్రాలు సమర్పించాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఎ.సురేష్ సోమవారం ఒక ప్రకటనలు తెలిపారు. తెలం గాణా క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లాలోని రిజిస్టర్ కాబడిన వివిధ క్రీడా, యువజన సంఘాలకు సంబందించిన రిజిస్ట్రేషన్ పత్రాలను నవంబర్ 8 సాయంత్రం 5 గంటల లోపు జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి కార్యాలయం. మొదటి అంతస్తు రూం.నెంబర్ 225, జిల్లా సమీకృత కార్యాలయం పెద్దపల్లి నందు సమర్పించగలరని, మరిన్ని వివరములకు ఫోన్ నెంబర్ 9989090097 నందు సంప్రదించాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఎ.సురేష్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మోహన్ చారి



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్03(నినాదం):** తెలంగాణ విశ్వబ్రాహ్మణ సం ఘం రాష్ట్ర కార్యదర్శిగా బెజ్జం కి మోహన్ చారి సోమవారం నియమితుల య్యారు.ఈ మేరకు నియామకపత్రాన్ని జిల్లా అధ్యక్షుడు కట్ట రాజనం దంచారి అందించారు. ఈ సందర్భంగా మోహన్ చారి మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శి వేములవాడ మదన్ మోహన్ చారి, చొల్లేటి కృష్ణమాచారి, జిల్లా అధ్యక్షుడు కట్ట రాజనందంచారి, ప్రధాన కార్యదర్శి నాగుల మల్యాల కుమారస్వామి, నాగవల్లి శ్రీమన్నారాయణకు కృతజ్ఞత లు తెలిపారు. సంఘ బలోపేతానికి తనవంతు కృషి చేస్తామని మోహన్ తెలిపారు.

## ఐకెపి భవన నిర్మాణంపై ఫిర్యాదు



**ధర్మారం నవంబర్ 3 (నినాదం) :** మండలంలోని నంది మేడారం గ్రామంలో ఐకెపి భవన నిర్మా ణానికి కేటాయించిన స్థలంలో కాకుండా ఉద్దేశ పూర్వకంగా స్థా నిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ జెండా గద్దె వద్ద శంకుస్థాపనకు సంబంధించిన శిలా ఫలకం కోసం గద్దెను నిర్మించడాన్ని నిరసిస్తూ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై కి మరియు మండల అభివృద్ధి అధికారికి, కి పిర్యాదు బి ఆర్ ఎస్ నాయకులు చేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ స్థానిక కాంగ్రెస్ నాయకులు కావాలనే మా పార్టీ జెండా గద్దె వద్ద శంకుస్థాపనకు సంబంధించిన గద్దెను ఉద్దేశ పూర్వకంగా నిర్మించారని, బి ఆర్ ఎస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలకు వ్యతిరేకం కాదని, కానీ స్థానిక కాంగ్రెస్ నాయకులు అత్యుత్సాహంతో ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, అన్నారు.

# భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### కలెక్టర్ వెంకటేష్ ధోత్రే




**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 03(నినాదం):** భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి జిల్లాలోని తహసిల్దార్లతో జూన్ మీటింగ్ నిర్వహించారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన, సాదా బైనమా, లావుని పట్టా, ప్రభుత్వ భూములు, నిషేధిత భూములు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, వివిధ ధ్రువపత్రాల జారీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులతో సరిచూసి త్వరగా పరిష్కరించే దిశగా నిబంధనల ప్రకారం చర్యలు తీసు కోవాలని తెలిపారు. సాదా బైనమాలకు సంబంధించి రికార్డులతో సరి చూసి నోటీసులు జారీ చేయాలని, 22- ఎ లో భాగంగా వివిధ అభివృద్ధి పనుల కొరకు సేకరించిన భూములు లావుని పట్టా, నిషేధిత, ప్రభుత్వ భూముల జాబితాలో నమోదు చేయాలని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ కొరకు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హు లైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని తెలి పారు. వివిధ రకాల ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మండలాల వారీగా సమీక్షించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ జాస్టిన్ జోల్, తహసీల్దార్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని వినతి



**కోదాడ(అనంతగిరి)నినాదం:** తెలంగాణ ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ ఇచ్చిన ప్రకారం 42 శాతం రిజర్వేషన్లను విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో అమలు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల అధ్యక్షుడు ఇర్మియా అన్నారు. బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం బీసీ నేతలతో కలిసి ఎమ్మార్వో హిమబిందుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఇర్మియా మాట్లాడుతూ ...42 శాతం రిజర్వేషన్లో ఉప వర్గీకరణ చేసి, అత్యంత వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం జరిగేలా జరిగేలా చూడాలన్నారు. రాష్ట్రంలోనే అన్ని నామినేటెడ్ పోస్టులు, కమిషన్లు, బోర్డులు, సలహా మండల్లో 90 శాతం బిసి ఎస్సి, ఎస్టి లకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్వో కు పలు డిమాండ్లతో వినతిపత్రం ఇచ్చినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సైదా బాబు, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు రంజిత్ నరేష్ సాయి లాకేష్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేయాలి



**మంథని నవంబర్ 3 (నినాదం):** మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఉత్తమ ఫలితాలు సాధనకు అధ్యాపకులు, విద్యార్థులు సమిష్టిగా కృషి చేయాలని పెద్దపెల్లి జిల్లా నోడల్ ఆధికారిని కల్పన సూచించారు. సోమవారం మంథని పట్టణంలోని బాలుర, బాలికల ప్రభుత్వ జూనియర్, తెలంగాణ గిరిజన,సంక్షేమ గురుకుల బాలికల కళా శాలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఫలితాలపై చర్చించారు. త్వరగా సిలబస్ పూర్తి చేసి రివిజన్ కు ఎక్కువ సమయం కేటాయించాలన్నారు. వార్షిక పరీక్షల టైం టేబుల్ విడుదలైన నేపథ్యంలో పరీక్షల పట్ల అప్రమ త్తంగా ఉండాలన్నారు. విద్యార్థులకు ముఖ గుర్తింపు ద్వారా హాజరు శాతాన్ని పరిశీలించడం జరుగుతుం దన్నారు .కళాశాలకు హాజరు కాకపోతే పరీక్ష ఫీజు చెల్లింపు సమయంలో ఇబ్బందులు పడాల్సి వస్తుంద న్నారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి పరీక్షల్లో విజయం సాధించేలా అధ్యాపకు లు కృషి చేయాలన్నారు. విద్యార్థులకు ఈ సమయం ఎంతో కీలకంగా ఉంటుందని, సద్వినియోగం చేసుకుంటే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించిన అనంతరం రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ తోడెంగ శ్రీలత, అధ్యాపకులు ,సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో అదనపు తహసీల్దార్‌కు వినతి




**సుల్తానాబాద్, నవంబర్ 03(నినాదం):** బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం అదనపు తహసిల్దార్ అన్నపురెడ్డి రాకేష్ కు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిసి, ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా కో కన్వీనర్ ఆరేపల్లిజై కార్ బాబు, మాతంగి రేవంత్, పొన్నం చంద్రయ్య గౌడ్, న్యాతరి శ్రీనివాస్, క్యాదాసి రమేష్ సంకెనపల్లి ల క్ష్మణ్,తది తరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీసీలకు 42% విద్య ఉద్యో గాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు. రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో 9వ షెడ్యూల్ లో చేర్చేందుకు కేం ద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. 42 శాతం రిజర్వేషన్లలో ఉప వర్గీకరణ చేసి, అ త్యంత వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యా యాన్ని అందించాలన్నారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ ప్రకారం బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ప్రతి సంవత్సరం, 20వేల కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించిన, 9200 కోట్లలో కేవలం, 2068 కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. విద్యా ఉపాధి ఆర్థిక అభివృద్ధి కోసం 40,000 కోట్లు తక్షణమే ఖర్చు చేసి, కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ లన్నింటిని నెరవేర్చాలని కోరారు. అన్ని నామినే టెడ్, కమిషన్ బోర్డులలో, సలహా మండలలో 90% బీసీ ఎస్సీ ఎస్టీలకు ప్రాతినిధ్యం కల్పించాలని మాతంగి రేవంత్, ఆరేపల్లి జైకర్ బాబు, న్యా తరి శ్రీనివాస్, పొన్నం చంద్రయ్య గౌడ్, సంకెనపల్లి లక్ష్మయ్య,క్యాదాసి రమేష్ డిమాండ్ చేశారు.

## క్రైస్తవుల సమాధులకు కేటాయించిన భూమికి రక్షణ కల్పించాలి



**మంథని టౌన్ నవంబర్ 03 (నినాదం):** మంథని నుంచి కాటారం వెళ్లే ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న మంథని శివారులోని సర్వే నెంబర్ 314 లోని 34 గుంటల భూమిని గతంలో ప్రభుత్వం క్రైస్తవుల సమాధులకు కేటా యించిందని ఆ భూమికి హద్దులు చూపించి రక్షణ కల్పించాలని మంథని నియోజకవర్గ పాస్టర్స్ సహవాసం కార్యదర్శి కె అశోక్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రిస్టియన్ సమాధులకు కేటాయించిన భూమిపై ఓ వ్యక్తి సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులను ఆయన ఖండించారు. ఆ పోస్టులో క్రిస్టియన్ల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పోస్ట్ చేసిన వ్యక్తి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని, లేనిపక్షంలో చట్ట ప్రకారం వెళ్తామన్నారు. క్రైస్తవ మత పెద్దగా ఉంటూ ఎంతో ఉన్నతమైన వృత్తిని అడ్డం పెట్టుకొని సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వ్యక్తికి వత్తాసు పలకడం దౌర్భాగ్యం అన్నారు. గొర్రె తోలు కప్పుకున్న తోడేలు లాగా వ్యవహరించే అతన్ని క్రైస్తవ సంఘానికి దూరం పెట్టాలని క్రైస్తవ సమాజాన్ని ఈ సందర్భంగా కోరారు. అధ్యక్షుడు ఐ డేవిడ్, ఉపాధ్యక్షులు ఎస్ జయరాజ్, సహాయ కార్యదర్శి పి జోషి, కోశాధికారి ఏ దైవ కృపాకర్, సభ్యులు ఎం నవీన్, సిహెచ్ సుదర్శన్, కే జోసఫ్, వి డేవిడ్, ఎల్ ప్రభాకర్ రాజు, ఎం జాకర్యా, జె రాజకుమార్ లు పాల్గొన్నారు.

## శివ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 03(నినాదం):** స్ఫూర్తి మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రంలో మానసిక వికలాంగులకు శివ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదానము మరియు పండ్లు పంపిణీ చేశారు.ముందు ముందు ఇలాంటి సామాజిక కార్యక్రమాల్లో పాలు పంచుకోవ డానికి, శివశక్తి ఫౌండేషన్ వారు ఎప్పుడు ముందు ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి శిక్షణ కేంద్రం వారి బృందము మరియు శివశక్తి ఫౌండేషన్ బృందము పాల్గొనడం జరిగింది.శివశక్తి ఫౌండేషన్ వారు రమేష్,రజిత, భుజందర్,వెంకటేష్ పాల్గొన్నారు.

## యువకుడి గల్లంతుపై మాజీ ఎమ్మెల్యే ఆరా



**మంథని నవంబర్ 3 (నినాదం):** మంథని గోదావరి నదిలో యువకుడి గల్లంతుపై మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరా తీశా రు. మంథని పట్టణం లో మర్రివాడ కు చెందిన రావికంటి సాయి గోదావరినదిలో స్నానం చేసేందుకు నదిలో దిగి గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ యువకుడు గల్లంతైన గోదావరినది తీరాన్ని సందర్శించి పరిస్థితిని పర్యవేక్షించారు. యువకుడు నదికి ఎందుకు వచ్చాడని తెలుసుకున్న ఆయన యువకుడి కుటుంబసభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. అలాగే గాలింపు చర్యలు చేపట్టిన అధికారులు, సిబ్బందితో మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గాలింపు చర్యలు మరింత ముమ్మరం చేయాలని రెస్క్యూ టీం సిబ్బందిని కోరారు.

## క్రైస్తవ సమాధుల స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి



**మంథని నవంబర్ 3 (నినాదం):** మంథని పట్టణంలోని క్రైస్తవ సమాధుల స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు డేవిడ్, జయరాజు, అశోక్, జోషి లు కోరారు. సోమవారం మంథని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మంథని పట్టణంలోని సర్వే నెంబర్ 314 లో ప్రభుత్వం 34 గుంటల స్థలాలు క్రైస్తవ సమాధుల స్థలానికి కేటాయించారని స్థలానికి ప్రభుత్వ రక్షణ కల్పించాలని వారు కోరారు అక్రమ నిర్మాణాన్ని పాల్పడ్డ వ్యక్తులను సపోర్ట్ చేస్తూ ఒక న్యాయవాది పోస్ట్ పెట్టడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఈ విలేకరుల సమావేశంలో పాస్టర్లు నవీన్ సుదర్శన్ రాజకుమార్ జకరయ్య ప్రభాకర్ రాజు డేవిడ్ లు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి

### ఏసీపీ ఎం. రమేష్



**గోదావరిఖని నవంబర్3** పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వాకంగా వ్యవహారించాలని గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఏసీపీ అంతర్గం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న ఏసీపీ గకి పోలీస్ అధికారులు ముందుగా పుష్పగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. ఈ తనిఖీల్లో భాగంగా ఏసీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏసీపీ మాట్లాడుతూ. ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతో పాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది" అని ఏసీపీ తెలిపారు .రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, అంతర్గం ఎస్ఐ వెంకట్ ఉన్నారు.

## తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షున్ని కలిసిన ఐలయ్య యాదవ్



**సుల్తానాబాద్, నవంబర్ 03(నినాదం):** సుల్తానాబాద్‌లో తెలంగాణ జాగృతి జిల్లా అధ్య క్షులు కొధటి శ్రీనివాసరావును పెద్దపల్లి జిల్లా నా యకులు బొంకూరి ఇలయ్య యాదవ్, అభి, అజ య్, శంకర్, శ్రీనివాస్ లు మర్యాదపూర్వకంగా కలి సి శాలువాతో ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు.

## విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు 90% అందించాలి

### కలెక్టర్ కోయ శ్రీహర్ష

### విద్యా ప్రమాణాల పెంపుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్



**పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్-03 (నినాదం):** ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివే పిల్లలలో కనీసం 90% విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించాలని, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యా ప్రమాణాల పెంపు పై సుల్తానాబాద్, ముత్తారం, జూలపల్లి, ధర్మారం ఎలిగేడు,కమాన్ పూర్ మండలాలకు సంబంధించిన ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ల హెడ్ మాస్టర్ లతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో కనీసం 90% విద్యా సంవత్సరం ముగిసే నాటికి విద్యా ప్రమాణాలు కలిగి ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక తరగతులలో చదివే విద్యార్థులకు ప్రతి రోజు కనీసం అర గంట సమయం తెలుగు, ఇంగ్లీషు పట్టణం స్కిల్స్ పెంపు పై దృష్టి సారించాలని అన్నారు. పిల్లలకు చదవడం అలవాటు అయ్యే విధంగా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. తరగతి గదిలో ఎలా చదవాలి అనే అంశాన్ని పిల్లలకు వివరించాలని, పాఠశాలల్లో గోడల పై ప్రతిరోజు ఒక కొత్త పదం రాసి పిల్లలకు నేర్పుతూ వారి వొకాబులరీ పెంచాలని అన్నారు. పిల్లలు కనీస విద్యా ప్రమాణాల పెంపు పట్ల పాఠశాలలు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు నెల వారి లక్ష్యాలు నిర్దేశించుకొని పని చేయాలని అన్నారు. లెక్కలకు సంబం ధించి పిల్లలకు మల్టిప్లికేషన్, డివిజన్ రావడం లేదని, దీనిపై ఉపాధ్యా యులు దృష్టి సారించి పిల్లలకు అర్థమయ్యే విధంగా నేర్పాలని అన్నారు.ప్రతి పాఠశాల రెగ్యులర్ గా సమావేశాలు నిర్వహించుకుంటూ వాటి పురోగతిని రివ్యూ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావే శంలో పాఠశాలల హెడ్ మాస్టర్ లు ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కువ నీరు నిలిచిన ప్రాంతాలను సర్వే చేయాలి



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 03(నినాదం):** జిల్లాలో 2.50 హెక్టర్ల కంటే ఎక్కువ నీరు నిలిచిన ప్రాంతాలను సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి రెవెన్యూ, నీటిపారుదల, అటవీ, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ అధికారులతో సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం నీటి సంరక్షణపై తీసుకోవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2.50 హెక్టర్ల విస్తీర్ణం కంటే ఎక్కువగా ఉన్న నీటి వనరులు దాదాపు 150 వరకు ఉన్నాయని, వాటిని సర్వే చేసి మ్యాప్ లు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ నీటి వనరులు నిండడానికి గల పరిసర ప్రాంతాలు, క్యాచ్ మెంట్ ఏరియాలను సర్వే చేయాలని తెలిపారు. ఎక్కువగా నీటిపారుదల శాఖ పరిధిలో చెరువులు ఉన్నాయని, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో సర్వే ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు.డిప్యూటీ కలెక్టర్ జాస్టిన్ జోల్, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, నీటిపారుదల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గుణవంతు రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల సదుపాయాలు ఆన్లైన్లో నమోదు చేయాలి

### కాగజ్ నగర్ మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్



**కాగజ్ నగర్ నినాదం నవంబర్ 3 :** కాగజ్ నగర్ మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు యుడైస్ పై శిక్షణా కార్యక్రమం మండల విద్య వనరుల కేంద్రంలో కాగజ్ నగర్ నందు మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్లు, కిచెన్ షెడ్లు, కిచెన్ గార్డెన్ పాఠశాల గ్రంథాలయంల వివరములు యుడైసు నందు ఆన్లైన్లో నమోదు సరియైన విధంగా నమోదు చేయాలని సూచించారు. ఇట్టి వివరాలను ఈనెల 10వ తారీకు లోపల నమోదు చేసి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చిలుకూరి సత్యనారాయణ, అనురాధ భాయి, పరస చంద్రశేఖర్ తాటి రవీందర్, వరలక్ష్మి రిసోర్స్ పర్సన్ బాలకృష్ణ, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిసిఓ మహేష్ ఎంఐఎస్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం





**అందుబాటులో సీసీఐ కొనుగోలు కేంద్రాలు**

**పత్తి రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**వేములవాడ, నవంబర్ 03 (నినాదం) :** రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ అర్బన్ మండలం నాంపల్లిలోని లక్ష్మి నరసింహ కాటన్ ఇండస్ట్రీస్, సంకేపల్లిలోని లక్ష్మి ఇండస్ట్రీస్, కోనరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో శ్రీ కావేరి కాటన్ ఇండస్ట్రీస్ సీసీఐ కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. జిల్లాలోని పత్తి రైతులకు ఇబ్బందులు కలుగకుండా, మద్దతు ధర వచ్చేలా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో మాట్లాడడంతో స్థానికంగా సీసీఐ కొనుగోలు కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు. జిల్లాలో సీసీఐ ఆధ్వర్యంలో ఐదు జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని, వేములవాడ పరిధిలో రెండు, కోనరావుపేట మండలంలో ఒకటి, ఇల్లంతకుంట మండలంలో రెండు ఉన్నాయని తెలిపారు. రైతులు తమ సమీపంలోని ఆయా సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయించి మద్దతు పొందాలని పిలుపు నిచ్చారు. పత్తి నాణ్యత ఆధారంగా క్వింటాలుకు రూ. 7689 నుంచి 8110 మద్దతు ధర ఉందని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని, వారి సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. 20 నెలల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ. లక్ష కోట్లకు పైగా రైతు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు వెచ్చించిందని వెల్లడించారు. 20 వేల కోట్లకు పైగా రుణమాఫీ రైతులకు చేసిందని తెలిపారు. సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాలకు అదనంగా రూపాయల 500 అందజేస్తుందని వివరించారు. ఇప్పటికే జిల్లాలోని ఆయా మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు దాన్యం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోళ్లు చేయాలని సూచించారు. ఈ ప్రాంత సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు నిధులు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలోని కాలువలు ఇతర పనులు పూర్తి చేసేందుకు దాదాపు 300 కోట్లు పైగా ప్రజా ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధికి సీఎం శంకుస్థాపన చేశారని, పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఈ ఏడాది 46 వేల ఎకరాల్లో పత్తి సాగు చేశారని, జిల్లాలో 5 లక్షలకు పైగా క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు. కపాస్ కిసాన్ లో రైతులు స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. సీసీఐ, మార్కెటింగ్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో రైతులకు వసతులు కల్పించాలని ఆదేశించారు. ఏఎంసీ చైర్మన్లు రొండి రాజు, కచ్చకాయల ఎల్లయ్య, వేముల వాడ ఆర్డీవో రాధాభాయ్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బే గం, జిల్లా మార్కెటింగ్ శాఖ అధి కారి ప్రకాష్, సీసీఐ సీపీఓ రఘు రామ్ తహసీల్దార్లు విజయ్ ప్రకాశ్ రావు పాల్గొన్నారు

# సూర్యాపేటలో యాంకర్ అనసూయ సందడి

**సూర్యాపేట ప్రతినిధి నవంబర్ 3 (నినాదం):** సూర్యాపేట పట్టణంలో జబర్దస్త్ యాంకర్ , నటి అనసూయ భరద్వాజ్ సందడి చేశారు. సోమవారం పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన మణి ముఖుర్ నూతన బంగారు నగల దుకాణాన్ని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మగువలు మెచ్చే వివిధ రకాల ఆభరణాలను , డిజైన్లు అందుబాటులో ఉన్నాయని సూర్యాపేట పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తనకు సూర్యాపేట పట్టణం అంటే ప్రత్యేకమైన అభిమానమని ఇక్కడి ఆహారపు అలవాట్లు తనకెంతో ఇష్టమని తెలిపారు. ఈ కార్యక్రమంలో యజమాని గట్ల కిషోర్ ఉమామహేశ్వరి సాయి కిరణ్ చాందిని మాజీ కౌన్సిలర్లు కక్కిరేణి శ్రీనివాస్, ఎలిమినేటి అభినయ్, చల్ల లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**అదనపు కలెక్టర్ వేణు**

**ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్**



**పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్ 03 (నినాదం):** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని,ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పాలకుర్తి మండలం కుక్కల గూడూరు గ్రామానికి చెందిన గుండ.రమేష్ తను కల్లు గీత కార్మికుడనని ప్రమాదవశాత్తు శాశ్వత వైకల్యం కలిగిందని తనకు పరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎక్సైజ్ శాఖకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన బి. రవికుమార్ ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటీకి రాస్తూ అవకాశం మేరకు పరిశీలించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి మండలం తురకల మద్దికుంట గ్రామానికి చెందిన ఎం. సమ్మక్క ఒంటరి మహిళ ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోగా డి ఆర్ డి ఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు.పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన డి.శంకరయ్య హనుమాన్ దేవాలయం దగ్గర రెండు బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది చేస్తున్నారని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని దరఖాస్తు చేసుకోగా ఎక్సైజ్ శాఖకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను

# నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత


పెద్దపల్లి,ప్రతినిధి నవంబర్-03 (నినాదం): బాల్య వివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత తీసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే. స్వప్న రాణి తెలిపారు.జిల్లా కేంద్రంలో మహిళా సాధికారత కేంద్రం అధ్వర్యంలో సోమవారం అయ్యప్పగుడి చౌరస్తాలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే. స్వప్న రాణి విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే.స్వప్న రాణి మాట్లాడుతూ,బాల్య వివాహాలు చేయడం,ప్రోత్సహించడం చట్టరీత్య నేరమని,బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.బాల్య వివాహ నిషేధ చట్టం 2006 గురించి వివరిస్తూ ఆడపిల్ల వయస్సు 18 సంవత్సరాలు నిండక ముందే పెళ్ళి చేసుకున్నట్లయితే వాటి వల్ల కలిగే మానసిక శారీరక ఆర్థిక అనర్థాలు వివరించారు.ఒక ఆడపిల్ల పుట్టడం బ్రతకడం ఎదగడం చదవడం దాని యొక్క నినాదాన్ని పిల్లల ఛేత ప్రతిజ్ఞ చేయించారు.హెల్ప్ లైన్ నంబర్స్ గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత, అకౌంటెంట్ సమత,సఖి సి.ఏ స్వప్న, ఐ.సి.పి.ఎస్,పి.వో.ఎన్.ఐ కనకరాజు మరియు సిబ్బంది,నశా ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల,పోలీస్ సిబ్బంది మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# తండ్రి ఆస్తి రెండెకరాలు .. మోసంచేసి కాజేసిన తనయుడు

**రైతుబంధు కోసం అని చెప్పి రెండు ఎకరాలు గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న కుమారుడు**

**బోరుమని విలపిస్తున్న తండ్రి వెంకట్రామయ్య**



**కోదాడ(అనంతగిరి) నినాదం:** తండ్రి ఆస్తి రెండెకరాలు రైతుబంధు కోసమని తాసిల్దార్ కార్యాలయానికి తీసుకొని వెళ్లి రెండు ఎకరాలు గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న సంఘటన అనంతగిరి మండలం లకారం గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మాకు మాయమాటలు చెప్పి మా చదువు రాని అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని మా చిన్న కుమారుడు మా భూమిని తన పేరు పైకి గిఫ్ట్ రిజిస్టర్ చేసుకుని ఇబ్బందులకు గురి చేస్తున్నాడు అని అనంతగిరి మండలం లక్కవరం గ్రామానికి చెందిన బాడిస వెంకట్రామయ్య ఆరోపించారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... నాకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారని, ఇద్దరు కుమారులకు భూమిని సమానంగా పంచినట్లుగా తెలిపారు. మిగిలిన 2.1150 కుంటల భూమి నా పేరు పై ,నా భార్య పేరు పై ఉన్నదని అదే మాకు జీవన ఆధారమని తెలిపారు. నా అమాయకత్వాన్ని చదువులేని తనాన్ని ఆసరాగా తీసుకొని నా చిన్న కుమారుడు మోసం చేసి రైతుబంధు డబ్బులు గురించి అని ఎమ్మార్వో కార్యాలయంకు నన్ను నా భార్యను తీసుకువెళ్లి కాగితాలపై సంతకాలు పెట్టించి దొంగతనంగా తన పేరు మీద నా భూమిని తన పేరు మీదకి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. భూమికి సంబంధించిన ఒరిజినల్ పాస్ పుస్తకాలు లేకుండా ఎలా రిజిస్ట్రేషన్ చేశారో అర్థం కావటం లేదన్నారు. తమ అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని రిజిస్ట్రేషన్ అయిందని తెలిసినా భార్య మనోవేదనకు గురై గుండె నొప్పితో మరణించినట్లుగా తెలిపారు. ఎందుకిలా చేసావని మా చిన్న కుమారుడిని ప్రశ్నించిన ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ దౌర్జన్యంగా మాట్లాడుతున్నారని వారు పేర్కొన్నారు. దయచేసి అధికారులు స్పందించి న్యాయం చేయాలంటూ ఆయన వేడుకున్నారు. ఇదే విషయమై సంబంధిత అధికారులను వివరణ అడగగా ప్రభుత్వ నిబంధన ప్రకారమే రిజిస్ట్రేషన్ చేశామని వారు అభ్యంతరం తెలిపిన వెంటనే హోల్డ్ లో పెట్టామని తెలిపారు.

NINADAM CINEMA

# అవార్డుల కన్నా ప్రశంసలే మిన్న



నటీనటులకు అవార్డుల కంటే దర్శకనిర్మాతల ప్రశంసలు గొప్పవని నటుడు పరేశ్ రావల్ చెప్పారు. సినీ పురస్కారాల విషయంలో తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఎన్నో ప్రతిష్ఠాత్మకమైన అవార్డుల విషయంలో లాబీయింగ్‌కు ఆస్కారం ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇవే పద్ధతులు ఉన్నాయన్నారు. నాకు అవార్డుల గురించి అంతగా తెలియదు. కానీ, నేషనల్ అవార్డుల విషయంలో లాబీయింగ్‌కు ఆస్కారం ఉంటుంది. ఇతర పురస్కారాలతో పోలిస్తే జాతీయ పురస్కారాల విషయంలో లాబీయింగ్ ప్రయత్నాలు ఎక్కువగా ఉంటాయి. ఆస్కార్ అవార్డుల్లోనూ దీనికి ఆస్కారం ఉంది. చిత్రబృందం నెట్‌వర్క్, కొన్ని పార్టీల ద్వారా ప్రయత్నాలు జరుగుతాయి. చిత్రనిర్మాతలు జ్యూరీ సభ్యులను ఆకర్షించడానికి ప్రయత్నిస్తారు. 'ఇది ఫలనా దర్శకుడి సినిమా' అని ఒక్కోసారి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుంటారు' అంటూ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తనకు అవార్డుల కంటే 'నటన బాగుందని' ప్రశంసలు వస్తే ఎంతో ఆనందంగా ఉంటుందన్నారు. బిరుదులు, ట్రోఫీల కంటే దర్శకనిర్మాతల ప్రశంసలే ఎక్కువ విలువైనవని తెలిపారు. ఇక 'వో ఛోకరీ', 'సర్' సినిమాల్లో ఉత్తమ నటనకు గాను పరేశ్ 1994లో ఉత్తమ సహాయనటుడిగా జాతీయ అవార్డు అందుకున్నారు.





## శివలో మోహన్‌బాబును రిజెక్ట్ చేసిన వర్మ



తెలుగు సినిమా చరిత్రను రాయాల్సి వస్తే, 'శివ'కు ముందు తర్వాత అంటూ పేర్కొంటారు సినీ విశ్లేషకులు. కేవలం తెలుగు మూవీపైనే కాదు, భారతీయ సినిమాలో ఒక ట్రెండ్‌ను సృష్టించింది. రాంగోపాల్‌వర్మ దర్శకత్వంలో నాగార్జున కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం కల్ట్ మూవీగా బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకుంది. అత్యాధునిక హంగులతో, 4కె విజువల్స్‌తో నవంబరు 14న ఈ మూవీ మరోసారి ప్రేక్షకులకు ముందుకు రానుంది.

## మహేశ్‌బాబు యవ్వన రహస్యం ఏమిటో : రష్మిక

మహేశ్‌బాబు యవ్వన రహస్యం ఏమిటో తెలుసుకోవాలని ఉందని నటి రష్మిక ఆసక్తిని వ్యక్తం చేసింది. రష్మిక కథానాయికగా రూపొందిన తాజా చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలు. అల్లు అరవింద్ సమర్పకులు. దీక్షిత్‌శెట్టి కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ నవంబరు 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా రష్మిక సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా అభిమానులతో ముచ్చటించారు. వారు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ప్రస్తుతం పాన్ ఇండియా ఫిల్మ్స్ చేస్తున్నా. నేరుగా తమిళ మూవీ చేయడానికి కొంత సమయం పడుతుంది. ప్రస్తుతం చాలా వరకూ చర్చల దశలోనే ఉన్నాయి. త్వరలోనే ఇది కార్యరూపం దాల్చుతుందని భావిస్తున్నా. నాకంటూ కొంతమంది బెస్టీస్ ఉన్నారు. పబ్లిక్‌లో వాళ్ల పేరు చెబితే నన్ను చంపేస్తారని అంటూ సరదాగా కామెంట్ చేశారు. మహేశ్‌బాబులో మీకు నచ్చేది ఏదని అడిగితే.. సర్‌కి ఎప్పటికీ వయసు అయిపోవడం లేదు. పైగా నానాటికీ వయసు తగ్గుతోంది. అది నాకు బాగా ఇష్టం. అదెలా సాధ్యమో నాకు తెలుసుకోవాలని ఉందని చిలిపిగా చెప్పింది. ది గర్ల్‌ఫ్రెండ్, థామా వీటిల్లో ఏ సినిమా చేయటం మీకు అత్యంత కష్టంగా అనిపించిందని అడగ్గా ది గర్ల్‌ఫ్రెండ్ మూవీయే అంటూ తెలిపింది.



# చిరంజీవి ఎనర్జీ వీర లెవల్

## మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీప్రసాద్

జగపతిబాబు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న 'జయమ్ము నిశ్చయమ్ము రా' టాక్ షోలో మ్యూజిక్ మిసైల్ దేవిశ్రీ ప్రసాద్ సందడి చేశారు. జగపతి బాబు అడిగిన పలు ప్రశ్నలకు డీఎస్పీ ఆసక్తికర సమాధానాలు చెప్పారు. అలాగే 'అత్తారింటికి దారేది' సినిమాలో 'నిన్ను చూడగానే చిట్టి గుండె' సాంగ్‌ను సరదాగా రోడ్డు మీద నడిచేటప్పుడు రాసినట్లు ఆయన చెప్పారు. తన ఎనర్జీని మ్యాచ్ చేసే హీరో చిరంజీవి అని చెప్పారు. ఆయన ఎనర్జీ మరో లెవల్ అనీ, దాన్ని వర్ణించలేమని అన్నారు దేవి. తన పాటల్లో ఖడ్గంలోని 'నువ్వు నువ్వు' సాంగ్ ఎంతో ఫేమస్ అని, ప్రేమను వ్యక్తపరచడానికి ఆ పాటనే ఎక్కువగా ఉపయోగించుకుంటారని దేవి చెప్పారు. మ్యూజిక్ డైరెక్టర్ కావాని కలలు కన్నప్పటి నుంచి నా పాటకు చిరంజీవి డ్యాన్స్ ఎప్పుడు వేస్తారా అని ఎదురుచూశాను. ఇప్పటికీ చిరంజీవి నా పాటకు డ్యాన్స్ వేస్తే ఆశ్చర్యపోయి చూస్తుంటానన్నాడు. పెళ్లి చేసుకుంటావా? అనే ఆప్షన్ పక్కన ఏది పెట్టినా ఆ ఆప్షన్నే అంగీకరిస్తాను. అందుకే మీ ప్రశ్నకు సమాధానం ముందు హీరో అవుతాను. చాలా స్క్రిప్టులు వస్తున్నాయి. ఏదైనా కథ నాకు నచ్చితే దానికి ఓకే చెబుతాను. మనం ఏదైనా బలంగా కోరుకుంటే అది నెరవేరుతుందని నేను నమ్ముతా. నాకు ఇళయరాజా దేవుడితో సమానం. ఒక్కసారైనా ఆయన్ని చూడాలి అనుకునేవాడిని. అలాంటిది గతేడాది ఆయన నా స్టూడియోకు వచ్చారు. ఆరోజును ఎప్పటికీ మర్చిపోలేను. ఆర్య సినిమాలో 'అ అంటే అమలాపురం..' అంతకుముందు 'వంగతోట మలుపు కాడా..' అనే పాట కంపోజ్ చేశాను. ఆ సాంగ్ విని సుకుమార్ అలాంటి పాటే కావాలన్నారు. ఆ రెండూ సూపర్ హిట్ అయ్యాయి. సుకుమార్ నాకు సోదరుడితో సమానం అని వెల్లడించారు.

# నానికి తల్లిగా సోనాలి కులకర్ణి

సోనాలి కులకర్ణికి జాతీయ స్థాయిలో మంచి పేరుంది. మరాఠీ, హిందీ, గుజరాతీ, తమిళ, ఇంగ్లీష్ చిత్రాలలో నటించిన సోనాలీ కులకర్ణి ఏ పాత్ర చేసినా అందులోకి పరకాయ ప్రవేశం చేస్తుంది. నేచురల్ స్టార్ నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న 'ది ప్యారడైజ్' మూవీలో సోనాలి కులకర్ణి కీలక పాత్రను పోషిస్తోంది. నవంబర్ 3 సోనాలి కులకర్ణి పుట్టిన రోజు. ఈ సందర్భంగా 'ది ప్యారడైజ్' మేకర్స్ ఆమెకు శుభాకాంక్షలు తెలియచేస్తూ ఓ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సినిమా నుండి వచ్చిన 'రా స్టేట్ మెంట్' గ్లింప్స్ కు సోనాలి కులకర్ణి ఇచ్చిన వాయిస్ నూ ఎవ్వరూ అంత తేలికగా మర్చిపోరు. ఓ పెక్యులర్ మాడ్యుల్ లో సోనాలి కులకర్ణి 'రా' గా చెప్పిన డైలాగ్స్ డైనమేట్ మాదిరి పేలాయి. ఆ గ్లింప్స్ లోని వాయిస్ ను వింటే... నాని తల్లి పాత్రను సోనాలి కులకర్ణి చేస్తోందనే విషయం బోధపడుతుంది. ఇందులో ఆమె పాత్ర కూడా అద్భుతంగా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. చాలామంది సోనాలి కులకర్ణి నటిస్తున్న తొలి తెలుగు సినిమా 'ది ప్యారడైజ్' అనుకుంటారు కానీ ఆమె చాలా కాలం క్రితమే తెలుగులో మోహన్ కోడా స్వీయ దర్శకత్వంలో నిర్మించిన 'ఎల్లమ్మ' అనే చిత్రంలో నటించింది. ఆ సినిమాలో నాజర్, రేవతి కీలక పాత్రలు పోషించారు. ఇక 'ది ప్యారడైజ్' విషయానికి వస్తే... ఎస్.ఎల్.వి. సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ప్రొడ్యూస్ చేస్తున్న ఈ మూవీలో మరో కీలక పాత్రను విలక్షణ నటుడు మోహన్ బాబు చేస్తున్నాడు. అవినాశ్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్ గా వ్యవహరిస్తున్న ఈ సినిమా వచ్చే యేడాది మార్చి 26న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ భాషల్లో విడుదల కానుంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787